తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం \ ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ
శుక్రవారం 21 మార్చి 2025
పేజీలు-24

# ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం

కొడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఎనుముల తిరుపతిరెడ్డి

నేరాలను నియంత్రించడంలో,నిందితులను గుర్తించడంలో సీసీ కెమెరాల పాత్ర కీలకం:

జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్



# మహానగరానికి మంచినీటి గండం



**హైదరాబాద్**

విశ్వనగరం హైదరాబాద్‌లో తాగునీటి సమస్య రోజురోజుకీ తీవ్రమవుతోంది, ముఖ్యంగా వేసవి కాలం సమీపిస్తున్న తరుణంలో ఈ సమస్య మరింత ఆందోళనకరంగా మారుతోంది. నగరానికి నీటి సరఫరా ప్రధానంగా నాగార్జున సాగర్, మంజీరా, కృష్ణా, గోదావరి వంటి జలాశయాలపై ఆధారపడి ఉంది. అయితే, ఈ జలాశయాల్లో నీటి మట్టాలు తగ్గడం, భూగర్భ జలాలు అడుగంటడం, - మిగతా2లో

# అవగాహన రాహిత్యంతో బిజెపి,కాంగ్రెస్ కార్పొరేటర్ల ఆరోపణలు

## మండిపడ్డ ఎల్.బి.నగర్ నియోజకవర్గ మాజీ కార్పొరేటర్లు.



**అబ్దుల్లాపూర్ మెట్టు మార్చి 20( ప్రజా జ్యోతి )**

తాము మంజూరు చేసిన నిధులు తీసుకొచ్చిన ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మంజూరు చేశారని అని గొప్పలు చెప్పుకుంటున్నారని,గత అయిదు,ఆరు సంవత్సరాల కాలంలో సుధీర్ రెడ్డి నియోజకవర్గ అభివృద్ధి కోసం అనేక నిధులు తీసుకొచ్చి పలు అభివృద్ధి కార్యక్రమంలో డివిజన్ల వారిగా అందరి కార్పొరేటర్లను ఆహ్వానించిన విషయం గుర్తించుకోవాలని ఎల్బీనగర్ నియోజకవర్గం మాజీ కార్పొరేటర్లు సామ తిరుమల్ రెడ్డి, జిట్టా రాజశేఖర్ రెడ్డి, సాగర్ రెడ్డి, పద్మనాయక్, - మిగతా2లో

# మహిళలు డ్రోన్ టెక్నాలజీ శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

డ్రోన్ దిది /కిసాన్ డ్రోన్ ఆపరేటర్ శిక్షణా కార్యక్రమము



**సంగారెడ్డి , మార్చి 20 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి**

స్థానిక ఆందోల్ మండల మహిళా సమాఖ్య కార్యలయములో డ్రోన్ దిధీ /కిసాన్ డ్రోన్ అపరేటర్ శిషణ కార్యక్రమాన్నిజిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ప్రారంబించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి 10 మండలాల నుండి ఎంపిక చేయబడిన ఆసక్తి మహిళా - మిగతా2లో

# మహానగరానికి మంచినీటి గండం

-మొదటిపేజీ తరువాయి

అకాల వర్షాలు లేకపోవడం వంటి కారణాలతో తాగునీటి కొరత ఏర్పడే ప్రమాదం పొంచి ఉంది. మార్చి నాటికి, హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు అధికారులు నీటిని పొదుపుగా వాడుకోవాలని ప్రజలను కోరుతున్నారు. జలమండలి ఎండీ అశోక్‌రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం సరఫరా చేస్తున్న నీటి కంటే అదనంగా అందించే సామర్థ్యం లేదని తెలిపారు. భూగర్భ జలాలు తగ్గిన ప్రాంతాల్లో వాటర్ ట్యాంకర్ల డిమాండ్ పెరుగుతోందన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని పలు కాలనీల్లో ఇప్పటికే నీటి ఎద్దడి మొదలైందని, కొన్ని చోట్ల జలమండలి సరఫరా సరిపడక ట్యాంకర్లపై ఆధారపడాల్సి వస్తోందని నివాసితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. హైదరాబాద్ మహానగరంలో భూగర్భ జలాలు అంతకంటే రెట్టింపు వేగంతో అడుగంటిపోతున్నాయి. తాజా సర్వే దీనికి సాక్ష్యంగా నిలుస్తోంది. ఔటర్ రింగ్ రోడ్డు వరకు సుమారు 948 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో జలమండలి సాంకేతిక నిపుణులతో నిర్వహించిన సర్వేలో, కేవలం 27 చదరపు కిలోమీటర్లు మినహా మిగిలిన 921 చదరపు కిలోమీటర్లలో భూగర్భ జలాలు ప్రమాదకర స్థాయిలో తగ్గిపోయినట్లు నివేదికలో తెలిపారు. హైటెక్ సిటీ, మాదాపూర్, శేరిలింగంపల్లి, కూకట్పల్లి

## మహిళలు డ్రోన్ టెక్నాలజీ శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

-మొదటిపేజీ తరువాయి

54 మంది %యాం+% సభ్యులకు శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇది మహిళాల చేత శిక్షణా ఇవ్వబడుతున్న రాష్టంలో మొదటి శిక్షణా కార్యక్రమని వ్యవసాయ సేవలను అందించడానికి డ్రోన్ టెక్నాలజీతో సన్నద్ధం చేయడం ద్వారా మహిళాల నెత్రుత్వంలోని స్వయం సహాయక బృందాలకు సాధికారత కల్పిచడం రైతులకు సేవలు అందించడానికి డ్రోన్లను అందించడం లక్ష్యంగా పెట్టుకున్నమన్నారు. ఈ శిక్షణ ద్వారా %యాం+%కి సం,,రానికి కనీసం లక్ష రూపాయలు అదనపు ఆదాయాన్ని ఉత్పతి చేస్తుందిఅని,ఇదిఆర్థిక సాధికారతకు మరియు సుస్తిరమైన జీవనోపాధికి దోహదం చేస్తుందని జిల్లా కలేక్టర్ తెలియజేసారు .

**పతకం యొక్క ముఖ్య అంశాలు :**

1.డ్రోన్ ప్యాకేజ్ లో భాగంగా డ్రోన్ పైలెట్ శిక్షణ
2.మహిళా ద్వారా రైతులకు డ్రోన్ స్ప్రై సేవలకు ఆద్దేకు ఇవ్వడం
3. డ్రోన్ ద్వారా అదనంగా సం రానికి లక్ష రూపాయలు ఆదాయం సంపాదించే అవకాశం .
4.రైతుల శ్రమను తగించడం ,ఖర్చును తాగించడం మరియు సమయం ఆదాయం చేయడం .
5.ఖచితమైన పంటల నిర్వహణ .
6.శిక్షణ ద్వారా సులభంగా డ్రోన్ ఆపరేట్ చేయడం
7.సురక్షితంగ పురుగుల మందు స్ప్రే చేయడం
8. మహిళాకు స్వయం ఉపాధి
9.సాంకేతిక పరిజ్ఞానం అభివ్రుది
10.సురక్షితంగాఉండడం ,ప్రమాదాల నుండి రక్షణ పొందడం

మహిళా సాధికారత :

మహిల సాధికారత కొరకు డ్రోన్ టెక్నాలజీ ప్రతేక శిక్షణ అందించి ఆధునిక వ్యవసాయంలో విలువైన ఆధునిక నైపుణ్యలతో మహిళా సన్నధం చేస్తుందాని ఈ శిక్షణ వల్ల పంటల పర్యవేక్షణ నేల విశ్లేషణ ,ఖచితమైన వ్యవసాయం వంటి పనులను సమర్ధవంతంగా నిర్వహించడానికి వీలుకల్పిస్తుంది అని జిల్లా కలెక్టర్ తెలిపారు. డ్రోన్ టెక్నాలజీ పురుగు మందులు ఎరువులు యొక్క ఖచితమైన అనువర్ధనాన్ని పెంచుతుందని సంప్రదాయ వ్యవసాయ పద్ధతులు మారుస్తుంది .ఇది రసాయనల అధిక వినియోగన్ని తగ్గిస్తుందని పర్యావరణ ప్రభావాన్ని కాపాడుతుందని రైతుల ఖర్చను తగ్గిస్తుంది. నైపునన్యాభివ్రుది జ్ఞాన విస్తరణ . ఈ పథకం డ్రోన్ టెక్నాలజీలో ప్రతేక శిక్షణను అందిస్తుంది ,ఎరువులు పురుగుల మందులు మరియు కలుపు మందులను ఖచితంగ వర్తిపజేస్తుంది ,సమన పంపిణీ మరియు సరైన వినియోగాన్ని నిర్ధరించడం వంటి ఆధునిక వ్యవసాయ పదతుల్లో మహిళలు అధునాతన నైపుణ్యాలను పొందేందుకు వీలు కల్పిస్తుందన్నారు.నేల క్షేత్ర విశ్లేషణ డ్రోన్లతో క్రమబదికరించడం ,వివరాత్మక సర్వేలు మరియు సంతనోత్పతి అంచనాలను అనుమతుస్తుంది .ఎక్కువ లేదా తక్కువ నీరు అవసరమయ్యే ప్రాంతాలను గుర్తించడం ,లికేజిలను గుర్తించడం మరియు నీటి వనరులను సమర్ధవంతంగా నిర్వహించడం ద్వారా మహిళలు నీటిపారుదల నిర్వహణ కూడా మెరుగుపరచవచ్చు

కమ్యూనిటి మరియు నెట్వర్కింగ్ అవకాశాలుబీ

మహిళలు తోటి పాలుగొనే వారి సహాయక నెట్వర్క్ కన్నేట్ అవ్వ వచ్చును, సమాజం మరియు సహకార భావాని పెంపో%శీ%దిన్చావచ్చును, వారియొక్క అనుభవాలు,సవాళ్ళు,మంచి పద్దతులు నేర్చుకోవచ్చునని తెలిపారు.

# అవగాహన రాహిత్యంతో బిజెపి,కాంగ్రెస్ కార్పొరేటర్ల ఆరోపణలు

-మొదటిపేజీ తరువాయి

జిన్నారం విటల్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ. అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనకు ఇద్దరు,ముగ్గురు కార్పొరేటర్లు కి సమాచారం ఇచ్చిన రాకపోగా మరుసటి రోజు పత్రిక సమావేశం ఎర్పాటు చేసి మాకు సమాచారం ఇవ్వలేదని అబద్దాలు మాట్లాడి మళ్ళీ శంకుస్థాపన చేయడానికి సిద్ధమైతే మా కార్యకర్తలు అడ్డుకోవడం జరిగిందన్నారు.గతంలో శంకుస్థాపన చేసిన పనులకు మళ్ళీ ఎలా చేస్తారని అడ్డుకోవడం జరిగిందన్నారు.నిధులు తేవాలంటే జీ.హెచ్.ఏం.సీ.నిధులు నుంచే రావాలనే విషయం తెలియని సన్యాసులు వీలన్నారు.జీ.హెచ్.ఏం.సీ. నిధులు కేవలం కార్పొరేటర్లకు సొంతం కాదు.ఏం.పీ.ల గత ఆరు సంవత్సరాల కాలంలో అనేక నిధులు తీసుకొచ్చి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన కార్యక్రమం చేయడం జరిగిందన్నారు.దానికి సంబంధించిన ఫోటోలు,వార్త పత్రికలతో మేము ఫోటో ఎగ్జిబిషన్ ఎర్పాటు చేస్తాం.దాదాపు 80 నుంచి90 శాతం వరకు మీ కార్పొరేటర్లు వచ్చి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనలేదా అని వారు ప్రశ్నించారు. ఒక పది శాతం మీ కుటిల రాజకీయంతో పిలిచిన రాకపోగా మరుసటి రోజు వస్తే మా కార్యకర్తలు అడ్డుకోవడం జరిగిందన్నారు.జీ.హెచ్.ఏం.సీ.అధికారి స్వప్న ఫోన్ చేసి వేటకారంగా మాట్లాడిందని మీరు అనలేదా?ప్రతిరోజు మీతో మాట్లాడే జీ.హెచ్.ఏం.సీ.అధికారులు ఎక్కడయిన వేటకారంగా మాట్లాడుతారా.నీ కుటిల రాజకీయ బుద్ధితోటి రాకపోగా రాబోయే జి.హెచ్.ఎం.సి.ఎన్నికల్లో లబ్ధిపొందాలని నేపంతో నీవు ఇప్పుడు తెరపైకి ప్రోటోకాల్ అనే వివాదాన్ని లేవనెత్తడం జరుగుతుందన్నారు.మీ నిధులు మీవి.మా నిధులు మావి అంటారు కదా.జి.హెచ్.ఎం.సి. నందు అందరికీ కలిపి నిధులు ఉంటాయి.తెలివి లేని దద్దమ్మల్లారా నియోజకవర్గానికి ఇన్చార్జి మంత్రి,ఎంపీ వచ్చి శంకుస్థాపన చేయాలంటే దాదాపు ఒకటి లేదా రెండు కోట్ల రూపాయల అభివృద్ధి కార్యక్రమాలు ఉంటే వాళ్ళు వచ్చి శంకుస్థాపనలకు పిలవడం జరుగుతుంది.కానీ 30 లక్షలు 40 లక్షల అభివృద్ధి కార్యక్రమాలు ఉంటే స్థానిక ఎమ్మెల్యే,కార్పొరేటర్ ఉంటే సరిపోతుందన్న కనీస అవగాహన లేకపోవడం సిగ్గుచేటు అన్నారు. మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని వీరన్నగుట్టకు సంబంధించి దాదాపు 5 కోట్ల రూపాయలు హెచ్.ఎం.డి.ఏ.నుంచి మంజూరు చేయడం జరిగింది.దానిలో భాగంగా వీరన్నగుట్ట చుట్టూ కంపౌండ్ వాల్ కోసం శంకుస్థాపన కార్యక్రమంలో



స్థానిక కార్పోరేటర్ పాల్గొనలేదా?అలాగే బాలాజీ నగర్ కాలనీ నందు కూడా హెచ్.ఎం.డి.ఏ.నిధులతో చేపట్టే పార్కు శంకుస్థాపన కార్యక్రమంలో మీరు పాల్గొనలేదా? ఇట్టి నిధులకు మీకు ఏమైనా సంబంధం ఉందా? అయినా సుధీర్ రెడ్డి మిమ్మల్ని అట్టి కార్యక్రమానికి పిలవడం జరిగింది.అలాగే డ్రైనేజీ విభాగానికి సంబంధించి వాటర్ వర్క్స్ విభాగాలకు సంబంధించి విభాగాలు వేరువేరుగా ఉన్నా మీకు సంబంధం లేకుండా మేము మిమ్మల్ని శంకుస్థాపన కార్యక్రమలకు పిలవడం జరిగింది.ఇప్పుడు ఉన్న కార్పొరేటర్లకు మీకు ఒక ఓపెన్ ఛాలెంజ్ విసురుతున్నాం.మీ నిధులు మీవే మా నిధులు మావే అన్నారు కదా?అట్టి మాట మీద నిలబెడతారా? ఇప్పటినుంచి మీ నిధులు మీరు శంకుస్థాపన చేసుకోండి.మా నిధులు మేముశంకుస్థాపన చేసుకుంటాం. ఈ మాట మీద నిలబడతారా? ఇప్పటినుంచి మేము మిమ్మల్ని పిలవం.మీరు మమ్మల్ని పిలవకండి.రెండు నెలల పాటు సుధీర్ రెడ్డి అనారోగ్యానికి గురై నియోజవర్గానికి రాకుంటే మీరు జోనల్ ఆఫీస్ కి వెళ్లి డమ్మీ ప్రోసీడింగ్ ఆర్డర్లు తీసుకొచ్చి మేమే నిధులు తెచ్చామని గొప్పలు చెప్పుకోలేదా? గతంలో ఇట్టి ప్రోసిడింగ్ ఆర్డర్లు ఎక్కడ లేవు.ఇప్పుడు కొత్తగా సృష్టించారు.ఇప్పటినుంచి ప్రోసిడింగ్ ఆర్డర్లు మా పేరు మీద కూడా తెచ్చుకుంటాం.ఇగ చూసుకుందాం.అరె దద్దమ్మల్లారా ఇదే ఆక్సిజన్ పార్కు దాదాపు 16 నెలల క్రితం పూర్తి అయింది.దానిమీద కాంగ్రెస్ నాయకులను ఎందుకు ప్రశ్నించడం లేదు.అలాగే బాలాజీ నగర్ నందు పూర్తయిన పార్క్ విషయంలో కాంగ్రెస్ నాయకులను ఎందుకు అడగడం లేదు.అలాగే వీరన్నగుట్ట నందు ఆగిపోయిన కంపౌండ్ వాల్ పనుల విషయం ఎందుకు కాంగ్రెసు నాయకులను అడగడం లేదు.అలాగే సాహెబ్ నగర్ త్రిముఖ ఆంజనేయ స్వామి దేవాలయం నందు దాదాపు 5 కోట్ల రూపాయల వ్యయంతో హెచ్.ఎం.డి.ఏ.నిధులతో నిర్మించే పనుల కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పాల్గొనలేదా? అలాగే బి.ఎన్.రెడ్డి.నగర్ పార్కు నందు నిర్మించే పార్కు శంకుస్థాపన కార్యక్రమంలో స్థానిక కార్పోరేటర్ పాల్గొనలేదా? అలాగే ఉమెన్ థీమ్ పార్క్ శంకుస్థాపన కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పాల్గొనలేదా?వనస్థలిపురం ఫేస్.4 స్విమ్మింగ్ పూల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పాల్గొనలేదా జయకృష్ణ ఎంక్లేవ్ నందు నూతన స్విమ్మింగ్ పూల్ శంకుస్థాపన కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పిలవలేదా?ఇవన్నీ కూడా జి.హెచ్.ఎం.సి.కు సంబంధించిన నిధులు కావు.అలాగే నియోజకవర్గం పరిధిలో ఫ్లైఓవర్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో మిమ్మల్ని కూడా పిలిచామ లేదా? ఇలా వందల ఉదాహరణాలు మేము చెప్పగలుగుతాం.మరి వీటన్నిటికి ఎందుకు మీరు వచ్చి కార్యక్రమంలో పాల్గొన్నారు.అవినీతిలో కూరుకుపోయి ఒక కార్పొరేటర్ కు రోజుకు 20,000 లేనిది నిద్రపట్టదు.మరొక్క కార్పొరేటర్ ఇద్దరి మధ్య వివాదం ఉంటే అందులో దూరి ఇరు పక్షాలను భయపెట్టి గుడి పేరు చెప్పి గుడి పేరు మీద వసూళ్ళు చేసే నాయకుడు ఒకడు.మరొక్క నాయకుడు మూడో కంటికి తెలియకుండా స్వాహా చేసే నాయకుడు.పిల్లి కళ్ళు మూసుకొని పాలు తాగుతుంది.కానీ అట్టి పిల్లి పాలు తాగే విషయం అందరికి తెలుసు.ఇవన్నీ అన్యాయాలను అరికట్టి ప్రజలను మీ బారిన పడకుండా రక్షించే ప్రయత్నం సుధీర్ రెడ్డి చేస్తుంటే అది మీకు నచ్చక సుధీర్ రెడ్డి మీద కోపం పెట్టుకొని బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు.ఇదే జిల్లా కొత్త అధ్యక్షుడు అని చెప్పుకునే నాయకుడు ఎన్జీవోస్ కాలనీ విషయంలో కాంగ్రెస్ నాయకులు మధుయాష్కీ కి ఇంటికి వెళ్లి ఫిర్యాదు చేసిన ఒక మాట వాస్తవం కాదా? చంపపేట్ కార్పొరేటర్ వంగ మధుసూధన్ రెడ్డి తన కొడుకు వివాహం నేపథ్యంలో ఫంక్షన్ హాల్ విషయం కోసం రెండు నెలలు మధుయాష్కీ ఇంటికి తిరిగిన మాట వాస్తవం కాదా?దేవుని పేరు మీద డబ్బులు సంపాదించి ఇప్పుడు జైశ్రీరాం అంటారని.జైశ్రీరాం అనే అర్హత నీకు ఎక్కడిదని ప్రశ్నించారు. దేవి రెడ్డి సుధీర్ రెడ్డి పై అవాకులు చవాకులు పేలితే ఊరుకునే ప్రసక్తే లేదని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో చెరుకు ప్రశాంత్ గౌడ్,శ్రీనివాస్ నాయక్ పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి:జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్

**గద్వాల మార్చి 20(ప్రజాజ్యోతి ప్రతినిధి):**

పదవ తరగతి పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ నేడు ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో పదవ తరగతి పరీక్షలు మార్చి 21 నుండి ఏప్రిల్ 4వ తేదీ వరకు ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఎలాంటి మాస్ కాపీయింగ్‌కు అవకాశం లేకుండా పరీక్షలను పారదర్శకంగా నిర్వహించేందుకు గాను పరీక్ష కేంద్రాలలో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.జిల్లాలో మొత్తం 40 పరీక్ష కేంద్రాల ను ఏర్పాటు చేయడం జరిగిందని, 7,717 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నారని తెలిపారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి లోటు పాట్లకు తావు లేకుండా నిర్వహించేందుకు గాను 40 మంది చీఫ్ సూపరింటెండెంట్ లను,430 మంది ఇన్విజిలేటర్లు,3 ఫ్లయింగ్ స్క్వాడ్ లు,14 మంది సెంటర్ కస్టోడియన్లు, 40 మంది సిట్టింగ్ స్క్వాడ్ లు,40 మంది డిపార్ట్మెంటల్ అధికారులను నియమించడం జరిగిందని తెలిపారు.పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని, పరీక్షా కేంద్రాల పరిసరాలలో ఉన్న జిరాక్స్ సెంటర్లను మూసి వేయడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు పరీక్ష కేంద్రాల కు సకాలంలో చేరుకునే విధంగా అవసరమైన మార్గాలలో ఆర్టీసి బస్సు సర్వీసులను నడపడం జరుగుతుందని, విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేరుకోవాలని,పరీక్ష కేంద్రాలలో ఎట్టి పరిస్థితులలో కూడా విద్యార్థులు సెల్ ఫోన్లు ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించబడదని తెలిపారు. పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు అవసరమైన త్రాగు నీరు, మరుగు దొడ్లు ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. విద్యార్థులు ఎలాంటి ఆందోళనకు గురికాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలని ఆకాంక్షించారు. జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలను విజయ వంతంగా నిర్వహించడం జరిగిందన్నారు. జిల్లాలో మార్చ్ 5వ తేదీ నుండి 20 వ తేదీ వరకు నిర్వహించిన ఇంటర్మీడియట్ పరీక్షలను ప్రశాంత వాతావరణంలో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగ కుండా విజయవంతంగా నిర్వహించడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా తెలియజేశారు.



## ప్రభుత్వ ఆస్పత్రులలో రోగులకు మెరుగైన సేవలు అందించాలి:జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్





**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి మార్చి20:**

ప్రభుత్వ ఆసుపత్రి పై నమ్మకం ఉంచి ఆసుపత్రికి వచ్చే రోగులకు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి మెరుగైన సేవలందించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. గురువారం దామరగిద్ద ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని అన్ని వార్డులను కలెక్టర్ పరిశీలించారు. మందుల నిల్వ రిజిస్టర్, వైద్య సిబ్బంది హాజరు రిజిస్టర్‌ను తనిఖీ చేశారు. వైద్య సిబ్బంది సకాలంలో హాజరై రోగులకు సేవలు అందించాలని ఆదేశించారు. ఆస్త్రిలో నిల్వ ఉంచిన మందులను, వ్యాక్సిన్లను ఆమె పరిశీలించారు.ఆస్పత్రికి వచ్చిన రోగులతో కలెక్టర్ మాట్లాడి వారికి అంది వైద్య సదుపాయాలపై ఆరా తీశారు. ఇన్ పేషెంట్ వార్డులో చికిత్స పొందుతున్న వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఇటీవలే కుటుంబ తగాదాల వల్ల చెవికి గాయమై చికిత్స కోసం ఆసుపత్రికి వచ్చిన దామర గిద్ద మండల కేంద్రానికి చెందిన వివాహిత తో కలెక్టర్ మాట్లాడారు. నిబంధనల ప్రకారం బాధితురాలికి తగిన న్యాయం, సాయం చేయాలని అక్కడే ఉన్న సఖీ కేంద్ర నిర్వాహకురాలు క్రాంతి రేఖకు కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ సౌభాగ్య లక్ష్మి, తహసిల్దార్ జలీల్, ఎంపీడీవో సాయి లక్ష్మి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిర్దేశించిన లక్ష్యాన్ని గడువులోపు పూర్తి చేయాలి:జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి మార్చి20:**

నిర్దేశించిన లక్ష్యాన్ని నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. గురువారం దామరగిద్ద మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో గ్రామీణాభివృద్ధి శాఖ, సెర్ప్ కార్యక్రమాల అమలు తీరుపై సంబంధిత అధికారులు, ఉద్యోగులతో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. బ్యాంకు లింకేజీలో వంద శాతం టార్గెట్‌ను నాలుగు రోజుల్లోపు పూర్తి చేయాలన్నారు. మిగతా మండలాలలో వంద శాతం టార్గెట్ పూర్తయినా. దామ రగిద్ద మండలంలో ఇంకా 94 శాతమే ఉండటంతో కలెక్టర్ ఏపీఎంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. న్యూ ఎంటర్ ప్రైజెస్, అకౌంట్స్ నిర్వహణ ఎంత వరకు వచ్చిందని ఆమె అడిగి తెలుసుకున్నారు. మండలంలో ఉపాధి హామీ పనులు ఎలా కొనసాగుతున్నాయని అడిగారు. కొన్ని గ్రామాలలో ఉపాధి పనులకు కేవలం పదిమంది మాత్రమే వస్తున్నారని, కూలీలను మొబిలైజ్ ఎందుకు చేయడం లేదని కలెక్టర్ ప్రశ్నించారు. ఎంపీడీవో మండలంలో ఏం చేస్తున్నారని నిలదీశారు. పనితీరు మెరుగు పరుచుకోవాలని సూచించారు. సమావేశానికి టెక్నికల్ అసిస్టెంట్ హాజరు కాకపోవడంతో షోకాజ్ నోటీసు ఇవ్వాలని ఎంపీడీవోను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సాయిలక్ష్మి, తహసిల్దార్ జలీల్, అదనపు డీఆర్డీఓ అంజయ్య, డిపిఎం జయన్న, ఏపీఎం,సెర్ప్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఆర్థిక సహాయం అందజేసిన మాజీ జడ్పిటిసి



**అడ్డాకుల. మార్చి 20 (ప్రజా జ్యోతి)**

అడ్డాకుల మండలంలోని శాఖాపూర్ గ్రామానికి చెందిన వడ్డే దశరథ అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం రాత్రి మృతి చెందారు.స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న అడ్డాకుల మండల మాజీ జెడ్పిటిసి నల్లమద్ది రాజశేఖర్ రెడ్డి మృతికి సంతాపం తెలుపుతూ స్థానిక నాయకుల ద్వార బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గోద జయన్న గౌడ్, నెల్లికొండి సత్యనారాయణ, శాఖాపూర్ గ్రామ బారాస గ్రామ కమిటీ అధ్యక్షులు నాగరాజు, బారాస గ్రామ యూత్ కమిటీ ప్రెసిడెంట్ రాము, బిఆర్ఎస్ యువ నాయకులు భాస్కర్ గౌడ్, విష్ణువర్ధన్ రెడ్డి, బి. యాదయ్య పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ తీర్పు ఎంతో సంతోషకరం

### – ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు

### కోస్గిమార్కెట్ కమిటీ చైర్మన్ ముద్ది భీములు

**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి మార్చి20:**



ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తీర్పుపై కృతజ్ఞతలు చెబుతున్నామని కోస్గి మార్కెట్ కమిటీ చైర్మన్ ముద్ది భీములు అన్నారు. ఎస్సీ రిజర్వేషన్లలో మాదిగ, మాదిగ ఉపకులాల ఏవర్గీకరణ కు రాష్ట్ర ప్రభుత్వం చేసిన ప్రయత్నం ఫలించి ందన్నారు. ఎస్సీ వర్గీకరణ పోరాటం చేసిన మాదిగ అమరులకు జోహార్లు అర్పిస్తున్నామన్నారు. ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణకు ముందు ండి పని చేసిన సీఎం రేవంత్‌రెడ్డికి, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహలకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఎస్సీ రిజర్వేషన్లలో మాదిగలు, మాదిగ ఉపకులాలకు ఉద్యోగాలు, విద్యా సంస్థల అడ్మిషన్లలో ప్రాముఖ్యత కల్పించాలని కోరారు. ఎస్సీ వర్గీ కరణ చేసినందుకు కొడంగల్ ప్రజల తరుపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## జననేత ఈటెలకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన అనంత్ రెడ్డి



**చేవెళ్ల మార్చి 20(ప్రజా జ్యోతి):**

బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల రాజేందర్ జన్మదిన వేడుకలను బిజెపి నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈటెల పుట్టినరోజు సందర్భంగా చేవెళ్ల బిజెపి మండల అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి ఆయన పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని పుష్పగుచ్చం అందజేసి పుట్టినరోజు శుభాకాంక్ష లు తెలియజేశారు. ఆయన నిండు నూరేళ్లు ఆయురా రోగ్యాలతో ఉండాలని భవిష్యత్తులో పార్టీలో ఉన్నత పదవులు పొందాలని ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కుంచం శ్రీనివాస్, ఇంద్రసేనారెడ్డి, చీర శ్రీనివాస్, అశోక్, జయసింహారెడ్డి, చేగురి ప్రవీణ్ రెడ్డి, ప్రకాష్, సాయి, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## నవ వధువుకు పుస్తే మట్టెలు అందజేత

**– మాజీ సర్పంచ్ చంద్రశేఖర్**



**జగదేవపూర్: మార్చి 20 (ప్రజాజ్యోతి)**

సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలం ఇటిక్యాల గ్రామంలో గురు వారం ఎర్రోళ్ల బాల్ నర్సయ్య సుగుణ దంపతుల కూతురు మమత వివాహానికి పుస్తే మట్టెలు అందజేసిన గ్రామ తాజా మాజీ సర్పంచ్ రావికంటి చంద్రశేఖర్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మానవసేవే మాధవసేవ అని మా తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన ఆర్బిపి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ అందులో భాగంగా గ్రామంలో జరిగే ఆడపిల్లల వివాహానికి నా వంతు సహాయంగా పుస్తె మట్టలు అందజేయడం జరుగుతుందని అందులో భాగంగా ఈరోజు 96వ పుస్తే మట్టెలు బహుకరణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, సేవ చేయడంలో తృప్తి ఉంటుందని, ప్రతి ఒక్కరు సేవానిరతి కలిగి ఉండాలని అన్నారు, ఈ కార్యక్రమంలో కొండపోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ మల్లన్న జానకి రాములు, పిఎసిఎస్ డైరెక్టర్ వెంకటయ్య, మాజీ వార్డు సభ్యులు ఎర్రల జ్యోతి చంద్రయ్య, ఎర్రోళ్ల రవీందర్, రాచకొండ ఆంజనేయులు, బెంజ్ మాన్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## యువత కేరింతల నడుమ జోరుగా మల్లారెడ్డి విశ్వవిద్యాపీట్ "ఏకత్వ 2025" వార్షికోత్సవ వేడుకలు.

**– ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ , ఎమ్మెల్యే మల్లారెడ్డి, సినీ హీరో విజయ్ దేవరకొండ**



**కుత్బుల్లాపూర్ మార్చ్ 20(ప్రజా జ్యోతి)**

129 – సూరారం డివిజన్ సూరారంలోని మల్లారెడ్డి విశ్వవిద్యాపీట్ ఆధ్వర్యంలో నిర్వహించిన "ఏకత్వ 2025" వార్షికోత్సవ వేడుకల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ , మల్లారెడ్డి కళాశాలల అధినేత, ఎమ్మెల్యే మల్లారెడ్డి , అర్జున్ రెడ్డి ఫేమ్, సినీ హీరో విజయ్ దేవరకొండ హాజరయ్యారు. ఈ సంధర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను ఎంతగానో అలరించాయి.అనంతరం బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ తో పాటుగా ఇతర ముఖ్య అతిథులు మాట్లాడుతూ.... పట్టుదల, స్వయంకృషితో ఎదిగిన మల్లారెడ్డి నేటి యువతరానికి ఎంతో ఆదర్శమని, విద్యార్థులు విద్యతోపాటు ఇతర రంగాలలో రాణించేలా వారిని ప్రోత్సహిస్తున్న మల్లారెడ్డి విశ్వ విద్యాపీట్ సంస్థకు మా అభినందనలు. విద్యార్థులు కష్టపడి చదివి కన్న తల్లిదండ్రులకు, పుట్టిన ప్రాంతానికి మంచి పేరు తేవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి హెల్త్ సిటీ చైర్మన్, వైస్ చైర్మన్ ప్రీతి రెడ్డి, సూరారం డివిజన్ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, సీనియర్ నాయకులు గుబ్బల లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# గుడిసెలు వేసుకున్న పేదలకు భూ పట్టాలి ఇవ్వాలి

**– అర్హులైన పేదలకు రేషన్ కార్డులు ఇవ్వాలి**

**– సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య**

**– పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా**




**చేవెళ్ల మార్చి 20(ప్రజా జ్యోతి):**

గుడిసెలు వేసుకున్న పేద ప్రజలకు భూ పట్టాలు ఇవ్వాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య అన్నారు. చేవెళ్ల మున్సిపాలిటీ కేంద్రంలో ఆర్డీవో కార్యాలయం ముందు 75వ సర్వే నెంబర్లు గుడిసెలు వేసుకున్న పెద ప్రజలకు పట్టాలు ఇవ్వాలని చేవెళ్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కె రామస్వామి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య పాల్గొని మాట్లాడుతూ. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలలో ఇచ్చిన హామీలలో భాగంగా నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇళ్ల పట్టాలు రేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. చెవిలో మున్సిపాలిటీ కేంద్రంలో 75వ సర్వే నెంబర్లు పెద్ద రెండు సంవత్సరాల నుంచి గుడిసెలు వేసుకొని ముక్కవోని దీక్షతో ఎండకు ఎండతో వానకు చలికి వణుకుతూ జీవితాలు గడుపుతున్న నిరుపేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాల్సిందేనని వారికి మంచినీటి సౌకర్యం కరెంటు సౌకర్యం మొబైల్ డాలర్స్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ అధికారులు సమగ్రమైన సర్వే చేసి అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. గత ఎన్నికల్లో ప్రభుత్వం ఇచ్చిన ఆరోగ్యానికి తప్పకుండా అమలు చేయాలని రైతు భరోసా నిధులు విడుదల చేయాలని గ్రామాలలో అభివృద్ధి కుంటుపడిందని స్థానిక సంస్థలకు ఎన్నికలు వెంటనే జరిపించాలని మహిళలకు 2500 వెంటనే ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం ఆర్డిఓ కార్యాలయం సూపర్డెంట్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం ప్రభు లింగం, చేవెళ్ల మండల కార్యదర్శి ఎం సత్తిరెడ్డి, శంకర్పల్లి మండల కార్యదర్శి సుధీర్, మొయినాబాద్ మండల కార్యదర్శి కే శ్రీనివాస్, మండల కార్యదర్శి నక్క జంగయ్య, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ, బి కే ఎం యు జిల్లా అధ్యక్షుడు జే అంజయ్య, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎండి మక్బూల్, ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల గీత పని వాళ్ళ సంఘం మండల కార్యదర్శి కృష్ణ గౌడ్,ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు శివ, గోపాల్ రెడ్డి, ఎండి జలీల్, ఏఐటీయూసీ జిల్లా కౌన్సిల్ సభ్యురాలు మీనాక్షి లలితా, సుగుణమ్మ, రమాదేవి జయమ్మ, భాగ్యమ్మ, యాదమ్మ, ఎలీషా బీరప్ప సత్యనారాయణ, పెంటయ్య యాదగిరి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ చొరవతో గోకుల్ ప్లాట్స్ కాలనీకి ఆర్టీసి బస్సు సర్వీసులు

**– గోకుల్ ప్లాట్స్ నుండి సికింద్రాబాద్ బస్సు సర్వీస్**

**– గోకుల్ ప్లాట్స్ నుండి మెహిదీపట్నం వరకు బస్సు సర్వీస్ తిరిగి గోకుల్ ప్లాట్స్‌కు ప్రయాణం**



**శేరిలింగంపల్లి, మార్చ్ 20 (ప్రజాజ్యోతి):**

మాదాపూర్ డివిజన్ పరిధిలోని గోకుల్ ప్లాట్స్ కాలనీ కి నూతనంగా ఆర్టీసీ బస్సు సర్వీస్ లను జెండా ఊపి ప్రారంభించిన పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సంద్భంగా పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ చాలా కాలంగా గోకుల్ ప్లాట్స్ కాలనీ వాసులు కోరుతున్న విధంగా గురువారం ఆర్టీసీ బస్సు సర్వీస్‌ను ప్రారంభించు కోవడం చాలా సంతోషకరంగా ఉంది అని, గోకుల్ ప్లాట్స్ కాలనీ వాసుల చిరకాల కోరిక నెరవేరింది అని ఎన్నో ఏండ్ల కోరిక నేటితో తిరినది అని, గోకుల్ ప్లాట్స్ కాలనీ వాసులు, పరిసర ప్రాంత ప్రజలు ఈ చక్కటి సదావకాశంను సద్వినియోగం చేసుకోవాలని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేశారు. గోకుల్ ప్లాట్స్ కాలనీ నుండి సికింద్రాబాద్ వరకు ఒక బస్సు సర్వీస్ మరియు మెహిదీపట్నం వరకు మరొక బసు సర్వీస్ నడుచునని మొత్తము రెండు బస్సు సర్వీసులు నడుచునని పిఎసి చైర్మన్ గాంధీ తెలిపారు. ఒక్క రోజు కూడా బస్సు సర్వీస్ అగకూడదని, పేద, మధ్య తరగతి ప్రజలు, విద్యార్థులు, చిరు వ్యాపారస్థులు నిత్యం ప్రయాణం చేస్తారు అని, ఈ బసు సర్వీస్‌లతో వారికి ఎంతగానో ఉపయోగపడుతుంది అని పీఏసీ చైర్మన్ గాంధీ తెలియచేశారు. ఆర్టీసీ బస్సు ప్రయాణం సురక్షితం, సుఖవంతం అని ప్రయాణికులను వారి వారి గమ్యస్థానాలకు చేరవేయుటలో ముఖ్యభూమిక పోషిస్తుంది అని, ఆర్టీసీ ప్రయాణము సురక్షితం అని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మహిళలు కాలనీ వాసులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించిన తాడి బోయిన రామస్వామి

**శేరిలింగంపల్లి,మార్చ్ 20 (ప్రజాజ్యోతి):**

చందానగర్ హుడా ఫేస్‌లో గల శిరిడి సాయిబాబా ఆలయ ఆవరణలో మెడికవర్ చందానగర్ హాస్పిటల్స్ వారి సౌజన్యంతో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో ఉదయం గం. 9.00 ల నుండి మధ్యాహ్నం గం. 2.00 వరకు ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించడం జరిగింది. ఈ శిబిరంలో ఎత్తు, బరువు, కంటి, దంత, రక్తపోటు, షుగర్, పల్స్, ఈ.సీ.జీ., బీ. యం. డి. మొదలగు పరీక్షలు నిర్వహించారు. వైద్యులు డాక్టర్ ఆదిత్య (జనరల్ ఫిజిషియన్), డాక్టర్ తేజ (కౌ డెంటల్), విజన్ ఐ కేర్ డాక్టర్ నజీర్ తదితరులు వైద్యసేవలు అందించారు.ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ..మారిన జీవనశైలిలో పర్యావరణంలో వస్తున్న అనేక మార్పులవల్ల ప్రజలు అనేక వ్యాధులకు గురవుతున్నారు అని అన్నారు.ఆరోగ్యమే మహాభాగ్యం కావున,కొన్ని జాగ్రత్తలు తీసుకున్న యెడల మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుందని తెలిపారు.ప్రతి ఒక్కరు నిత్యం వ్యాయామం,యోగ,ధ్యానము,నడక,కనీసం 40 నిమిషాలు చేయాలి. సాధ్యమైనంత వరకు తాజా ఆకుకూరలు,సీజనల్ ఫ్రూట్స్,పాలు,పాల ఉత్పత్తులు,చేపలు, గ్రుడ్లు, తృణధాన్యాలు, డ్రై ఫ్రూట్స్ వంటి పౌష్టికాహారం తీసుకొని, ఆరోగ్యం కాపాడుకోవాల ని తెలిపారు.సాధ్యమైనంత మేరకు ఆల్కహాల్,పొగాకు,పొగాకు ఉత్పత్తులు, ఇతర మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాల ని తెలిపారు. అనారోగ్యంగా ఉంటే, అశ్రద్ధ చేయకుండా, వెంటనే వైద్యులను సంప్రదించి,వారి సూచనలు, సలహాలు పాటించి, ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాల ని సూచించారు.మనం తీసుకొనే ఆహారం సమయ పాలన పాటించాల ని తెలిపారు.ఈ వైద్య శిబిరంలో ఆలయ కమిటీ నాయకులు శ్రీనివాసరావు,రామిరెడ్డి, రాజయ్య, సిద్దిరాములు, శ్రీనివాస నాయక్, కిషోర్ బాబు మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాలం శ్రీనివాస్, శివరామిరెడ్డి, బాలరాజు, అలాగే హాస్పిటల్ ప్రతినిధి నరేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ వైద్య శిబిరంలో 102మందికి వైద్యసేవలు అందించారు.

# బ్యాంకులో 5 రోజుల పని విధానాన్ని అమలు చేయాలని పేర్కొన్నారు.

భారతీయ బ్యాంకులు దీనికి అంగీకరించి ఒక సంవత్సరం క్రితం ప్రభుత్వానికి సిఫార్సు చేశాయి. కానీ ఇప్పటికీ ఈ సమస్య ప్రభుత్వం వద్ద పెండింగ్లో ఉంది. అందువల్ల, ఇకపై ఎటువంటి ఆలస్యం లేకుండా బ్యాంకులో 5 రోజుల పని విధానాన్ని అమలు చేయాలని పేర్కొన్నారు. ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన పనితీరు సమీక్ష మార్గదర్శకాలను వెనక్కి తీసుకోవాలని కోరారు.ఉద్యోగ భద్రతకు ముప్పు కలిగించే, ఉద్యోగులు మరియు అధికారుల మధ్య విభజన మరియు వివక్షను సృష్టించే, పనితీరు సమీక్ష చేయాలని కోరారు. బ్యాంకు ఉద్యోగులు అధికారుల భద్రతను కాపాడాలని అసభ్య ప్రవర్తన, దాడుల నుంచి రక్షణ కల్పించాలని కోరారు. ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ వద్ద పెండింగ్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగుల పథకం తరహాలో గరిష్ట పరిమితిని రూ.25 లక్షలకు పెంచడానికి గ్రాట్యుటీ చట్టాన్ని సవరించాలని పేర్కొన్నారు.ఆదాయపు పన్ను మిన హాయింపు కల్పించాలని రాయితీ నిబంధనల పై ఉద్యోగులు మరియు అధికారులకు ఇచ్చే సిబ్బంది సంక్షేమ ప్రయోజనాలపై ఆదాయ పు పన్నును వేయకూడదని యాజమాన్యాలే క దీనిని భరించాలని కోరారు. ఐడిబిఐ బ్యాంకులో ప్రభుత్వ వాటాను కనీసం 51 శాతం కొనసాగి ంచాలని ప్రభుత్వం బ్యాంకుల పాలనలో మైక్రోమెనేజ్ మెంట్ చేయ కుండా ఉద్యోగుల సేవా నిబంధనలకు సంబంధించిన నిర్ణయాల్లో బహు




పాక్షిక సంప్రదింపులను కొనసాగించాలి. బ్యాంకింగ్ రంగంలో శాశ్వత ఉద్యోగాలను ఔట్సోర్సింగ్ చేయకుండా నిలిపివేయాలి. ఉద్యోగుల హక్కులను ఉల్లంఘించే అన్యాయపు కార్మిక విధానాలను ఆపాలి. మా పైన పేర్కొన్న డిమాండ్లను నొక్కి చెప్పడానికి మరియు వాటిని సామరస్య పూర్వకంగా పరిష్కరించాలని కోరారు. ఈ సమావేశంలో కామ్రేడ్. కె ఆంజనేయ ప్రసాద్, కామ్రేడ్. రామ్ బాబు, కామ్రేడ్. శాండిల్య, కామ్రేడ్. ఐ కృష్ణం రాజు, కామ్రేడ్. హత్కర్ శంకర్ కామ్రేడ్. వెంకటరామయ్య, ఫణి, అర్జున్, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ 30 ఏళ్ల పోరాట ఫలితమే..ఎస్సీ వర్గీకరణ

- పద్మశ్రీ మందకృష్ణ మాదిగకు క్షీరాభిషేకం
- ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కాడిగల్ల ప్రవీణ్ కుమార్ మాదిగ

చేవెళ్ల మార్చి 20(ప్రజా జ్యోతి):

మాదిగ అమర వీరులు త్యాగాలు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ సుదీర్ఘ పోరాట ఫలితమే ఎస్సీల వర్గీకరణ సాధ్యమైందని ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కాడిగల్ల ప్రవీణ్ కుమార్ మాదిగ అన్నారు. చేవెళ్ల నియోజకవర్గం శంకర్ పల్లి మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు బండ్లగూడెం శ్రీనివాస్ మాదిగ ఆధ్వర్యంలో దళిత మాదిగ వర్గాల ఆశాజ్యోతి మందకృష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహిం చారు. ఈ సందర్భంగా కాడిగల్ల ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ 30 ఏళ్ల సుదీర్ఘ పోరాట ఫలితమే రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత దాల్చింద న్నారు. దండోరా ఉద్యమంలో అసువులు బాసిన మాదిగ అమర వీరులకు జోహార్లు తెలిపారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు అభినవ అంబేద్కర్ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పోరాటంతోనే ఫలితం సాధించిందన్నారు. అంతకుముందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఎఫ్ జిల్లా నాయకులు పాపగారి ఆశీర్వాదం, గోపాల్, మండల అధ్యక్షులు కుషాల్,




వివిధ గ్రామాల అధ్యక్షులు కాన్పాపురం శేఖర్, సతీష్ చంద్ర, యాదయ్య, రాజకీయ నాయకులు రామచందర్, లక్ష్మయ్య, సర్పంలు, శంకర్, విజయ్, బిక్షపతి, శ్రీరామ్, నాయకులు గొట్టయ్య, జంగయ్య శ్రీనివాస్, ప్రవీణ్, హరిష్, ఎంఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు వంశీ తదితరులు పాల్గొన్నారు.

# బీసీల హక్కుల సాధన కోసం కల్వకుంట్ల కవిత కృషి

అబ్దుల్లాపూర్ మెట్టు మార్చి 20 (ప్రజా జ్యోతి)

బీసీ రాజకీయ రిజర్వేషన్ల కోసం బీసీల హక్కుల సాధనకై బీసీల బహుజన గొంతుకగా కల్వకుంట్ల కవిత ఏడాదికాలంగా బీసీల కోసం నిరంతరం శ్రమిస్తూ బీసీలపై జరుగుతున్న అన్యాయాల కు బీసీల పక్షాన వెన్నుదన్నుగా నిలబడి కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి డిక్లరేషన్ 42% ఇస్తామని ప్రకటించి బిల్లు పెడతామని తెలియ జేయడం జరిగిందని తెలంగాణ ఉద్యమ నేత బహుజన జాగృతి అధ్యక్షులు సాల్వా చారి అన్నారు. ఈ సందర్భంగా బీసీ బిల్లు అవకతవకలు లేకుండా బీసీ బిల్లు ఒకటి కాకుండా మూడు బిల్లులుగా పెట్టాలని విద్య ఉద్యోగ రాజకీయ రిజర్వేషన్ల పై ప్రత్యేకంగా మూడు బిల్లులు పెట్టాలని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి అసెంబ్లీలో మండలిలో విద్యా ఉద్యోగాలకై ఒక బిల్లు రాజకీయ రిజర్వేషన్ల కోసం మరొక బిల్లు ఇలా రెండు బిల్లులను కొట్లాడి సబ్బండ బీసీ కులాలకు అందించిన చరిత్ర ఘనత ఆమెకే దక్కుతుంది అని, అలాగే మహిళా రిజర్వేషన్లపై నిరంతరం కృషి చేస్తున్నటువంటి కవితమ్మకు బీసీల బహుజన గొంతుకగా నిలబడ్డ సందర్భంగా సల్వా చారి ఆధ్వర్యంలో పి అండ్ టి కాలనీ చౌరస్తాలో పెద్ద ఎత్తున కల్వకుంట్ల కవితక్క చిత్ర పటాన్ని ఏర్పాటు చేసి పాలాభిషేకం చేయడం జరిగింది .




ఈ సందర్భంగా ఎల్బీనగర్ నియోజకవర్గం లోని మహిళలు యుపిఎఫ్ నాయకులు దూగుంట్ల నరేష్ ప్రజాపతి, కృష్ణ, రాస మల్ల బాలకృష్ణ, మల్లెపాక యాదగిరి, పర్వతం వాణి, విజయలక్ష్మి అరుంధతి వరలక్ష్మి రాధిక లక్ష్మీ మంజు అలివేలు సుగుణమ్మ చంద్రకళ కళ్యాణి సునీత పుష్పశ్రీ ఉష రాజ్యలక్ష్మి అర్చన వరలక్ష్మి గాయత్రి శ్రీదేవి మమత రజిత కల్పన అభిజ్ఞ తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు ఆల్ ద బెస్ట్....

- విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురి కావొద్దు.
- బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు శాఖాహారం శ్రీనివాస్ గౌడ్..

వెల్దుర్తి (ప్రజా జ్యోతి) మార్చి 20



రాష్ట్రవ్యాప్తంగా పదవ తరగతి వార్షిక పరీక్షలు శుక్రవారం ప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించాలని వెల్దుర్తి మండలం బిఆర్ఎస్ ఉపాధ్యక్షుడు శాఖా హారం శ్రీనివాస్ గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు మొదటి మెట్టు ఈ పదవ తరగతి అని, విద్యార్థులు ఎటువంటి భయాందోళనకు, ఒత్తిడికిలోను కాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలని, విద్యార్థులు పరీక్షా కేంద్రానికి జాగ్రత్తగా సమయానికి చేరుకోవాలని ఆయన సూచించారు.

## ప్రత్యామ్నాయ తడులతో వరిని కాపాడుకోవాలి.

"వ్యవసాయ అధికారి ఝాన్సీ"



వెల్దుర్తి (ప్రజా జ్యోతి) మార్చి 20

యాసంగి సీజన్లో ఎండ తీవ్రత వలన వరి పైరు ఎండి పోతుందని మరియు వ్యవసాయ బోరులు సక్రమంగా నడవకపోవడంతో వరికి చీడపీడలు తెగులు ఆశించే ఆస్కారం ఉందని మండల వ్యవసాయ అధికారి ఝాన్సీ తెలిపారు. వరి పైరు కాపాడుకోవాలంటే వరిపై నీరు సమృద్ధిగా ఉండేలా చూసుకోవాలని ఆమె అన్నారు. గురు వారం మండల పరిధిలోని ధర్మారం గ్రామంలో మండల వ్యవసాయ అధికారి ఝాన్సీ సందర్శించారు. ఎండ తీవ్రత ఎక్కువ ఉన్నందున వరి పంట ఎండిపోకుండా రైతులకు పలు సూచనలు చేశారు. నీటి ఎద్దడి ఉన్న పొలాలలో ప్రత్యామ్నాయ తడులు ఇచ్చుకుంటూ వరిని కాపాడుకోవాలని సూచించారు. ఇందులో భాగంగా వరికి అవసరం మేరకు మాత్రమే నీరు ఇవ్వాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ వందన మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అత్తను కొట్టిన అల్లుడు జైలుకి

సంగారెడ్డి జిల్లా ప్రజా జ్యోతి మార్చ్ 20

పుల్కల్ ఎస్సై వివరాలు ఎలా ఉన్నాయి 2019 సంవత్సరంలో పుల్కల్ గ్రామానికి చెందిన పూజితకు మునిపల్లె మండలం తక్కడపల్లి గ్రామ నివాసి అయిన గొల్ల కృష్ణ తండ్రి యాదయ్యకు ఇచ్చి వివాహం చేసి ఇల్లరికం తెచ్చుకున్నారు కృష్ణ తాగుడుకు బానిసై ఏ పని చేసేవాడు కాదు కొన్ని రోజుల తర్వాత పుల్కల్ గ్రామంలోని హోటల్ పెట్టి దాన్ని సరిగా నడపక మూసివేశాడు తర్వాత అదే హోటల్ ను సదాశివపేట లోని ఎంఆర్ఎఫ్ కంపెనీ వద్ద హోటల్ పెట్టి అక్కడ కూడా సరిగా నడపక తాగుడుకు బానిసై హోటల్ మూసి వేశాడు తర్వాత కుటుంబ పోషణకై హైదరాబాద్ నగరం వెళ్లి కార్ డ్రైవింగ్ చేస్తూ ఉండేవాడు. తర్వాత 16 /05/ 2023 నాడు హైదరాబాద్ నుంచి తిరిగి పుల్కల్ గ్రామానికి బాగా మద్యం సేవించి వచ్చి భార్య పూజిత మరియు అత్త చంద్రకళతో గొడవ చేశాడు ఈ గొడవలో కృష్ణ వాళ్ళ అత్త అయిన చంద్రకళను బలంగా కొట్టడంతో అత్త కొన్ని నెలలపాటు కోమాలోకి వెళ్లడం జరిగింది . ఇది గమనించిన కృష్ణ తన అత్త చనిపోతే జైలుకు వెళ్లాల్సి వస్తుందని అప్పటినుండి తను ఇటు తల్లిదండ్రులు కానీ వారి తరపు బంధువులు కానీ అటు భార్య పిల్లలు మరియు వాళ్ళ వైపు బంధువులు గాని ఎవరికి కాంటాక్ట్ లో లేకుండా హైదరాబాద్ వెళ్లి గుట్టుగా జీవిస్తున్నాడు. నిన్న అనగా 19/03/2025 నాడు కృష్ణని వెతికి పట్టుకొని తీసుకుని వచ్చి జడ్జి ముందు ప్రవేశపెట్టి రిమాండ్ కు పంపించడం జరిగింది అనిఎస్సై తెలియజేసినారు

# బాల్య వివాహాలతో అనర్థాలు

-నర్సాపూర్ సిడిపిఓ హేమా భార్గవి





కౌడిపల్లి ప్రజా జ్యోతి మార్చి 20

బాల్య వివాహాలతో అనర్థాలు జరుగుతాయని పెళ్లీడు వచ్చిన తర్వాత పెళ్లిళ్లు చేయాలని నర్సాపూర్ ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ హేమ భార్గవి మేడం తెలిపారు. బుధవారం రాత్రి కౌడిపల్లి మండలం తునికి నల్ల పోచమ్మ దేవి జాతర లో ఐసిడిఎస్ ఆధ్వర్యం లో బాల్య వివాహాలు, బాలల అక్రమ రవాణా, మహిళా శిశు ఆరోగ్యం తదితర అంశాలపై ప్రొజెక్టర్ ద్వారా అవగాహన కల్పిం చారు. ఈ సందర్భంగా హేమ భార్గవి మేడం మాట్లాడుతూ పెళ్లి వయస్సు వచ్చేవరకు పిల్లలకు పెళ్లిళ్లు చేయొద్దు అన్నారు. ఆరోగ్యం పట్ల మహిళలు పిల్లలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. అంగన్వాడి కేంద్రాల్లో పంపిణీ చేసే పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పిల్లల అక్రమ రవాణా చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. సమస్యలు ఉంటే హెల్ప్ లైన్, పోలీసులకు ఫోన్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సూపర్వైజర్లు లక్ష్మి, సంతోష, సఖి, వైసిపిఎస్ చైల్డ్ హెల్ప్ లైన్ ప్రతినిధులు గంగాధర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# 14 వ వార్డులో నూతన ట్రాన్స్ఫార్మర్ పనులు ప్రారంభం



పరిగి, మార్చి 20 (ప్రజాజ్యోతి):

పరిగి మున్సిపల్ పరిధిలోని 14వ వార్డులో నూతనంగా ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుకు పనులు ప్రారంభమైయ్యాయి. ఈ పనులు జరుగుతున్న స్థలంను 14 మాజీ కౌన్సిలర్ సమీనా బేగం మీర్ తాహేర్ అలీ పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ మాట్లాడుతూ విద్యుత్ సమస్యలు తలెత్తకుండా నూతన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుకు గతంలో పాలక మండలి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని తద్వారా కాలనీ కొరకు ట్రాన్స్ఫార్మర్ మంజూరు కావడంతో నేడు స్థల పరిశీలన జరిగి పనులు ప్రారంభం అయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ కౌన్సిలర్ తో పాటు పాండురంగం, మనయ్య, లింగం, నరేష్, కదీర్, అలీ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి ఎంఈఓ మాధవరెడ్డి

జగదేవపూర్: మార్చి 20 (ప్రజాజ్యోతి)



నేటి నుంచి ప్రారంభమయ్యే పదో తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జగదేవపూర్ ఎంఈఓ మాధవరెడ్డి తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నేటి నుండి ప్రారంభమయ్య పదవ తరగతి పరీక్షలకు మండలంలోని అన్ని ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. మండలంలోని మొత్తం ప్రభుత్వ, ప్రైవేటు కలిపి 14 పాఠశాలలు ఉన్నట్లు తెలిపారు. ఈ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులు 482 మంది ఉన్నట్లు చెప్పారు. పదో తరగతి పరీక్షలకు బాలికలు 245, బాలురలు 237 మంది హాజరుకానున్నట్లు తెలిపారు. జగదేవపూర్ లోని బాలికల పాఠశాలలో 114, బాలుర పాఠశాలలో 200 మంది, మునిగడప పాఠశాలలో 168 మంది పరీక్ష రాయనున్నట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో మొత్తం 30 మంది ఇన్విజిలేటర్లు పని చేయనున్నట్టు వివరించారు. పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థులకు తాగునీటి సౌకర్యం, వైద్య శిబిరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే 144 సెక్షన్ విధించినట్లు వివరించారు. పరీక్షల సమయం 9:30 నుండి 12:30 వరకు కొనసాగుతుందని విద్యార్థులు గంట ముందే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని చెప్పారు. ఎండాకాలం దృష్టిలో పెట్టుకొని విద్యార్థులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులకు సొంతంగా వాహనాలు ఇవ్వకుండా స్వయంగా పరీక్ష కేంద్రాల వద్ద దించి వెళ్లాలని సూచించారు. అలాగే ఇతర ప్రయివేట్ వాహనాలలో వచ్చే విద్యార్థులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని డ్రైవర్లు కూడావిద్యార్థుల దృష్టిలో పెట్టుకొని వాహనాల నడపాలని సూచించారు. అలాగే ఆర్టిసి బస్సు సౌకర్యాలు ఉన్నాయని విద్యార్థులు ఎక్కువ శాతం బస్సులు రావడానికి కృషి చేయాలని చెప్పారు. ఎలాంటి ఒత్తిడికి భయానికి గురికాకుండా విద్యార్థులు పరీక్షలు రాయాలని సూచించారు.

# కాంగ్రెస్ పాలనలో చారిత్రక బిల్లుల మోదంసామాజిక న్యాయం కాంగ్రెస్తోనే సాధ్యం

## రాష్ట్రీయ దళిత సేన ఓబీసీ జాతీయ అధ్యక్షుడు గుడ్ ఐలయ్య గౌడ్

కుత్బుల్లాపూర్ మార్చ్ 20(ప్రజా జ్యోతి)



జగద్గిరిగుట్ట రాష్ట్రీయ దళిత సేన ముఖ్య కార్యకర్తల సమావేశం డాక్టర్ జాంగిర్ హుస్సేన్ అధ్యక్షతన కార్యాలయంలో జరిగినది ఈ సమావేశం లో ఐ ఎన్ టి యు సి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాష్ట్రీయ దళిత సేన ఓబీసీ జాతీయ అధ్యక్షులు గూడ ఐలయ్య గౌడ్ మాట్లాడుతూ భారతదేశంలో బడుగు బలహీన వర్గాలకు మైనార్టీలకు అండగా నిలబడి సామాజిక న్యాయం కల్పించింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు తెలంగాణలో కులగనన్న జరిపి బీసీలకు 42 శాతం ఎస్సీ వర్గీకరణ శాసనసభలో ఆమోదించి చట్టాన్ని తయారుచేసిన తెలంగాణ ముఖ్య మంత్రి శ్రీ రేవంత్ రెడ్డి కి తెలంగాణ ప్రజలు రుణపడి ఉంటారని అన్నారు ఈ సందర్భంగా రాష్ట్రీయ దళిత సేన మైనార్టీ జాతీయ అధ్యక్షులు డాక్టర్ సయ్యద్ జాంగిర్ హుస్సేన్ మాట్లాడుతూ భారత దేశంలో మైనార్టీలకు అనేక అవకాశాలు కల్పించిందని అన్నారు మరియు దళిత సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు డాక్టర్ భూదల అమర్ బాబు రాష్ట్రీయ దళిత సేన అధ్యక్షులు జేమ్స్ ప్రధాన కార్యదర్శి బాలరాజు గారు తదితరులు పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన కొనసాగిస్తూ ఇచ్చిన హామీలను గ్యారెంటీలను అమలు చేస్తున్నందున ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ దళిత సంఘాలు పూర్తి మద్దతు ఉంటుందని అన్నారు రాష్ట్రీయ దళిత సేన జాతీయ చైర్మన్ జేబీ రాజు ఆధ్వర్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డినీ కలిసి హైదరాబాదులో లక్ష మందితో అభినందన బహిరంగ సభ ఏర్పాటు చేస్తామని అన్నారు.

# ఇసుక తవ్వకాలు పూర్తి పారదర్శకంగా ఉండేలా చర్యలు తీసుకోవాలి:

## జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్

గద్వాల మార్చి 20(ప్రజా జ్యోతి ప్రతినిధి):



జిల్లాలో ఇసుక సౌలభ్యం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించారు. గురువారం రాజోలీ మండలం తుమ్మిళ గ్రామంలో గుర్తించ బడిన ఇసుక డీ-సిల్టేషన్ ప్రదేశాన్ని కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. అక్కడి భౌగోళిక పరిస్థితులను స్వయంగా గమనించి, ఇసుక తవ్వకాల ప్రక్రియ, భవిష్యత్తులో చేపట్టాల్సిన చర్యలు, పర్యావరణ పరిరక్షణ అంశాలపై సంబంధిత అధికారుల నుంచి వివరాలు తెలుసు కున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఇసుక తవ్వకాలు పూర్తి పారదర్శకంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా సరఫరా వ్యవస్థను మెరుగుపర్చాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు, నిర్మాణ రంగానికి, ప్రభుత్వ ప్రాజెక్టులకు అవసరమైన ఇసుకను సమర్థవంతంగా అందుబాటులోకి తీసుకురావాలని స్పష్టం చేశారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర మైనింగ్ డెవలప్మెంట్ కార్పొరేషన్(టి ఎస్ ఎం డి సి)ఆధ్వర్యంలో నిర్వహించ బడుతున్న ఇసుక డీ-సిల్టేషన్ ప్రదేశాన్ని సందర్శించారు. ఇక్కడ ఇప్పటికే ఇసుక నిల్వ ఉన్నట్లు గమనించి,దాని సరఫరాను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. నీటిపారుదల, రెవెన్యూ, మైనింగ్ శాఖలు సమన్వయంతో పని చేసి ,ఇసుక తవ్వకం, నిల్వ, సరఫరాను సమర్థంగా నిర్వహించాలని ఆదేశించారు. అంతకుముందు కలెక్టర్ తుమ్మల ఎత్తి పోతుల పథకాన్ని సందర్శించి, ప్రాజెక్టు పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా నీటి నిల్వలు, ఇన్డెంట్ చేసిన నీటి సరఫరా, సాగు అవ సరాలు, తాగునీటి వినియోగం, భవిష్యత్తులో చేపట్టాల్సిన చర్యల పై అధికారుల నుండి వివరాలు తెలుసుకున్నారు. నీటి సరఫరా వ్యవస్థను సమర్థంగా నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమం లో ఏ.డి మైనింగ్ అధికారి రమణ,ఇరిగేషన్ ఈ.ఈ శ్రీనివాస్,తహశీల్దార్ రామ్ మోహన్,ఇంజినీరింగ్ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు కల్యాణ లక్ష్మి మరియు షాది ముబారక్ చెక్కులు అందజేత





- వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న విద్యార్థి విద్యార్థినులకు బహుమతులు అందజేత
- గత పదేండ్ల బిఆర్ఎస్ ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు
- దంతనూరు గ్రామంలో ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన

వనపర్తి ప్రతినిధి, మార్చి 20(ప్రజా జ్యోతి):

మండల కేంద్రంలోని అర్హులైన ప్రతీ పేదవాడికి ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు అందిస్తుందని దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి అన్నారు .వనపర్తి జిల్లా మదనాపురం మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి సంబంధించిన నమూనా భవన భూమి పూజ కార్యక్రమం లో పాల్గొని అనంతరం,మండల తహసీల్దార్ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, రైతు బీమా లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి. తదనంతరం మాజీ ప్రధాని శ్రీ మన్మోహన్ సింగ్ జీవిత చరిత్రపై వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన, దంతనూర్ గ్రామంలో ఇంది రమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే జియంఆర్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల మేరకు ఇల్లు లేని ప్రతి పేదవాడికి ఇంటి నిర్మాణం చేసుకు నేందుకు పనులు మొదలు పెట్టడం జరిగిందన్నారు.ముందుగా రాష్ట్రం లోని అతి నిరుపేదలైన ప్రజలకు మొదటి విడతగా ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇండ్ల నిర్మాణంలో ప్రాధాన్యత క్రమంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి అవకాశాన్ని కల్పించడం జరుగు తుందని అన్నారు.ప్రభుత్వం తీసుకున్న మంచి నిర్ణయానికి ప్రతి ఒక్కరూ తోడ్పాటు అందిస్తూ, ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు సూచించారు. ఇండ్ల కోసం ఎంపిక చేసే లబ్ధిదారుల విషయం లో ఎలాంటి అవకతవకలు జరగకుండా అర్హులైన వారిని ఎంపిక చేసి లబ్ధి చేకూరే విధంగా అధికారులు, నాయకులు ప్రత్యేక శ్రద్ధ తీసు కోవాలని కోరారు. బిఆర్ఎస్ పదేళ్ల పాలన లో గ్రామంలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కూడా నిర్మించలేదని గత ప్రభుత్వంపై మండిపడ్డరు .రైతులు మరియు మహిళల అభివృద్ధియే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతుందని సూచించారు.గత పదేండ్ల బి.ఆర్.ఎస్ ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని అన్నారు.కానీ కాంగ్రెస్ ప్రభుత్వం గత ప్రభుత్వం చేసిన అప్పులకు మిత్తిలు కట్టుకుంటూ ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు అధికారులు వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గత పది సంవత్సరాలలో వ్యవస్థ మొత్తం ధ్వంసం చేశారు....

- మీకందరికీ న్యాయం చేసే బాధ్యత నాదే
- ప్రభుత్వ పథకాలన్ని ప్రజలందరికీ చేరేలాగా చర్యలు తీసుకోవాలి
- గ్రామ కార్యదర్శి ఎంపిడిఓపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే. మేఘా రెడ్డి




వనపర్తి ప్రతినిధి, మార్చి 20(ప్రజా జ్యోతి):

గత పది సంవత్సరాలలో గ్రామాలను ధ్వంసం చేశారని ఏదుల రిజర్వాయర్ నిర్మాణంలో భూములు, ఇండ్లు కోల్పోయిన కొంకలపల్లి బండరాయి పాకుల నిర్వాసితులకు తాను అండగా ఉండి పూర్తి స్థాయి లో న్యాయం చేస్తానని వనపర్తి శాసనసభ్యులు. తూడి మేఘారెడ్డి పేర్కొ న్నారు. రేవల్లి మండలంలోని బండరాయిపాకుల గ్రామంలో ఐమాక్స్ లైట్ల ప్రారంభోత్సవం మరియు హాస్పిటల్ భూమి పూజ కార్యక్రమంలో గురువారం ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పాల్గొని మాట్లాడారు.అనంతరం రేవల్లి మండలంలోని కొంకలపల్లి గ్రామంలో ఇండ్ల స్థలాల పట్టా పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ కొంకలపల్లి ఆర్ అండ్ ఆర్ ఇల్లు నిర్మించుకున్న 331 లబ్ధిదారులకు ఇండ్ల స్థలాల పంపిణీ చేస్తున్నామని, ఇంకా 23 పెండింగ్లో ఉన్నాయన్నారు.గతంలో ఆర్ అండ్ ఆర్ కమిటీలో బయట వ్యక్తులు ఉండేవారని వారిని మార్చి మీ ఇంటి సభ్యులనే కమిటీ మెంబర్లుగా ఉంచామని తెలిపారు. గత పాలకులు 10 సంవత్సరాల కాలంలో చేయలేని పనులు మేము అధికారంలోకి వచ్చిన వెంటనే దాదాపు కోటి లక్షల రూపాయలు స్థలమెచ్చిన ప్రజలకు వేశా మని తెలిపారు. ఇవే కాకుండా నూతన గ్రామాలలో రోడ్స్ విద్యుత్ పనులు అన్ని ఒక్కొక్కటిగా చేస్తున్నామని తెలిపారు. అధికారంలోకి వచ్చిన అనాతి కాలంలోనే రేవల్లి మండలానికి రోడ్ల నిర్మాణం కోసం 14 కోట్ల నిధులు మంజూరు చేశామని, వీటితోపాటు రేవల్లి, ఏదుల రోడ్డు, తీగలపల్లి, నాగపూర్ రోడ్డు, రేవెల్లి ఏదుల రోడ్డు, తీగలపల్లి నాగపూర్ రోడ్డు 31 కోట్లు టెండర్లు కూడా వేసామని తెలిపారు. వచ్చే నెలలో రేవెల్లి మండలానికి తహసిల్దార్ కార్యాలయం నిర్మాణం మొదలు పెడతా మని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిచే ప్రారంభిస్తామని తెలిపారు. గత పదేళ్లలో గ్రామీణ వ్యవస్థను వ్యవస్థను పాలకులు ధ్వంసం చేశారని ఒక్కొక్కటిగా ఇప్పుడు సరి చేస్తున్నామని మీకు న్యాయం చేసే బాధ్యత మీ బిడ్డ ఎమ్మెల్యేదే అని అన్నారు. ఇవే కాకుండా మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, ఉచిత విద్యుత్ సరఫర, 500 రూపాయలకే సిలిండర్, అమ్మ ఆదర్శ పాఠశాలలను మహిళలకు 100 ఆర్టీసీ బస్సులు సోలార్ ప్లాంట్స్ వంటి వాటితో ఉపాధి కల్పిస్తున్నామని అన్నారు. ప్రభుత్వ పథకాలు అందని వారు ఎవరైనా ఉంటే రేపు మీ గ్రామానికే ఎంపీడీవో వస్తారని మీ సమస్యలను పరిష్కరిస్తారని ఏవైనా సమస్యలు ఉంటే 15 -20 రోజుల్లో పరిష్కరిస్తారని కొంకలపల్లి గ్రామస్తులకు తెలిపారు. ఎవరి మాటలు నమ్మవద్దని వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో మన పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని మీ అందరి ఆశీర్వాదం మాకు ఎల్లవేళలా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవీందర్ రెడ్డి, ఎమ్మార్వో లక్ష్మీదేవి, ఎంపీడీవో విజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి మండల ఇన్చార్జ్ సత్య శీలా రెడ్డి, రేవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాడల పర్వతాలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వెంకటేశ్వరుని సన్నిధిలో మాజీ ఎమ్మెల్యే




అడ్డాకుల, మార్చి 20 (ప్రజా జ్యోతి)

తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి సన్నిధిలో గురువారం దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల్ల వెంకటేశ్వర రెడ్డి పూజలు నిర్వహించారు. ఇటీవల ఆల వెంకటేశ్వర్ రెడ్డి కూతురు వివాహం ఘనంగా జరిగింది. నూతన వధూవరులతోపాటు గురువారం కుటుంబ సపరివార సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఇంటర్ పరీక్షలు



గద్వాల మార్చి 20 (ప్రజా జ్యోతి ప్రతినిధి):

జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు ముగిసినట్లు చీఫ్ సూపరిడెంట్ గోవర్ధన్ శెట్టి ,డిపార్ట్మెంటల్ ఆఫీసర్ శ్రీరాములు తెలిపారు. గురువారం పరీక్షా సెంటర్ను డి ఈ సి సభ్యులు పరిశీలించగా, పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు తెలిపారు. ఈరోజు పరీక్షలో భాగంగా రెండవ సంవత్సరం రసాయన శాస్త్రం, వాణిజ్య శాస్త్రం సబ్జెక్టులకు జరిగిందని ఇందులో భాగంగా పరీక్షా సెంటర్ కు 96 మంది విద్యార్థులను కేటాయించగా 93 మంది హాజరైనట్లు ముగ్గురు గైర్హాజరు అయినట్లు వారు తెలిపారు.

## జైలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ జి.సబిత




నాగర్ కర్నూల్, మార్చి 20 ప్రజా జ్యోతి

జైలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ సెక్రటరీ జి.సవిత అన్నారు. గురువారం పట్టణంలోని సబ్ జైల్ను ఆకస్మికంగా పరిశీలించారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ జైలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచు కోవాలని, ఖైదీలకు వండే ఆహార పదార్థాలను వంటగదిని పరిశీలించారు. జైలులో ఖైదీలతో మాట్లాడుతూ అడ్వకేట్ ను పెట్టుకోలేని ఆర్థిక స్తోమత లేని వారికి ఉచితంగా న్యాయవాదిని నియమిస్తామన్నారు. పిల్లలకు మహిళలకు ఎస్సీ ఎస్టీలకు సంవత్సర ఆదాయం మూడు లక్షలలోపు ఉన్నవారికి ఉచితంగా న్యాయవాదిని నియమిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జైల్ సూపరింటెండ్ నాగరాజు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా ఒకటి బందీగా రూపొందించేందుకు స్థానిక పార్టీ ప్రతినిధులు సహకరించాలి:జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్

గద్వాల మార్చి 20(ప్రజా జ్యోతి ప్రతినిధి):



జిల్లాలో ఓటరు జాబితా పకడ్బందీగా రూపొందించేందుకు స్థానిక పార్టీల ప్రతినిధులు అవసరమైన సహకారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ అన్నారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటర్ నమోదు, బూత్ లెవెల్ ఏజెంట్ల నియామకాల పై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం ప్రతి మూడు నెలలకు ఒకసారి జనవరి,ఏప్రిల్, జూలై, అక్టోబర్ 1వ తేదీ నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరునికి ఓటు హక్కు కల్పించేందుకు అలాగే బూత్ లెవెల్ ఏజెంట్ల నియామకానికి సహకరించాలని కోరారు. ఓటరు జాబితాను పారదర్శకంగా రూపొందించేందుకు ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఎప్పటికప్పుడు తెలియజేయాలని, నూతనంగా ఓటరు నమోదు, చిరునామా మార్పులు, మరణించిన వారి వివరాలను ఫామ్ 6,7,8 ద్వారా అందజేయాలని కోరారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ, ఆర్డీవో శ్రీనివాసరావు, గద్వాల తహసిల్దార్ మల్లి కార్జున్, ఎన్నికల విభాగం డిప్యూటీ తహసిల్దార్ కరుణాకర్ వివిధ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# పది పరీక్షలకు సర్వం సిద్ధం నేడే ప్రారంభమైన పది పరీక్షలు.

**– మండలంలో 3 కేంద్రాల ఏర్పాటు.**

**– పరీక్షలు రాయనున్న 444 మంది విద్యార్థులు.**

నర్వ మార్చి – 20 ( ప్రజా జ్యోతి )


పదవ తరగతిలో ఉత్తీర్ణత శాతం పెంచాలని విద్యాశాఖ అధికారుల సూచనల మేరకు అన్ని ప్రభుత్వ బడులలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులను నిర్వహించడం జరిగింది.ప్రత్యేక తరగతుల నిర్వహణతో పదవతరగతి విద్యార్థులలో ఉన్నటువంటి భయాందోళనలు తగ్గుతున్నాయి. ప్రభుత్వ బడులు అంటేనే చులకనగా భావించకుండా ఉత్తమ ఫలితాలను రాబట్టేందుకు విద్యాశాఖ సూచనల మేరకు మండలంలోని ఐదు జిల్లా పరిషత్ పాఠశాలతో పాటు కేజీబీవీలో ప్రతిరోజు ఉదయం సాయంత్రం అదనపు తరగతులు నిర్వహించారు. ఉపాధ్యాయుల చొరవతో చక్కగా బోధిస్తున్నారు. విద్యాశాఖ అధికారుల సూచనల మేరకు మూడు నెల నుంచి అన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రత్యేక తరగతులు కొనసాగు తున్నాయి. ఫలితాలు తగ్గడంవల్ల ఈసారి ఎలాగైనా అధిక ఫలితాలను రాబట్టాలనే లక్ష్యంతో ప్రత్యేక తరగతులను ప్రారంభించారు.విద్యార్థులకు ప్రతి రోజు ఒకొక్క సబ్జెక్టుపై ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ వారం లోపు వాటిపై పరీక్ష నిర్వహించి విద్యార్థుల ప్రతిభను పరీక్షిస్తున్నారు.

పరీక్షలు రాయనున్న 444 మంది విద్యార్థులు:-

నర్వ మండలం పరిధిలోని ఐదు పాఠశాల లతో పాటు మక్తల్ మండలం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మంథన్ గోడ్ , మరికల్ మండలం లోని కన్మనూర్ విద్యార్థులు కలిపి మొత్తము 444 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాయనున్నారు. నర్వ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 174 మంది,కేజీబీవీనర్వ లో 159 మంది,పెద్ద కడుమూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 111 మంది విద్యార్థులు కలిసి మొత్తము మూడు పరీక్ష కేంద్రాలలో 444 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారు.

32 మంది సిబ్బంది కేటాయింపు.........

మూడు పరీక్ష కేంద్రాలకు గాను 32 మంది సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగింది. ఇన్విజిలేటర్సగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నర్వ కు 9 మంది, కేజీబివి నర్వకు 7 మందిని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెద్ద కదుమూర్ కు 7 మంది ని,చీఫ్ సూపరింటెండెంట్లు గా జడ్పీహెచ్ఎస్ నర్వ కు 1,కేజీబివి కి 1,పెద్ద కదుమూర్ కి 1,డిపార్ట్ మెంటల్ ఆఫీసర్లు గా జడ్పీహెచ్ఎస్ నర్వకు 1,కేజీబివి నర్వ కి 1,కదుమూర్ కి 1,క్యాంప్ క్లర్క్లు గా జడ్పీహెచ్ఎస్ నర్వ కి 1,కేజీబివి నర్వ కి 1,కదుమూరు కి ఒకరి చొప్పున మొత్తం 32 మంది సిబ్బంది ని నియమించి పరీక్షలు నిర్వహించడం జరుగుతుంది.



నిఘా నేత్రాల మధ్య పరీక్షల నిర్వహణ:-

పదవ తరగతి పరీక్షలను నిఘా నేత్రాల నడుమ నిర్వహించడం జరుగుతున్నది. ఇదివరకే పరీక్షా కేంద్రాలలో నిఘా నేత్రాలు ఏర్పాటు చేసి వాటి పనితీరును అధికారులు పరీక్షించి అన్ని ఏర్పాట్లను పూర్తి చేసుకున్నారు. ఎక్కడ కూడ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగ కుండా ఉండేందుకు విద్యాశాఖ ఆధ్వర్యంలో నిఘా నేత్రాలను ఏర్పాట్లు చేయడము జరిగింది. విద్యార్థులు మాస్ కాపీఇంగ్ కు తావివ్వకుండా పరీక్షలు రాయాలని ఉపాధ్యాయులు సూచించారు.

అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాము:-

పదవతరగతి పరిక్షల నిర్వాహణకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశాము.పరిక్ష కేంద్రములో సరిపడ ఫర్నిచర్తో పాటు, కరెంటు తదితర వాటిని ఏర్పాటు చేయడము జరిగింది.పది పరీక్షలు ఉదయం 9 గంటల 30 నిమిషాల నుండి మధ్యాహ్నం12 గంటల30 నిమిషాల వరకు నిర్వహిస్తారు. విద్యార్థులకు తాగు నీరు, మరుగు దొడ్లు,మూత్రశాలల ఏర్పాట్లు చెయ్యడం జరిగింది. విద్యర్థులు నిర్భయంగా పరిక్షలు వ్రాసి ఎలాంటి కాపీఇంగ్ కు పాల్పడకుండా ఉండాలన్నారు. పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ విధించడం జరిగినది. కాబట్టి ఎవరు కూడా పరీక్ష కేంద్రాల గుంపులు గా కనిపించకుండా ఉండాలని అధికారులు సూచించారు.

# ప్రజల సంపదను దోచుకుంటున్న అధికార పార్టీ నాయకులు

పరిగి, మార్చి 20 (ప్రజాజ్యోతి):



సామాన్యుడికి సొంత అవసరాలు గృహ నిర్మాణం కోసం ఒక ట్రాక్టర్ ఇసుక కావాలంటే సవాలక్ష ప్రశ్నలు అనేక ఆంక్షలు కానీ అటువంటిది వికారాబాద్ జిల్లా పూడూర్ మండలం పరిధిలోని మంచన్పల్లి గ్రామ పంచాయతీ వాగులో అక్రమంగా జేసీబీ ట్రాక్టర్ల ద్వారా ఇసుకను రవాణా చేయడం జరుగుతుంది. రెవెన్యూ అధికారులకు పోలీస్ శాఖకు తెలియజేసిన పట్టించుకోవడంలేదని ప్రజలు వాపోతున్నారు. అక్కడ కొందరు యువకులు అక్రమ రవాణా గురించి అడగగా ఎవడు ఏమి చేసుకుంటారో చూసుకుంటామని బెదిరిస్తున్నారని వాపోతున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## ప్రజ్ఞాపూర్ రామాలయంలో కోటి తలంబ్రాల దీక్ష

**– మొదటి సారిగా మా రామాలయంకు తలంబ్రాల రాక**

**– భక్తితో వడ్లను ఒలిచి రామకోటి రామరాజుకు అందజేశారు**



రాయపోల్ మార్చి 20 ప్రజా జ్యోతి

భద్రాచల రామయ్య కల్యాణానికి తెలంగాణ రాష్ట్రం నుండి 250 కిలోల గోటి తలంబ్రాలు అందించాలనే సంకల్ప దీక్షతో గ్రామ, గ్రామాన శ్రీకారం చుట్టింది గజ్వేల్ లోని శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సంస్థ. అందులో భాగంగా గురువారం నాడు సిద్దిపేట జిల్లా ప్రజ్ఞాపూర్ గ్రామంలోని రామాలయం వద్దకు భక్తులు పెద్ద ఎత్తున చేరుకొని గోటితో వడ్లను ఒలిచారు. సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు వారిచే 3గంటల పాటు రామనామ స్మరణ చేయించి రామనామం గురించి, భద్రాచల గోటి తలంబ్రాల యొక్క పవిత్రత గురించి అందరికీ తెలియజేశారు. భక్తులందరు వడ్లను ఒలిచి అక్కడే రామకోటి రామరాజుకు అందజేశారు. అనంతరం భక్తులు మాట్లాడుతూ మొదటి సారిగా మా రామాలయంకు రావడం మాకు చాలా ఆనందంగా ఉందని ప్రతి సంవత్సరం ఇలాంటి అవకాశం కల్పించాలని భక్తులు రామకోటి రామరాజును కోరారు. మేము భద్రాచలం వెళ్లలేక పోయిన కూడా మేము చేతులతో ఒలిచిన ఈ గోటి తలంబ్రాలు వెళ్లడం ఆనందంగా ఉందని భక్తులు సంతోషాన్ని తెలిపారు.

## ఆపదలో ఉన్న వారికి ఆర్థిక సహాయం....

**– షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్...**



ఫరూఖ్ నగర్ మండలం బూర్గుల గ్రామానికి చెందిన కొమ్ముగారి రామకృష్ణకు చెందిన మేకలు ఈ నెల 17వ తేదీ మధ్యాహ్నం కుక్కలు దాడి చేసి చంపి వేయడం జరిగింది. ఈ దాడిలో 11 మేకలు చనిపోవడం ఇట్టి విషయంపై స్థానిక సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్కు సమస్యను వివరించగా ఆయన సానుకూలంగా స్పందించారు వెంటనే బాధిత కుటుంబానికి కొంత ఆర్థిక సాయం అందించారు మరియు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా అతనికి మేకలు తెచ్చుకోవడానికి సుమారు మూడు లక్షలు రూపాయలు వచ్చే విధంగా మరింత సాయం అందే విధంగా కృషి చేద్దామని హామీ ఇచ్చారు అనంతరం బాధితుడికి కొంత ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ డివిజన్ కార్యదర్శి రాజు, కార్యదర్శివర్గ సభ్యులు శ్రీను నాయక్, ఈశ్వర్, బూర్గుల గ్రామ మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలరాజ్ గౌడ్, నాయకులు తిరుపతి రెడ్డి, విశ్వం, దంగు శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# విపత్తు, సంసిద్ధత అనే అంశాలపై ఆపదమిత్ర వాలంటీర్లకు అవగాహన
## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ (ప్రజాజ్యోతి) 20 మార్చి,

జిల్లాలో ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ఆస్తి నష్టం ప్రాణ నష్టం జరగకుండా రక్షణ చర్యలో భాగంగా విపత్తు, సంసిద్ధత అనే అంశాల పై ఆపదమిత్ర వాలంటీర్లు అవగాహన పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు. జిల్లాలో 200 వాలంటీర్లకు శిక్షణ గురువారం మెదక్ జిల్లా కేంద్రంలో గల టీఎన్జీవోస్ భవనం నందు యువజన క్రీడల నిర్వహణ శాఖ ఆధ్వర్యంలో క్రీడల నిర్వహణాధికారి వై దామోదర్ రెడ్డి, డి ఆర్ డి ఏ పి డి శ్రీనివాసరావు, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, మెప్మా పిడి ఇందిరా, తో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్. ఆప్దా మిత్ర వాలంటీర్లు కు శిక్షణ కార్యక్రమం కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలనతో ఈ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత ప్రభుత్వం విపత్తు ప్రమాద తగ్గింపు విపత్తు నిర్వహణ వ్యవస్థపై దృష్టి పెట్టడం, విద్యా సామర్థ్యాన్ని బలోపేతం చేయడం, సాంకేతిక పురోగతిని ఉపయోగించడం వంటి అంశాలను దృష్టిలో పెట్టుకొని ముందుకు తీసుకు వచ్చిందని తెలిపారు. ఈ శిక్షణలో భాగంగా ప్రకృతి వైపరీత్యాలు సంభవించి నప్పుడు అనగా వరదలు, భూకంపాలు, సునామీలు మరియు అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు వాటిని ఎలా ఎదురుకోవాలి మరియు వాటి నుండి ప్రజల ప్రాణాలను మరియు వారి యొక్క



ఆస్తులను ఎలా కాపాడాలి అనే వాటి పైన శిక్షణను ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. మన జిల్లాలో ఎక్కువ ఉరుములు విపత్తు గతంలో సంభవించిన ప్రాంతాలను దృష్టిలో పెట్టుకొని స్థానిక వాలంటీర్లు ప్రజలను రక్షించేందుకు మానవతా జోక్యంలో శిక్షణ ఇవ్వాలని అన్నారు. శిక్షణ సమయంలో, కమ్యూనిటీ వాలంటీర్లకు విపత్తు నిర్వహణ, ప్రాథమిక శోధన- రక్షణ, అగ్ని భద్రతా చర్యలు, పాము కాటు, ఉరుములు - మెరుపులు మరియు వరద రక్షణ యొక్క ప్రాథమిక అంశాలను నేర్పిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ లో "బీసీ" బిల్లు -ఎస్సీ వర్గీకరణ ఆమోదంపై హర్షం వ్యక్తం.

- సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పలాభిషేకం.
- ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదింపజేయడం చారిత్రాత్మకం.
- తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ హామీలు అమలవుతున్నాయి.
- సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే పాలన.

వెల్దుర్తి ప్రజా జ్యోతి మార్చ్ 20

వెల్దుర్తి మండల కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించిన నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్. . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ వర్గానికి 42% రిజర్వేషన్ అమలు, ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టడం, అలాగే "రాజీవ్ యువ వికాసం" ద్వారా నిరుద్యోగ యువతకు రూ. 3 లక్షల వరకు రుణ సహాయం అందించే గొప్ప చరిత్రాత్మక నిర్ణయాలను తీసుకున్నందుకు ముఖ్యమంత్రికి వారు కృతజ్ఞతలు తెలిపారు. బీసీల హక్కులకు కాంగ్రెస్ వంతైన మద్దతు అసెంబ్లీలో 42% రిజర్వేషన్ ఆమోదించటం, బీసీలకు లభించిన చారిత్రాత్మక విజయం. మరియు



ఎస్సీ వర్గీకరణ ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టడం ఎస్సీ ముదిరాజ్, మాల, మాదిగ సోదరులకు న్యాయం చేసే సాహసోపేత నిర్ణయం. యువత భవిష్యత్‌కు బలమైన పునాది "రాజీవ్ యువ వికాసం" కింద నిరుద్యోగ యువతకు రూ.3లక్షల వరకు రుణ సహాయం అందించడం, పేదరికాన్ని తొలగించి, కొత్త ఉపాధి అవకాశాలు కల్పించేందుకు పథకాలు అమలు చేయడం గొప్ప మార్పు. తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ హామీలు అమలవుతున్నాయి, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే పాలన జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ వెంకటరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మహేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి పరీక్ష సెంటర్లను పరిశీలించిన ఎంఈఓ సత్యనారాయణరెడ్డి

రాయపోల్ మార్చి 20 (ప్రజాజ్యోతి)

నేటి నుంచి ప్రారంభమయ్యే పదో తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంఈఓ సత్యనారాయణరెడ్డి తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ నేటి నుండి ప్రారంభమయ్య పదవ తరగతి పరీక్షలకు రాయపోల్ మండలంలోని అన్ని ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. మండలంలోని పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు 411 మంది ఉండగా రాయపోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సెంటర్లో 207 మంది విద్యార్థులు బేగంపేట్ పరీక్ష సెంటర్లో 204 మంది విద్యార్థులు పరీక్ష రాయడానికి సిద్ధంగా ఉన్నారు వాళ్ళకి కావాల్సిన అన్ని వసతులు ఏర్పాటు చేసినట్లు ఎంఈఓ సత్యనారాయణరెడ్డి తెలిపారు పరీక్ష



కేంద్రాల వద్ద విద్యార్థులకు తాగునీటి సౌకర్యం, వైద్య శిబిరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విద్యార్థులు పరీక్ష కేంద్రం వద్దకు 40 నిమిషాలు ముందే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని చెప్పారు. ఎండాకాలం దృష్టిలో పెట్టుకొని విద్యార్థులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులకు సొంతంగా వాహనాలు ఇవ్వకుండా స్వయంగా పరీక్ష కేంద్రాల వద్ద దించి వెళ్లాలని సూచించారు. ఎంఈఓ సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు మన ధైర్యాన్ని కోల్పోకుండా పరీక్షలు బాగా రాసి అమ్మ నాన్నలకి చదువు చెప్పిన గురువులకి బడికి మంచి పేరు తెస్తారని ఆశిస్తున్నామని ఆయన అన్నారు ఎండాకాలం దృష్టిలో పెట్టుకొని విద్యార్థులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి భయానికి గురికాకుండా విద్యార్థులు పరీక్షలు రాయాలని సూచించారు

# తండ్రి జ్ఞాపకార్థం డప్పులు అందజేత



మొయిదాబాద్ మార్చ్ 20 (ప్రజా జ్యోతి )

ఎస్సీ వర్గీకరణ బిల్లుకు తెలంగాణ అసెంబ్లీ ఆమోదం తెలుపడంతో మొయినాబాద్ మండలంలోని రెడ్డిపల్లి గ్రామంలో అంబేద్కర్, ఎమ్మార్పిఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ శుభసంధ్భాన్ని పురస్కరించుకొని గడ్డం పెద్ద జంగయ్య జ్ఞాపకార్థంగా ఆయన కుమారులు గడ్డం నవీన్, గడ్డం రాజు, పెద్ద మనువడు అజయ్‌లు కలిసి పలువురికి డప్పులు అందజేశారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ మహనీయుల కృషి ఎన్నటికీ మరువలేనిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పి ఎస్ గ్రామ అధ్యక్షుడు గడ్డం సుధాకర్, మామిడి శ్రీనివాస్ రెడ్డి,వడ్ల నరసింహులు, మాజీ ఎంపీటీసి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ వినిత కరుణాకర్ గౌడ్, షాపురం మాణిక్యం, గడ్డం శంకరయ్య, శేరి, సత్య నారాయణ, షాపురం రామచందర్, కావలి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి జిల్లా అధ్యక్షునికి సన్మానం

- శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే కే ఎస్ రత్నం



చేవెళ్ల మార్చి 20(ప్రజా జ్యోతి):

రంగారెడ్డి జిల్లా బిజెపి పార్టీ నూతన అధ్యక్షునిగా ఎన్నికైన పంతంగి రాజభూపాల్ గౌడ్ ను గురువారం చేవెళ్ల బిజెపి మండల అధ్యక్షుడు అనంత్ రెడ్డి ఆధ్వర్యంలో చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కే.ఎస్.రత్నం బిజెపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. నూతన అధ్యక్షునికి శుభాకాంక్షలు తెలిపారు. రానున్న స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని నూతన అధ్యక్షుడు సూచించారు. రాజభూపాల్ గౌడ్ నాయకత్వంలో పార్టీని మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు ప్రభాకర్ రెడ్డి, కుంచం శ్రీనివాస్, డాక్టర్ వైభవ్ రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, చేగురి ప్రవీణ్ రెడ్డి, బీర శ్రీనివాస్ యాదవ్, అశోక్, జై సింహ రెడ్డి, భార్గవ్ రెడ్డి, ప్రకాష్, సాయి, రఘు, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఈటల రాజేంద్ర జన్మదిన వేడుకలు



కుత్బుల్లాపూర్ మార్చ్ 20(ప్రజా జ్యోతి)

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం రావుల శేషగిరి మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బిజెపి నాయకు లు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి, జిల్లా ప్రధాన కార్యదర్శి వర్ధన్ రెడ్డి రచ్చ చక్రధర్ జగదీష్ వీరాచారి ఎస్ శ్రీనివాస్ నరేష్ గౌడ్ సునీల్ పటేల్ బి సత్య మంజునాథ్ తదితర బిజెపి నాయకులు

## నోటిఫికేషన్ రద్దు చేయించి గ్రామాన్ని కాపాడాలి

**కోదండరెడ్డి, మంచిరెడ్డి కిషన్ రెడ్డికి గ్రామస్తుల వినతి**



యాచారం, మార్చి 20 (ప్రజాజ్యోతి):

పారిశ్రామిక పార్కు కోసం తమ భూముల్ని ఇస్తే తమ జీవనోపాధి ఏమి కావాలని మొండి గౌరెల్లి రైతులు, గ్రామస్తులు మొరపెట్టు కున్నారు. గురువారం మొండి గౌరెల్లికి చెందిన రైతులు, గ్రామస్తులు రాష్ట్ర రైతు వ్యవసాయ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డిని, మాజీ ఎమ్మెల్యే మంచి రెడ్డి కిషన్ రెడ్డిని కలిసి వినతి పత్రాలను అంద జేశారు. పారిశ్రామిక పార్కు కోసం తమ గ్రామంలోని పలు సర్వే నెంబర్లలోని 821 ఎకరాల్లో అసైన్డ్, పట్టా భూములు సేకరిం చేందుకు రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసిందని నోటిఫి కేషన్ ను ఉపసంహరించుకోవాలని వారి దృష్టికి తీసుకెళ్లారు. తమ పూర్వీకులు నుంచి భూముల్ని నమ్ముకొని సాగు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నామని ఎట్టి పరిస్థితుల్లోనూ భూ సేకరణకు భూములు ఇవ్వమని వారితో విన్నవించారు. రైతుల జీవనోపాధి దృష్ట్యా ఎలాగైనా నోటిఫికేషన్‌ను రద్దు చేయించి గ్రామంలోని అన్న దాతలకు అండగా నిలవాలని కోరారు. ఈ విషయమై ఇరువురు స్పందించారు. జిల్లా కలెక్టర్, ఆర్డీవోకు ఫోన్ చేసి ఫోన్ ద్వారా రైతుల విషయాల్ని వివరించారు. అనంతరం రైతులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రైతుల ప్రయోజనాలను కాపాడేలా భూసేకరణకు ఇచ్చిన నోటిఫికేషన్ రద్దు చేసేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రైతులు, గ్రామస్తులు మేకల యాదగిరి రెడ్డి, మర్రిపల్లి అంజయ్య యాదవ్, బండి మీద కృష్ణ, తాండ్ర రవీందర్, సంగేమ్ రవి, కుంచరాపు సందీప్ రెడ్డి, ఏడెల్లి యాదయ్య, మాధం జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద ఎత్తున కాంగ్రెస్ సంబరాలు

**సంబరాలలో పాల్గొన్న మాజీ జెడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డి**



కేశంపేట మార్చి 20 (ప్రజా జ్యోతి)

మన తెలంగాణకు షాద్నగర్ నియోజకవర్గానికి మంచి రోజులు వచ్చాయని స్త్రీశిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ రంగారెడ్డి జిల్లా మాజీ చైర్పర్సన్ తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి అన్నారు . కేశంపేట మండల కేంద్రంలోని మెయిన్ కూడలిలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చిత్రపటనికి పూలమాలలు వేసి క్షీరాభిషేకం చేశారు ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డి మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఎస్సీ వర్గీకరణకు అసెంబ్లీలో బిల్లులకు ఆమోదం తెలపడం రాష్ట్రంలో మొదటిసారి చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వా నికి దక్కుతుందని ఆమె కొనియాడారు అదే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమానికి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు గూడ వీరేశం యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హనుమగాల రమేష్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ భాస్కర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పల్లె ఆనంద్ కుమార్ తుమ్మల గోపాల్ బీసా కరుణాకర్ రెడ్డి తైద పర్వతాలు కరుణాకర్ తోపాటు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# నర్సారెడ్డి రైతుల కోసం కలిసి పనిచేద్దాం రండి

- గజ్వేల్‌ని అభివృద్ధి చేసిన ఘనత కేసీఆర్ దే
- పెండింగ్‌లో ఉన్న కాల్వల పనులు పూర్తి చేయాలి
- చెరువు, కుంటలను సాగునీరు వదలాలి
- రుణమాఫీ కానీ రైతులతో కలిసి త్వరలో పాదయాత్ర చేస్తాం
- బిఆర్ఎస్ నేత, ఎఫ్ డిసి మాజీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి



జగదేవపూర్: మార్చి 20 (ప్రజాజ్యోతి)

పది వేల కోట్లతో గజ్వేల్ అభివృద్ధి చేసిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసే నైతిక హక్కు డిసిసి అధ్యక్షుడు నర్సారెడ్డికి లేదని ఎఫ్ డీ సీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి విమర్శించారు. గురువారం జగదేవపూర్ మండల పరిధిలోని మునిగడప గ్రామ సమీపంలోని కొండపోచమ్మ కెనాల్ ను బిఆర్ఎస్ శ్రేణులతో కలిసి ప్రతాప్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న కెనాల్ ను పూర్తిచేసి మునిగడప చెరువు నింపాలని డిమాండ్ చేశారు. కాలువ ద్వారా పెద్ద చెరువు నింపినట్లయితే సుమారు గా 15 గ్రామాలకు ఉపయోగ పడుతుందని తెలిపారు. నర్సారెడ్డి రాజ్ భవన్‌కు పాదయాత్ర చేయడం విడ్డూరంగా ఉందని, రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. ప్రతి పక్షంలో ఉన్నప్పుడు కునుకు తీసిననర్సారెడ్డి నేడు అధికారంలో ఉండి అభివృద్ధి చేయకుండా ప్రజలను మభ్య పెట్టేందుకు పాదయాత్ర చేస్తున్నారని ఆరోపించారు. రాజ్ భవన్ కాకుండా సీఎం ఇంటికి పాదయాత్ర చేయాలని ఎద్దేవా చేశారు. కాల్వల పనులు పూర్తి చేసి చెరువు కుంటలకు సాగునీరు అందించాలని తెలిపారు. కాల్వలు పూర్తి చేయడంలో, సాగునీరు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అయిందని ఆరోపించారు. రైతు రుణమాఫీ కానీ రైతుల కోసం ఇద్దరం కలిసి పనిచేద్దామని, అభివృద్ధి కోరకు కలిసి రావాలని కోరారు. నియోజకవర్గంలో నిరుపయో గంగా ఉన్న ఫంక్షన్ హాల్ పనులను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. నాలుగు కిలో మీటర్ల కాల్వ పనులను ఏళ్లు గడుస్తాయా అంటూ ప్రశ్నించారు. ఇరిగేషన్ అధికారులకు చెప్పిన పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శించారు. మల్లన్న, కొండపోచమ్మ సాగర్ లను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. రైతు రుణమాఫీ కానీ రైతులతోకలిసి జిల్లా కలెక్టరేట్ నుండి సచివాలయం వరకు పాదయాత్ర చేస్తామని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి రాగానే రాష్ట్రంలో కరువు వచ్చిందని, రాష్ట్ర వ్యాప్తంగా లక్ష ఎకరాల్లో వరి పంటలు ఎండయాని ఆవేదన వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో రైతులు సంతోషంగా ఉన్నారని, ప్రస్తుతం కాంగ్రెస్ పాలనలో సంతోషంగా లేరని, మళ్లీ బోర్లు వేసే పరిస్థితి వచ్చిందని ఆరోపించారు. గజ్వేల్ అభివృద్ధికి మంజూరైన 180 కోట్లు నిధులను తీసుకరావాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పీఏసిఎస్ చైర్మన్ ఇంద్రసేనా రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, నాయకులు రంగారెడ్డి, కవిత శ్రీనివాస్ రెడ్డి, యాదవ రెడ్డి, చంద్రశేఖర్, కిరణ్ గౌడ్, బాలకిషన్, బాల్ రెడ్డి, శ్రీశైలం, సుధాకర్ రెడ్డి, మహేందర్, రవి, కనకయ్య, ఐలయ్య, వెంకటచల్మారెడ్డి, సిద్ధులు, నరేష్, వెంకట్ రెడ్డి రైతులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో చరిత్రను తిరగ రాసిన సీఎం రేవంత్ రెడ్డి

- తెలంగాణ రాష్ట్రంలో చిరకాలం నిలిచిపోయే పేరు ఎవరిది అంటే సీఎం రేవంత్ రెడ్డి
- ముఖ్యమంత్రి,మంత్రుల చిత్రపటాలకు పలాభిషేకం
- బిసి రిజర్వేషన్,ఎస్సీ వర్గీకరణ బిల్లు అసెంబ్లీ ఆమోదం పట్ల విజయోత్సవ సంబరాలు



అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) మార్చ్ 20:

అలంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి మండల కేంద్రంలోని ఎర్రవల్లి చౌరస్తా నందు ప్రియతమ నాయకుడు రాహుల్ గాంధీ తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, అలంపూర్ మాజీ శాసన సభ్యుడు ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్. ఎస్.ఏ.సంపత్ కుమార్ చిత్రపటాలకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి పాలాభిషేకం చేయడం జరిగినది. అనంతరం ఎరవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అందెబోయిన్ వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు రాజకీయాల్లో ఉద్యోగ అవకాశాలలో 42% రిజర్వేషన్లు,ఎస్సీ వర్గీకరణ కల్పిస్తూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు మంత్రుల సహకారముతో అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టి ఆమోదం తెలుపడం చరిత్ర నిర్ణయమని వెంకటేష్ యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. గత సార్వత్రిక ఎన్నికల్లో కామారెడ్డి బిసి డిక్లరేషన్ సభలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే దేశవ్యాప్తంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని అలాగే ఎస్సీ వర్గీకరణ చేస్తామని కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ ప్రకటించడం జరిగిందని గుర్తు చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో శాస్త్రీయ పద్ధతిలో సర్వే చేసి ఆ సర్వే ఆధారంగా బీసీలకు రిజర్వేషన్ కల్పించడం జరిగిందని పార్టీలను ఒప్పించి అసెంబ్లీలో బిల్లును పెట్టడంతో ఆమోదంపొందిందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడం సాహసభ్యత నిర్ణయం అని ఈ నిర్ణయంతో దేశంలోని అన్ని రాష్ట్రాలు తెలంగాణ వైపు చూస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వంలో ఒప్పించి బిల్లు ఆమోదం పొందినందుకు బిజెపి ఎంపీలు కృషి చేసి బీసీలపై ఉన్న తమ చిత్తశు ద్ధినినేర్పించుకోవాలన్నారు.బీసీలకు మరియు ఎస్సీలకు రిజర్వేషన్లు కల్పించిన సీఎం రేవంత్ రెడ్డి కి మరియు సహచర మంత్రివర్యులకు అలంపూర్ నియోజకవర్గ ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ నీలి శ్రీను, అలంపూర్ తాలూకా యువజన కాంగ్రెస్ తాలూకా మాజీ అధ్యక్షుడు ఎర్రవల్లి గ్రామ మాజీ సర్పంచ్ జోగుల రవి, పెద్ద లక్ష్మన్న, మధు నాయుడు, మద్దిలేటి, హుస్సేన్, నాగరాజు, ఈదన్న,ఆదాము, సుందర్, కొందేరు వెంకటేష్, కొండపేట నరసింహ,యువరాజు, వెంకటన్న, ప్రభుదాసు, కిరణ్, సీతారాముడు, నరేందర్ నాయుడు, మరియు కాంగ్రెస్ పార్టీ అభిమానులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యాపార రంగంలో అభివృద్ధి చెందాలంటే కృషి పట్టుదల కావాలి

- క్రిష్ణ స్వీట్స్ అండ్ ఫ్యామిలీ ధాబా ప్రారంభోత్సవం
- ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి
- హాజరైన మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్ కౌన్సిలర్ బచ్చలి నరసింహ

నందిగామ, మార్చ్ 20 (ప్రజాజ్యోతి):

వ్యాపార రంగంలో అభివృద్ధి చెందాలంటే కృషి, పట్టుదలతో పాటు వ్యాపారంలోని మెలకువలు నేర్చుకొని వినియోగదారులను సంతృప్తి పరిచే విధంగా వారి మనసు దోచుకునే విధంగా వ్యాపారం నిర్వహిం చాలని ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి అన్నారు. షాద్ పట్టణంలోని పరిగి రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన క్రిష్ణ స్వీట్స్ అండ్ ఫ్యామిలీ ధాబా ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథి గా హాజరైన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, మరియు మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్ కౌన్సిలర్ బచ్చలి నరసింహ. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డిని యాజ మాన్యం సాదరంగా ఆహ్వానించి సన్మానించగా ప్రారంభోత్సవ కార్య క్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అండ్ ఫ్యామిలీ దాబాను ప్రారం



భించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి యజమానులైన యాజ మాన్యం వినోద్ బాటి, సాగర్ బాటి, అనిల్ బాటి శుభాకాంక్షలు తెలియ జేస్తూ వినియోగదారుల మనసు గెలిచే విధంగా, స్వచ్ఛమైన నీతి మిఠాయిలతో, అద్భుతమైన, వసంతన రుచులు కలిగిన వంటకాలను అందించి, వ్యాపార అభివృద్ధి చేసుకొని వ్యాపారంలో మరింత అభివృద్ధి జరిగేలా కృషి చేయాలని యాజమాన్యానికి సూచించారు. ఈ కార్య క్రమంలో అనూప్ మరోటియా, దినేష్ సాగర్, శివా చారి, సుధీర్, మధు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఓటరు జాబితా పకడ్బందీగా రూపొందించేందుకు స్థానిక పార్టీల ప్రతినిధుల సహకారం తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

సంగారెడ్డి, మార్చ్ 20, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-

జిల్లాలో ఓటరు జాబితా పకడ్బందీగా రూపొందించేందుకు స్థానిక పార్టీల ప్రతినిధులు అవసరమైన సహకారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. గురువారం కలెక్టర్ కార్యాలయం లోని మినీ సమావేశ మందిరంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతి నిధులతో ఓటర్ నమోదు, బూత్ లెవెల్ ఏజెంట్ల నియామకాల పై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం ప్రతి మూడు నెలలకు ఒకసారి జనవరి, ఏప్రిల్, జూలై, అక్టోబర్ 1వ తేదీ నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరునికి ఓటు హక్కు కల్పించేందుకు అలాగే బూత్ లెవెల్ ఏజెంట్ల నియామకానికి సహకరించాలని కోరారు. ఓటరు జాబితాను పారదర్శకంగా రూపొంది ంచేందుకు ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఎప్పటికప్పుడు తెలియ జేయాలని, నూతనంగా ఓటరు నమోదు, చిరునామా మార్పులు,



మరణించిన వారి వివరాలను ఫామ్ 6,7,8 ద్వారా అందజేయాలని కోరారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ మాధురి, సంగారెడ్డి తహసిల్దార్ దేవదాస్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ ఆంథోని, ఎన్ పరశురాం నాయక్, బి ఆర్ ఎస్, షేక్ తాహెర్ ఫాష ఐ ఎన్ సి. ఎన్ దేవయ్య,బి ఆర్ఎస్. గుర్రం అజయ్ బిజెపి. మహమ్మద్ ఫైజాల్ ఇర్ఫాన్ ఎ ఐ ఎమ్ ఐ ఎమ్. బి.బంధన గౌడ్ టిడిపి, వివిధ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి డివిజన్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

- పిఏసి చైర్మన్ గాంధీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

శేరిలింగంపల్లి, మార్చ్ 20 (ప్రజాజ్యోతి):

శేరిలింగంపల్లి డివిజన్ లో మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా రూ. 2 కోట్ల 25 లక్షల రూపాయల అంచనా వ్యయంతో డివిజన్ అభివృద్ధిలో భాగంగా శుక్రవారం సీసీ రోడ్ల నిర్మాణం పనులకు శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరేకపూడి గాంధీ సంబంధిత జిహెచ్ఎంసి అధికారుల తో కలిసి శంకుస్థాపన కార్యక్రమం చేపట్టనున్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. ఉదయం 09:00 గంటలకు తారానగర్లో రూ. 34 లక్షల అంచనా వ్యయంతో చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణం పనులకు శంకుస్థాపన ఉదయం 09:20 గంటలకు బాపునగర్లో రూ. 25 లక్షల అంచనా వ్యయంతో చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణం పనులకు శంకుస్థాపన.ఉదయం 09:40 గంటలకు గోపినగర్లో రూ. 28 లక్షల అంచనా వ్యయంతో చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణం పనులకు శంకుస్థాపన.ఉదయం 10:00 గంటలకు నెహ్రూ నగర్లో రూ. 26 లక్షల అంచనా వ్యయంతో చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణం పనులకు శంకుస్థాపన. 5). ఉదయం 10:20 గంటలకు మారుతీ నగర్లో రూ. 48 లక్షల అంచనా వ్యయంతో చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణం పనులకు శంకుస్థాపన.ఉదయం 10:40 గంటలకు సెంట్రల్ పార్క్ ఫేజ్-1లో రూ. 64 లక్షల అంచనా వ్యయంతో చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణం పనులకు శంకుస్థాపన. కావున



శేరిలింగంపల్లి డివిజన్ లోని సీనియర్ నాయకులు, వార్డ్ మెంబర్లు, బస్తీ కమిటీ మెంబర్స్, బూత్ కమిటీ మెంబెర్స్, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు, కాలనీ అసోసియేషన్ అనుబంధ సంఘ ప్రతినిధులు, ఆయా కాలనీవాసులు, శ్రేయోభిలాషులు తదితరులు సకాలంలో విచ్చేసి సీసీ రోడ్ల శంకుస్థాపన కార్యక్రమములను విజయవంతం చేయగలరని మనవి.

## రాజభూపాల్ గౌడ్‌కు శుభాకాంక్షలు తెలిపిన చేవెళ్ల బిజెపి నాయకులు



చేవెళ్ల మార్చి 20(ప్రజా జ్యోతి):

బిజెపి పార్టీ ఇటీవలే జిల్లాలకు నూతన అధ్యక్షులను నియమించింది. అందులో భాగంగా రంగారెడ్డి జిల్లా నూతన అధ్యక్షునిగా ఎన్నికైన పంతంగి రాజభూపాల్ గౌడ్ ను గురువారం ఆయన నివాసంలో తెలంగాణ రాష్ట్ర బిఎస్ఎన్ఎల్ బోర్డు మెంబర్ సామ మాణిక్య రెడ్డి ఆధ్వర్యంలో చేవెళ్ల బిజెపి నాయకులు కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు ఆంజనేయులు గౌడ్, అద్దేల్ల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి వెంకట్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ శర్వలింగం, మండల నాయకులు శ్రీశైలం పాల్గొన్నారు.

## విద్యే జీవితానికి రక్ష రవీందర్ యాదవ్

- భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ వెల్లడి



శేరిలింగంపల్లి, మార్చ్ 20 (ప్రజాజ్యోతి):

బంగారు భవిష్యత్ ను నిర్ణయించేది చదువేనని భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ వెల్లడించారు. కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి ఉన్నత స్థానాల్లో నిలువాలని విద్యార్థులకు సూచించారు. గురువారం మియాపూర్ లోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్ లు, పెన్నులను బహుమతికి అందజేశారు. పరీక్షల సమయం కావడంతో ఎవరూ ఆందోళన చెందకుండా, నిబద్ధతతో చదివితే మంచి మార్కులను సాధించడం సులువు అని స్టూడెంట్స్ కు సూచించారు.చదువుకు కుల, మతాలతో సంబంధం లేదని, ఉన్నత స్థానాల్లో నిలిచేందుకు ఉపయోగపడేది కేవలం చదువేనని వెల్లడించారు. చదువుల్లో రాణించి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయు లకు, స్కూల్ కి మంచి పేరును తీసుకురావాలన్నారు.చదువును బట్టి సమాజంలో గౌరవాలు దక్కుతాయన్నారు. ఎంత ఎత్తుకు ఎదగాల న్నా దానికి చదువు ఒక్కటే మార్గమన్నారు. పాఠాలు చెప్పిన ఉపాధ్యా యులకు, చదివిన స్కూల్‌కు మంచి పేరును తీసుకు వచ్చేలా, భవిష్యత్‌కి ఇప్పటి నుంచే బాటలు వేసుకుంటూ ముందుకు వెళ్లాలని రవీందర్ యాదవ్ విద్యార్థులకు సూచనలు చేశారు. పరీక్షల సమయం కాబట్టి విద్యార్థులు క్రమపద్ధతిలో చదివి మంచి మార్కులు సాధించాలని ఆయన అన్నారు.

## ఘనంగా ఈటల రాజేందర్ జన్మదిన వేడుకలు

కూకట్ పల్లి, మార్చి 20 (ప్రజా జ్యోతి) :

మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ జన్మదిన వేడుకలు షామీర్పేట్ లోని ఆయన నివాసంలో ఘనంగా జరిగాయి. ఈ జన్మ దిన వేడుకలకు కూకట్‌పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ రాజేందర్‌ని కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ పుట్టినరోజు వేడుకలలో కూకట్‌పల్లి జనసేన పార్టీ నాయకులు ఎన్.నాగేంద్ర, కొల్లా. శంకర్, వేముల. మహేష్, కలిగినీడి. ప్రసాద్, అడబాల. షణ్ముఖ, సురేంద్రనాథ్, సిద్ధినేని శివ, బి.ఎన్.మల్లికార్జున, పులగం.సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలి

**- ఎంపీడీవో నరేందర్ రెడ్డి**

**-మార్కెటింగ్ విధానాలకు నగదు బహుమతుల అందజేత**



యాచారం, మార్చి 20 (ప్రజాజ్యోతి):

స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలు తమ వ్యాపారంలో మరింతగా రాణించాలని ఎంపీడీవో నరేందర్ రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా వేడుకల్ని పురస్కరించుకొని గురువారం మేడిపల్లి రైతు వేదిక వద్ద అమెజాన్, ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంకల్ప ప్రాజెక్టు మహిళా అభ్యర్థులకు జీవనోపాదుల్లో నైపుణ్యం కలిగిన మహిళలుగా రాణించేందుకు శిక్షణను ఇచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీవో నరేందర్ రెడ్డి, అమెజాన్ రీజినల్ మేనేజర్ లత ఇతరులు మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు స్వయం ఉపాధి ద్వారా వ్యాపార రంగంలో రాణించేలా ముందుండాలన్నారు. మేడిపల్లి నానక్ నగర్ గ్రామాల పరిధిలోని ఔత్సాహిక మహిళలందరికీ వారి వ్యాపార ఆలోచనలకు మార్కెటింగ్ విధానాలకు అనుగుణంగా అమెజాన్ కంపెనీ ఆధ్వర్యంలో మహిళలకు నగదు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఏపిఎం సాంబశివుడు, పిఎసిఎస్ డైరెక్టర్ స్వరూప, ప్రాజెక్ట్ లీడ్ మల్లేష్, ఫీల్డ్ కోఆర్డినేటర్ లక్ష్మయ్య, అమెజాన్ వాలంటీర్స్, మేడిపల్లి నానక్ నగర్ గ్రామాల మహిళలు పాల్గొన్నారు.

## పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్లో అక్రమాలను ఖండిస్తున్నాం

**- తెలంగాణ పబ్లిక్ సెక్టార్ ఫెడరేషన్ సెక్రటరీ జనరల్ జీటి.జీవన్**

హైదరాబాద్, మార్చి 20 (ప్రజా జ్యోతి) :



తెలంగాణ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్లో జరుగుతున్న అక్రమాలను తీవ్రంగా ఖండిస్తున్నామని 89 సంస్థలకు సంస్థలకు సంబందించిన తెలంగాణ పబ్లిక్ సెక్టార్ ఫెడరేషన్ సెక్రటరీ జనరల్ జీటి.జీవన్ అన్నారు. ఈ మేరకు బుధవారం ఫెడరేషన్ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ లో ఫైనాన్స్ అడ్వైజర్ గా ఔట్సోర్సింగ్ విభాగంలో పనిచేస్తున్న ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఆర్.సీ. కుమార్‌ను తక్షణమే విధుల్లోంచి తొలగించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో మహా ధర్నాకు పిలుపునిస్తామని హెచ్చరించారు. అతని స్థానం లో కార్పొరేషన్‌కు సంబంధించిన రెగ్యులర్ ఎంప్లాయికి ప్రమోషన్ ఇవ్వా లని విజ్ఞప్తి చేశారు. ఆర్.సీ.కుమార్ తెలంగాణ పోలీస్ హెూసింగ్ కార్పొరేషన్ ఉద్యోగుల పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఇందులో భాగంగానే ఇటీవల హెడ్ ఆఫీస్ లో పని చేసే ఒక మహిళ ఉద్యోగిని బదిలీ చేశాడని అన్నారు. అతని బేసిక్ పేమెంట్ కంటే ఎక్కువగా రూ.2.50 లక్షల జీతం తీసుకుంటున్నాడని ఆరోపించారు. రెగ్యులర్ ఎంప్లాయిస్‌కు రావలసిన బకాయిలను రాకుండా చేస్తూ వేధిం పులకు గురి చేస్తున్నాడని ఆరోపించారు. అతనికి సంబంధించిన వారికి మాత్రమే పెద్దపీట వేస్తూ మిగతా వారికి అన్యాయం చేస్తున్నాడని అన్నారు. సుప్రసన్నకు అక్రమ డిపిసి అప్రూవల్ చేయించి ప్రమోషన్లు కల్పించారని ఆరోపించారు. ఈ విషయంపై గవర్నర్, డిప్యూటీ సీఎం, రాష్ట్ర డీజీపీ, హెూం సెక్రటరీ, సీఎస్ లను కలసి వినతి పత్రాలు అందజేయనున్నట్లు తెలిపారు. ఆంధ్రావాళ్లకు అక్రమంగా ఔట్సోర్సింగ్ కింద అపాయింట్మెంట్ ఇస్తున్నాడని ఆరోపించారు. ఉద్యోగుల డిఏ ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నాడని,అడుగుతే దౌర్జన్యంగా ప్రవర్తిస్తు న్నాడని అన్నారు. ప్రభుత్వం ఇతనిపై ప్రభుత్వం వెంటనే క్రిమినల్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు సమగ్ర చర్యలు చేపట్టాలి

**- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు**

సంగారెడ్డి , మార్చ్ 20, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-



జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు సమగ్ర చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం ఐసీసీ సమావేశ మందిరంలో నిర్వహించిన రోడ్డు భద్రతా జిల్లా కమిటీ సమావేశంలో జిల్లా ,వివిధ శాఖల అధికారులతో కలసి పాల్గొని రోడ్డు భద్రతా చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రమాదాలకు ఆస్కారం లేకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. టూ వీలర్ వాహనదారులు హెల్మెట్ ధరించేవిధంగా చర్యలు చేపట్టాలని ఆర్ టి ఓ ,పోలీస్ అధికారులను ఆదేశించారు. ఆకస్మికవాహన తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు . ప్రమాదాలు అధికంగా జరుగుతున్న ప్రాంతాలను బ్లాక్ స్పాట్లుగా గుర్తించి, ప్రమాదాలకు కారణమవుతున్న అంశాలను గుర్తించాలన్నారు. కొత్త బ్లాక్ స్పాట్లను గుర్తించి, వాటిపై తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ట్రాఫిక్ పోలీసులు ఈ బ్లాక్ స్పాట్ల జాబితాను అందించాలని అన్నారు. నేషనల్ హైవేల కిరువేపులా చెత్త వేసేవారి పై చర్యలుతీసుకోవాలని అన్నారు. హైవేల పక్కన ఉన్న మద్యం దుకాణాలు, ప్రమాదాలకు ఆస్కారం ఉన్న ప్రాంతాలను ఎక్సైజ్ అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణ కోసం ఆర్ అండ్ బీ శాఖ నుండి అసిస్టెంట్ ఇంజినీర్ పోలీసు శాఖ నుండి ఒక అధికారి కలసి ఒక సమన్వయ బృందంగా పనిచేయాలన్నారు. ప్రధాన జాతీయ రహదారి జిల్లాలో ఉన్నందున నిర్మాణంలో ఏవైనా లోపాలు ఉన్న సరిచేయాలని, ప్రమాదాల ప్రాంతాలలో వెంటనే అందుబాటులో ఉండేలా అంబులెన్సులు, పెట్రోలింగ్ వాహనాలు, జేసీబీ, క్రేన్లు ఉండాలని సూచించారు. స్పీడ్ గన్ తనిఖీలు క్రమం తప్పకుండా రొటీన్ పద్ధతిలో కాకుండా ఎప్పటికప్పుడు మారుస్తూ ఉండాలని అన్నారు. ముఖ్యంగా ప్రమాదాలకు ఆస్కారం ఉన్న మూలమలుపులు, కల్వర్టులు, ఎత్తుపల్లాలు, నిర్మాణ లోపాలను పరిష్కరించే దిశగా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ప్రమాద ప్రాంతాలలో వాహనదారులను అప్రమత్తం చేసేలా సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. రవాణా శాఖ అధికారులు వాహనాల లోడ్ ఫిట్‌నెస్‌ను పర్యవేక్షించాలని సూచించారు. ఆర్టీసీ డ్రైవర్లు, ప్రైవేట్ వాహనాల ఆపరేటర్లు రోడ్డు భద్రతా నిబంధనలను కచ్చితంగా పాటించేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. పోలీస్, ఆర్ - బీ, రోడ్ ట్రాన్స్‌పోర్ట్, ఆర్టీసీ, పంచాయతీ రాజ్, జాతీయ రహదారుల వంటి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రమాదాల నివారణకు కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఎస్పీ పరితోష్ పంకజ్, అదనపు కల్లెక్టర్ మాధురి, అదనపు ఎస్పీ సంజీవరావు, జిల్లా వైద్యాధికారిణి గాయత్రీ దేవి, జిల్లా రవాణా అధికారిని అనిత, ఆర్డీఓలు , ఆర్ - బి అధికారులు , పోలీస్, రవాణా, పంచాయతీ రాజ్, జాతీయ రహదారుల సంస్థ, ఆర్టీసీ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ,మునిసిపల్ అధికారులు , తదితరులు, పాల్గొన్నారు.

## విద్యార్థుల దృష్టి లోప సమస్యలకు మెరుగైన చికిత్స జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు






**- ఆర్ బి ఎస్ కే ద్వారా పాఠశాల విద్యార్థులకు కళ్లద్దాలు పంపిణీ**

**- జిల్లాలో 4396 మంది దృష్టిలోపం గల విద్యార్థుల గుర్తింపు**

**- 3426 మందికి మొదటి విడతలో నాణ్యమైన కంటి అద్దాల పంపిణీ**


**- త్వరలో మిగిలిన 970 మందికి కండ్ల అద్దాలు**

సంగారెడ్డి , మార్చ్ 20, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-

విద్యార్థులలో కంటి చూపు లోపాలని ముందుగా గుర్తించి మెరుగైన చికిత్సలు అందేలా ప్రభుత్వం ఉచిత కంటి పరీక్షలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. గురువారం సంగారెడ్డి శాంతినగర్ లోని మహాత్మ జ్యోతిబా పూలే రెసిడెన్షియల్ గురుకుల బాలికల పాఠశాలలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఆర్ బి ఎస్ కె కార్యక్రమం కింద దృష్టి లోపం ఉన్న పిల్లలకు కళ్లద్దాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కళ్లద్దాల పంపిణీ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు నిర్ణీత లక్ష్యం నిర్దేశించుకుని చదవాలని అన్నారు. విద్యార్థులు మొబైల్, టాబ్, కంప్యూటర్, టివి వంటి ఎలక్ట్రానిక్ ఐటమ్స్‌పై ఎక్కువ సమయం కేటాయించడంతో విద్యార్థులలో కంటి సమస్యలు ఎక్కువ అవుతున్నాయని వాటి నివారణకు జిల్లాలో సంవత్సరం 2024లో రెసిడెన్షియల్ హాస్టల్స్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కంటి పరీక్షల నిర్వహించడం జరిగిందన్నారు. జిల్లాలో 9 టీం ల ద్వారా విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలో చదువుతున్న పిల్లలను కంటి పరీక్షలు చేపట్టి దృష్టి లోపాన్ని గుర్తించి నాణ్యమైన కంటి అద్దాలను అందిస్తున్నామని పిల్లలు చదువుపై ఎక్కువ దృష్టి సారించి తమ లక్ష్యాన్ని చేరుకోవాలని ఆకాంక్షించారు. జిల్లాలో అన్ని పాఠశాల లో దృష్టిలోపం ఉన్న 4792 మంది విద్యార్థులు మొదటి దశ స్క్రీనింగ్ తర్వాత దృష్టిలోపం ఉన్నట్లు అధికారులు గుర్తించినట్లు తెలిపారు. వీరిని కంటి వైద్యులు పరిశీలించగా వీరిలో 4396 విద్యార్థులకు కంటి అద్దాల అవసరమవుతాయని నిర్ణయించినట్లు తెలిపారు. కంటి అద్దాల అవసరం వున్న వారందరికీ ఈ రోజు అన్ని పాఠశాలల్లో 4396 మంది విద్యార్థులకు కండ్ల అద్దాలుపంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. త్వరలో మిగిలిన విద్యార్థులకు కూడా కండ్లద్దాలు పంపిణీ చేయునట్లు తెలిపారు. ఈ కార్యక్రమం త్వరలో అంగన్వాడీ కేంద్రాల్లో కూడా ప్రారంభించడం జరుగుతుందన్నారు. దృష్టిలోపం సమస్యను ముందుగానే గుర్తించి సరైన సమయంలో చికిత్స తీసుకుంటే చాలావరకు సమస్య మెరుగు పడుతుందన్నారు. పరీక్షల సమయం దగ్గర పడుతున్నందున విద్యార్థులు చదువుపై దృష్టి సాధించి మంచి మార్కులతో ఉత్తర్వులు కావాలని ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారిని గాయత్రి దేవి, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి జగదీష్, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఎన్నికల సమయంలో అర్హులైన ప్రతి ఒక్కరికి డబల్ బెడ్ రూమ్ కట్టిస్తానని చెప్పింది మీరు కాదా

- నియోజకవర్గ ప్రజలకు 100 పడకల ఆసుపత్రి కట్టిస్తానన్ని మోసం చేసింది మీరు కాదా
- మోసపూరితమైన వాగ్దానాలతో గెలిచి అమాయక ప్రజలను మోసం చేసింది చాలదా
- కూకట్ పల్లి కాంగ్రెస్ ఏ బ్లాకు ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి సూటి ప్రశ్న




బాలానగర్, మార్చి 20 (ప్రజా జ్యోతి) :

ఎన్నికల సమయంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టిస్తానని చెప్పి మోసం చేసింది మీరు కాదా వంద పడకల ఆసుపత్రి కట్టిస్తానని చెప్పి మోసం చేసింది మీరు కాదా ప్రభుత్వ జూనియర్ కాలేజీ నిర్మిస్తానని చెప్పి నమ్మించి మోసం చేసింది నీవు కాదా మూతబడిన ఐడిపిఎల్ ఫ్యాక్టరీలోకి దౌర్జన్యంగా వెళ్లి గుడిసెలు వేసుకుందామని చెప్పి నమ్మించి మోసం చేసింది మీరు కాదా అమాయక ప్రజలు నీవు చెప్పిన మోసపూరితమైన మాటలు నమ్మి, ఓట్లేసి నిన్ను గెలిపించారు, ఇప్పుడు మోసపోయారు. నీ మాటలు నమ్మే కదా ఓట్లు వేసి మిమ్మల్ని బలంగా గెలిపించారు. ఇప్పుడు వీళ్లందరి పరిస్థితి ఏంది.. వీళ్ళందర్నీ నువ్వు మోసగించినట్లే కదా...! ఇన్ని మోసాలకు పాల్పడిన నిన్ను మోసగాడు మాధవరం కృష్ణారావు అని ఎందుకు పిలవరాదు అంటూ కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పై తీవ్రంగా ఆగ్రహించారు. గురువారం బాలానగర్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన నీవు పట్టుమని ఒక గంట సేపు నీ కార్యాలయంలో కూర్చున్నావా అటు పేద ప్రజలు నివసించే మురికివాడల ప్రాంతాల్లోకి వెళ్లి పట్టమని ఒక గంట పాటు వారి సమస్యలు తెలుసుకున్నావా అని ఎద్దేవా చేశారు. గత కొన్ని ఏళ్ల క్రితం మాజీ కౌన్సిలర్ గా ఉన్నప్పుడు నీ ఆర్థిక స్థితిగతుల స్థాయి ఏమిటి ప్రస్తుతం ఇప్పుడు మూడోసారి ఎమ్మెల్యేగా గెలిచిన నీ ఆర్థిక స్థితిగతుల స్థాయి ఏమిటో..! ఇన్కమ్ టాక్స్ డిపార్ట్మెంట్ అధికారులకు, ఈడి అధికారులకు మాత్రమే తెలుసునని అన్నారు. కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ బాలానగర్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్థానిక కార్యకర్తలు, నియోజకవర్గం కార్యకర్తలకు నిత్యం అందుబాటులో ఉంటూ, ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ప్రజలు ఎవరొచ్చినా వారందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ, ఆదరిస్తూ ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటున్నారని అన్నారు. ప్రతిరోజు ఉదయం ఒక అర్ధగంట ఉంటే చాలు, ఆ తర్వాత నువ్వు ఎక్కడ వెళ్తావో, ఏం చేస్తావో ఎవరికీ తెలియదు, కేవలం నీకు, నీ అనుచరులకు మాత్రమే తెలుసు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ అధ్యక్షుడు నాగిరెడ్డి, కూకట్ పల్లి మున్సిపల్ మాజీ కౌన్సిలర్ మల్లిగారి లక్ష్మయ్య, కూకట్ పల్లి నియోజకవర్గం ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ మధుమోహన్, గజానంద్, జెల్లా శివా, తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ పండుగను ముస్లిం సోదరులు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి

- మాజీమంత్రి సర్వే సత్యనారాయణ



కూకట్ పల్లి, మార్చి 20 (ప్రజా జ్యోతి) :

ముస్లిం సోదరులు రంజాన్ పండుగను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ అన్నారు. పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం బాలాజీ నగర్ డివిజన్ లో గురువారం మొయిజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ, పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ ఎమ్మెల్యే, ఎక్స్ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, కూకట్ పల్లి ఏసిపి శ్రీనివాసరావు, కూకట్ పల్లి నియోజకవర్గం మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, కంటెస్టెడ్ ఎమ్మెల్యే బి సంజీవరావు, సాదు ప్రతాపరెడ్డి, కర్మపెంటన్న, జున్ను భాష, అక్బర్, నజీర్, రహేమ్మన్, కొమ్ము బాబు, రాజా ముదిరాజ్, కృష్ణారెడ్డి, గిరి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# అన్ని రంగాల్లో మహిళలు ఆర్థికంగా ఎదగాలి పాపిరెడ్డి నగర్ బస్తి అధ్యక్షుడు చంద్ర రెడ్డి హితవు



కూకట్ పల్లి, మార్చి 20 (ప్రజా జ్యోతి) :

మహిళలు అన్ని రంగాల్లో ఎదుగుతూ ఆర్థికంగా స్థిరపడాలని కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ బస్తి అధ్యక్షుడు ఊట్ల చంద్ర రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా గురువారం మహిళా గ్రూప్ సభ్యుల సమక్షంలో శ్రీశ్రీశ్రీ వీరాంజనేయ శివాలయం ఆవరణలోని కమిటీ హాల్లో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మహిళలను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మహిళలు కేకులు కట్ చేసి మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు . కార్యక్రమంలో ప్రాజెక్టు ఆఫీసర్ ఎల్. ఇంద్రసేనా, సిఓ సుజాత టి.ఎల్.ఎఫ్ అధ్యక్షురాలు మంజుల, పద్మావతి, పాపిరెడ్డి నగర్ ఎస్.ఎల్. ఎఫ్ అధ్యక్షురాలు వి. శోభరాణి, కార్యదర్శి వెంకటలక్ష్మీ, కోశాధికారి సౌజన్య పాపిరెడ్డి నగర్ ప్రధాన కార్యదర్శి భగవంత రెడ్డి, నాయకులు శ్రీధర్ రెడ్డి, ఆర్పీ రాణి, కవిత, ఎల్లకొండ శ్వేత గుప్తతో పాటుగా మహిళా గ్రూప్ లీడర్లు, సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సంగెం గ్రామంలో వృద్ధురాలు అదృశ్యం



కేశంపేట మార్చి 20 (ప్రజా జ్యోతి)

పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి కేశంపేట మండల పరిధిలోని సంగెం గ్రామానికి చెందిన బ్యాగరి బచ్చమ్మ 65 సంవత్సరాలు గత కొన్ని సంవత్సరాలుగా మూర్చ రోగంతో బాధపడుతూ ఉండేదని అదేవిధంగా అప్పుడప్పుడు మతి స్థిమితం తప్పు తుందని ఆమె కుమారుడు బ్యాగరి శేఖర్ తెలిపారు అయితే బ్యాగరి బచ్చమ్మ 17 తారీకు మూడో నెల 2025 రోజున ఉదయం 9:30గంటల ప్రాంతంలో ఇంట్లో వారికి చెప్పకుండా వెళ్లిపోయింది అని తెలిపారు సాయంత్రం అయినా ఇంటికి తిరిగి రాకపోవడంతో చుట్టుప్రక్కల వాళ్లను వారి బంధువులను అడిగి తెలుసుకున్నారు అయినా ఆచూకీ తెలియ రాకపోవడంతో గురు వారం కేశంపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు సీఐ నరహరి తెలిపారు ఆమె కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# కాంగ్రెస్ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ ఆశయం ప్రకారం ఎన్నో దశాబ్దాల ఎస్సీ వర్గీకరణ ఆకాంక్షను నెరవేర్చిన మన ప్రియతమ



కుత్బుల్లాపూర్ మార్చ్ 20(ప్రజా జ్యోతి )

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చిత్రపటానికి దుండిగల్ మున్సిపాలిటీ ఎస్సీ సెల్ అధ్యక్షులు చింత కింది సురేశ్ అధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించి కృతజ్ఞతలు తెలియ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ బొంగునూరి ప్రభాకర్ రెడ్డి గారు,మాజీ కౌన్సిలర్ రాము గౌడ్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు కర్రోల్ల సదానందం, దుండిగల్ మున్సిపాలిటీ ఓబిసి సెల్ అధ్యక్షులు కుమార్ యాదవ్, అర్కల విజయ్ గౌడ్, పరశురాంగౌడ్, రాహుల్, ధర్మారెడ్డి, చెవిటి శ్రీనివాస్ మరియు దుండిగల్ మున్సిపాలిటీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# కోలన్ హన్మంత్ రెడ్డి కుమారుడు కోలన్ వెంకట్ రామ్ రెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించిన సీఎం రేవంత్ రెడ్డి



కుత్బుల్లాపూర్ మార్చ్ 20(ప్రజా జ్యోతి)

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి కుమారుడు కోలన్ వెంకట్ రామ్ రెడ్డి వివాహ విందులో తెలంగాణ ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## ఇఫ్తార్ విందులు మతసామరస్యానికి ప్రతీక : బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటీఆర్



కుత్బుల్లాపూర్ మార్చ్ 20(ప్రజా జ్యోతి)

129 – సూరారం డివిజన్ షాపూర్ నగర్ ప్రధాన రహదారిలోని ఎం.జె గార్డెన్స్ నందు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ఆధ్వర్యంలో నిర్వహించిన “దావత్ – ఇ – ఇఫ్తార్” కార్యక్రమానికి మాజీ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్సీ మరియు బిఆర్ఎస్ పార్టీ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు శంభీపూర్ రాజు ముఖ్య అతిథిగా హాజరై ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ ఇఫ్తార్ విందులు మతసామరస్యానికి ప్రతీక అని అన్నారు. మతాల కతీతంగా ఇతరులు ఇఫ్తార్ విందులో పాల్గొనడం సోదరభావాన్ని పెంచి లౌకిక విలువలను కాపాడుతాయి. ముస్లిం సోదరులు నెల రోజుల పాటు అత్యంత కఠిన నియమాలతో ఆ అల్లాను ప్రార్థిస్తారని, అల్లా దయతో ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలన్నారు. అనంతరం ముస్లిం సోదరులకు ఖర్జూర తినిపిస్తూ ఉపవాసాన్ని విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో పలు డివిజన్ల కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నియోజకవర్గ నాయకులు, మతపెద్దలు, మైనార్టీ నాయకులు, మైనారిటీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన ఓబీసీ డిపార్ట్మెంట్

– అసెంబ్లీలో బీసీ బిల్లు ప్రవేశపెట్టినందుకు ఘన సన్మానం



హైదరాబాద్, మార్చి 20 (ప్రజా జ్యోతి) :

అసెంబ్లీలో బీసీ బిల్లు ప్రవేశపెట్టిన తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌కి ఓబీసీ డిపార్ట్మెంట్ తరఫున ఓబీసీ సెల్ రాష్ట్ర కో–ఆర్డినేటర్ దేశ బోయిన రవికుమార్, బీసీ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్, ఆయిల్ సీడ్స్ ఆపరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, టిపిసిసి ఓబిసి సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొంటి విక్రమ్ యాదవ్ మంత్రిని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు.

## అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన అనే మూడు అంశాలు మా నినాదం

– ప్రజా ప్రభుత్వం బడ్జెట్ లో పేదల సంక్షేమానికి పెద్దపీట

– టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం




కూకట్ పల్లి, మార్చి 20 (ప్రజా జ్యోతి) :

ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో 2025 – 2026 ప్రజారంజక బడ్జెట్ ప్రవేశపెట్టిన ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కని, సహచర మంత్రివర్గ మండలిని అభినందిస్తూ గాంధీ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టీపీసీసీ అధికార ప్రతినిధులు డా. సత్యం శ్రీరంగం, రవళి రెడ్డి పాల్గొన్నారు. అసెంబ్లీ లో ప్రవేశ పెట్టిన వార్షిక బడ్జెట్ రూ.3,04,965 కోట్లతో రాష్టాభివృద్ధి, పేదల సంక్షేమాన్ని సమన్వయం చేసుకుని రూపొందించిన బడ్జెట్ గా ఉన్నదని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకంకు రూ.1,143 కోట్లు కేటాయించగా, గ్యాస్ సిలీండర్ రాయితీకి రూ.723 కోట్లు కేటాయించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంకు రూ.600 కోట్లు, విద్యుత్ రాయితీకి రూ. 11,500 కోట్లు, రాజీవ్ యువ వికాసం పథకంకు రూ. 6వేల కోట్లును బడ్జెట్లో కేటాయింపులు చేశారన్నారు. రూ.2 లక్షలలోపు రైతురుణాలు మాఫీ చేశామని, 25.35 లక్షల మంది రైతులకు 20,616 కోట్లు మాఫీ జరిగిందన్నారు. వ్యవసాయ చరిత్రలో తెలంగాణ ప్రజా ప్రభుత్వం గొప్ప మైలు రాయిగా నిలిచిందన్నారు. విద్య, వైద్యం సంక్షేమానికి అధిక నిధులు కేటాయించి ప్రజా సంక్షేమానికి, అభివృద్ధికి మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని అన్నారు. ఎస్సీ సంక్షేమం కోసం రూ.40,232 కోట్లు, ఎస్టీ సంక్షేమం కోసం రూ.17,169 కోట్లు, బీసీ సంక్షేమం కోసం రూ.11,405కోట్లు, మైనారిటీ సంక్షేమం కోసం రూ.3,591 కోట్లు దాదాపు 72,397 కోట్లు కేటయించడం హర్షణీయమన్నారు. విద్య, వైద్యం, ఆరోగ్యం, పశు సంవర్ధక ప్రాముఖ్యత కల్పించారన్నారు. సబ్బండ వర్గాలకు అండగా ప్రజాప్రభుత్వం ఉంటుందని మరోసారి రుజువు అయ్యిందని అన్నారు. మహిళా, శిశు సంక్షేమం కోసం రూ.2,862 కోట్లు కేటాయించడం జరిగిందని, పేదల దీర్ఘకాలిక, శాశ్వత ప్రయోజనాలు లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్దపీట వేసినట్టు అన్నారు. గత ప్రభుత్వం మహిళా సంక్షేమానికి వివక్ష చూపితే ఈ ప్రజా ప్రభుత్వం మహిళా సంక్షేమానికి, వారి ఆర్థికాభివృద్ధి కోసం అధిక నిధులు కేటాయించడం సంతోషదాయకం అన్నారు. కేటీఆర్, హరీష్ అవాకులు చెవాకులు ప్రజలు గమనిస్తున్నారన్నారు అని అన్నారు. గవర్నర్ ప్రసంగం కాంగ్రెస్ పార్టీ ప్రసంగం అన్నారు. గవర్నర్ ప్రసంగం ఏ పార్టీ ఉంటే ఆ పార్టీ లైన్ లోనే మాట్లాడతారు. పది సంవత్సరాలు అధికారంలో ఉండి మీరు మంత్రిగాఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ పలుకులే గవర్నర్ పలుకుతారాని చిన్న విచక్షణ జ్ఞానం లేకుండా పోయిందన్నారు. మీరు చేసిన దరిద్రపు పాలనలో చేసిన అప్పులకే 15 నెలల్లోనే 90వేల కోట్లు పోయిందన్నారు. మీ హయాంలో ఏ వర్గంకు న్యాయం చేసారు, అన్ని వర్గాలను మోసం చేసారని అన్నారు, అనేక పాఠశాలలు మూసి వేశారు, విద్యార్థులను మోసం చేసారు, విద్య రంగాన్ని భ్రష్టు పట్టించారు. ప్రజా ప్రభుత్వంలో 58 ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ కోసం 11 వేల కోట్లతో ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. నిరుద్యోగులకు నిరుద్యోగం భృతి, ఒక్క ఉద్యోగం ఇవ్వకుండా ఐదు సంవత్సరాలు నట్టేటా ముంచారు. నిరుద్యోగులు ఇప్పుడు ప్రజాప్రభుత్వంలో పండుగ చేసుకుంటున్నారని, దాదాపు 70 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని అన్నారు. నిరుద్యోగులు న్యాయం చేకూర్చే విధంగా ప్రతి నోటిఫికేషన్‌ను పకడ్బందీగా, ప్రణళికబద్దంగా ఉద్యోగాలు కల్పిస్తున్నాము అన్నారు. ఈ బడ్జెట్‌లో ఎన్నికల సమయం లో ఇచ్చిన హామీలైన ఆరుగ్యారంటీలకు పెద్దపీట వేశారన్నారు. అబద్ధపు విమర్శలను తిప్పి కొడుతూ వాస్తవాలను ప్రజలకు తెలియ జేయడం మా బాధ్యత. అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన అనే మూడు అంశాలు మా నినాదం అని అన్నారు. తెలంగాణ రైజింగ్ 2050 అనే ప్రణాళికతో సీఎం పాలనను ముందుకు నడిపిస్తున్నారు. నేడు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పరిణామం 200 బిలియన్ డాలర్లు. రాబోయే ఐదేళ్లలో ఐదు రెట్లు అభివృద్ధి చేసి 1000 బిలియన్ డాలర్లు ఉండేలా కార్యా చరణ ఉంటుందన్నారు.

## కుప్పానగర్‌లో కొనసాగుతున్న రేణుక ఎల్లమ్మ జాతర ఉత్సవాలు

– ఘనంగా ఎడ్లబండ్ల ఊరేగింపు



జహీరాబాద్ మార్చి 20 ( ప్రజా జ్యోతి న్యూస్ )

ఝరాసంగం మండలంలోని కుప్పానగర్ గ్రామ దేవతగా కొలువుదీరిన శ్రీ రేణుక ఎల్లమ్మ జాతర ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామస్తులు తెలిపారు. గురువారం అమ్మవారికి అభిషేకము, కుంకుమార్చన, సాయంత్రం ఎడ్లబండ్ల ఊరేగింపు, రాత్రికి ఎల్లమ్మ జీవిత చరిత్ర 2వ రోజు నాటకాని ప్రదర్శిస్తున్నట్లు పేర్కొన్నారు. నాటకాన్ని మూడు విభాగాలుగా విభజించామని మొదటి భాగము మంగళ వారం నిర్వహించగా, రెండవ భాగము గురువారం, నిత్య పూజలతో పాటు ఎడ్ల బండ్ల ఊరేగింపు, ఎల్లమ్మ జీవిత చరిత్ర నాటకము నిర్వహించారు. మూడవ భాగము శనివారము ప్రదర్శిస్తున్నట్లు వివరించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## 10వ తరగతి విద్యార్థులకు అల్ ది బెస్ట్ యువ నాయకులు మొహమ్మద్ అజామ్ అలీ



జహీరాబాద్, మార్చ్ 20( ప్రజా జ్యోతి న్యూస్ )

గురువారం నుండి రాష్ట్రంలో 10వ తరగతి పరీక్షలు మొదలు కావడం జరుగుతుంది. పరీక్షల సమయంలో విద్యార్థుల కృషి మరియు అంకితభావం వారి మార్గాన్ని ప్రకాశవంతం చేస్తాయి మిమ్మల్ని మీరు నమ్మకోండి మీరు గొప్పతనాన్ని సాధిస్తారు. మీరు ప్రతి పేపర్‌ను ఎదుర్కొనేటపుడు మీ మనస్సు స్పష్టంగా మరియు మీ హృదయం నమ్మకంగా ఉండుగాక విజయం దగ్గరలోనే ఉంది. పరీక్ష హాలులోకి అడుగుపెడుతున్నప్పుడు మీ కలలను మీతో తీసుకెళ్లండి మీ దృఢ సంకల్పం ఉజ్వల భవిష్యత్తుకు మార్గం సుగమం చేస్తుంది. సానుకూల మనస్తత్వం సవాళ్లను విజయాలుగా మార్చగలదు నవ్వుతూ ఉండండి మరియు ప్రతి పరీక్షను ఉత్సాహంగా తీసుకోండి మీరు బాగా సిద్ధమయ్యారు. ఇప్పుడు మీ సామర్థ్యాలను నమ్మకోవాల్సిన సమయం వచ్చింది. ఆత్మవిశ్వాసంతో పరీక్ష హాలులోకి అడుగు పెట్టండి విజయం మీ వెంటే ఉంటుంది బంగారు భవిష్యత్తుకు ఇదొక తొలిమెట్టు మీకు ఇవే మా శుభాభివందనములు అని తెలిపారు.

# ఘనంగా పాచిబండ్ల ప్రదర్శన భారీగా తరలివచ్చిన భక్తజనం





కౌడిపల్లి ప్రజా జ్యోతి మార్చి 20

మండల పరిధిలోని తునికి గ్రామ శివారులో వెలసిన శ్రీ నల్ల పోచమ్మ ఆలయ జాతర మహోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగు తున్నాయి. జాతర ఉత్సవాల్లో భాగంగా చివరి రోజైన గురువారం పాచి బండ్ల ప్రదర్శన అత్యంత వైభవంగా కన్నుల పండుగగా నిర్వహించారు. వివిధ గ్రామాల నుండి వచ్చిన బండ్లు అందంగా ముస్తాబై ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు . జిల్లా నలుమూల వైపు నుండి భారీగా తరలివచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించు కున్నారు ఆలయ పూజారులు శివప్ప, రాజేష్ ,విగ్నేశ్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. భక్తుల సౌకర్యార్థం ఈవో రంగారావు, సీనియర్ అసిస్టెంట్ వెంకట్ రెడ్డి, సిబ్బంది అన్ని ఏర్పాట్లను పర్య వేక్షించారు. ఎలాంటి అవంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా స్థానిక ఎస్ ఐ రంజిత్ రెడ్డి సిబ్బందితో భద్రత కల్పించారు అమ్మవారిని దర్శించుకున్న మెదక్ జిల్లా పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ ,వల్దాస్ మల్లేష్ గౌడ్ తునికి నల్ల పోచమ్మ జాతర ఉత్సవాల్లో భాగంగా గురువారం, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, బీజేపీ పార్టీ అధ్యక్షుడు వల్దాస్ మల్లేష్ గౌడలు హాజరయ్యారు. ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవ కమిటీ సభ్యులు అతిధులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ వర్షాలు సమృద్ధిగా కురిసి ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాల ని అన్నారు ఈ కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి ,నారాయణ రెడ్డి ,శ్రీకాంత్ రెడ్డి,పద్మరాజశేఖర్, ప్రభాకర్ చారి, కృష్ణ, రాములు, పర్వతాలు, మహేందర్ నాయక్, బిక్షపతి ,సునీత , శంకర్ గౌడ్, గ్రామ మాజీ సర్పంచ్ సాయిలు మాజీ ఉపసర్పంచ్ కొండర్ రెడ్డి మాజీ ఆలయ కమిటీ చైర్మన్ లు గోపాల్ రెడ్డి, సాయ గౌడ్, గ్రామ పెద్దలు మాజీ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు

# అక్రమ కేసులతో హరీష్ రావు ని ఆపగలం అనుకోవటం మీ మూరత్వమే

– జహీరాబాద్ పట్టణ బిఆర్ఎస్ పార్టీ నాయకులు

జహీరాబాద్, మార్చ్ 20( ప్రజా జ్యోతి న్యూస్ )



హరీష్ రావు పై రేవంత్ సర్కార్ అక్రమంగా వేసిన ఫోన్ టాపింగ్ కేసును సరియైన ఆధారాలు లేవని హైకోర్టు కొట్టి వేయడంతో జహీరాబాద్ క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు కోనింటి మాణిక్ రావు ఆదేశాల మేరకు అనుసారం బాణసంచా కాల్చి, స్వీట్లు పంచుకొని సంబరాలు చేసుకున్న పట్టణ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు నామ రవి కిరణ్ మాట్లాడుతూ హైకోర్టు తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టులాంటిదని అన్నారు. ప్రతిపక్షాల పై కక్ష సాధించడానికి కేసులతో వేధించాలనుకునే కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇది ఒక గుణపాఠం అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పుట్టిన ప్రజల తరపున హరీష్ రావు పోరాటం ఆగదని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ హజ్ కమిటీ సభ్యులు మహమ్మద్ యూసుఫ్, పట్టణ మాజీ అధ్యక్షులు మహమ్మద్ యాకుబ్, మోహి యుద్దీన్, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు బండిమోహన్ సీనియర్, మాజీ కౌన్సిలర్ అబ్దుల్లా సీనియర్ నాయకులు ప్రభు యాదవ్, తులసిదాస్ గుప్తా, కలీం, అలీమ్, పట్టణ మహిళా అధ్యక్షురాలు మంజుల నాయకులు పరమేశ్వర్ పాటిల్, వెంకటేశం, ఆశమ్, పద్మజ, నరేష్ రెడ్డి, మహమ్మద్ అలీ, నరసింహ రెడ్డి, వహీద్, నరేష్ రెడ్డి, జాకీర్, సందీప్ రాజ్, అక్షయ దేశ్పాండే, అలీ, నిఖిల్ ముదిరాజ్ విద్యార్థి విభాగం నాయకుడు ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి చిత్రపటాలకు పాలాభిషేకం





కౌడిపల్లి ప్రజా జ్యోతి మార్చి 20

రాష్ట్రంలో బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించడంతో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గురువారం రోజున మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంగణాన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహిం చారు అనంతరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసరావు మాట్లాడుతూ ఏ రాష్ట్రంలో లేకుండా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో బీసీలకు 27 శాతం ఉన్న రిజర్వేషన్ను 42 శాతానికి పెంచడం హర్షణీయమన్నారు ఇది ఒక చారిత్రాత్మక నిర్ణయం అన్నారు మండలం తరపున జిల్లా తరపున రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు అదేవిధంగా రిజర్వేషన్ల కోసం పోరాటం చేసిన ఆర్ కృష్ణయ్య గారికి అదేవిధంగా ఎస్సీల కోసం పోరాటం చేసిన మంద కృష్ణ మాదిగ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ ప్రవీణ్ రెడ్డి బీసీ సెల్ అధ్యక్షు డు శ్రీనివాస్ గౌడ్ నాయకులు లక్ష్మణ్ పర్వతాలు వీరా గౌడ్ కొర్ర శ్రీను మహేందర్ రవి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

# పురుషులకు దీటుగా మహిళలు అన్ని రంగాలలో రాణించాలి

– పాపిరెడ్డి నగర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి



కూకట్ పల్లి, మార్చి 20 (ప్రజా జ్యోతి) :

మహిళలు రాజకీయంగా ఆర్థికంగా అన్ని రంగాల్లో రాణించాలని పాపిరెడ్డి నగర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళా సమాఖ్య అధ్యక్షురాలు శోభా రెడ్డి, టీవీ పద్మ, ఆర్బి రాణి ఆధ్వర్యంలో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిట్టి రెడ్డి సదిరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా చిట్టి రెడ్డి మాట్లాడుతూ పురుషులకు దీటుగా మహిళలు అన్ని రంగాలలో పోటీపడాలన్నారు. ప్రభుత్వం మహిళలకు అన్ని రంగాలలో రాణించడానికి ప్రోత్సహించింది అన్నారు. మహిళలు లేని ఇల్లు దీపం లేని కోవెలతో సమానం అని, మహిళలు ఇంటిని చక్కదిద్దే విషయంలో ఎంత శ్రద్ధ చూపిస్తారో దేశభక్తిలో కూడా అంతే శ్రద్ధ చూపించాలని అన్నారు.

# ఐపీఎల్-25 ప్రారంభానికి ముందు సందడి చేసిన నితీష్ కుమార్ రెడ్డి



ముషీరాబాద్, మార్చి 20 (ప్రజా జ్యోతి) :

ఐపీఎల్–25 ప్రారంభానికి ముందు భారత సన్ రైజర్స్ ఆల్ రౌండర్, తెలుగు కుర్రోడు నితీష్ కుమార్ రెడ్డి బెంగళూరులోని పూమా ఇండియా ప్రధాన కార్యాలయంలో సందడి చేశారు. స్పోర్ట్స్ హోస్ట్ అర్జున్ పండిట్తో ప్రత్యేకంగా ముచ్చటించినట్లు సన్ రైజర్స్ ప్రతినిధులు గురువారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.వారు మాట్లాడుతూ బోర్డర్– గవాస్కర్ ట్రోఫీలో శతకం తో చరిత్ర సృష్టించడం, విరాట్ కోహ్లీ తనకు ఇచ్చిన ప్రత్యేక బహు మతి వరకూ అనేక విషయాలను గుర్తు చేసుకున్నట్లు చెప్పారు. కోహ్లీకి వీరాభిమాని అయిన తెలుగు క్రికెటర్ నితీష్ ఆస్ట్రేలియాలో మెల్బోర్న్ క్రికెట్ గ్రౌండ్(ఎంసీజీ)లో 8వ స్థానంలో బ్యాటింగ్ చేసి శతకం సాధించిన తొలి భారత బ్యాటర్గా నిలిచాడని అన్నారు. సచిన్ టెండూల్కర్, రిషబ్ పంత్ తర్వాత ఆస్ట్రేలియాలో శతకం సాధించిన మూడో అత్యంత పిన్న వయస్కుడిగా చరిత్రలో నిలిచాడ న్నారు. ఆ మ్యాచ్కు ముందు విరాట్ కోహ్లీ తనకు గిఫ్ట్ గా ఇచ్చిన బూట్లతో ఆడి సెంచరీ చేశానని నితీష్ వెల్లడించాడు.

## ప్రశాంతతతోనే మెరుగైన ఫలితాలు

## ఫోటో కాన్ కరాటే మాస్టర్ సిద్దు స్వామి



**జహీరాబాద్, మార్చ్ 20( ప్రజా జ్యోతి న్యూస్ )**

ఝరాసంగం ఎలాంటి ఒత్తిడి, భయాందోళనలు గురి కాకుండా ప్రశాంత మైన వాతావరణంలో పరీక్షలు వ్రాస్తేనే మెరుగైన ఫలితాలు సాధించవచ్చని జపాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఫోటో కాం కరాటే మాస్టర్ సిద్దు స్వామి మార్గ దర్శనం చేశారు. బుధవారం ఝరా సంఘంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2024 - 25 విద్యా సంవత్సరానికి చెందిన 10 తరగతి విద్యార్థునులకు ఆత్మీయ వీడుకోలు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కరాటే మాస్టర్ సిద్దు స్వామి 10వ తరగతి విద్యార్థునులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ మేరకు పదవ తరగతి విద్యార్థునులకు పరీక్ష ప్యాడులను అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## కోటి 70 లక్షల 42 వేలు కోర్టు భవనాల ఆస్తి పన్ను బకాయి మొత్తం చెల్లింపు

**– జిల్లా జడ్జి లక్ష్మీ శారదకు కృతజ్ఞతలు తెలిపిన కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి**



**మెదక్ (ప్రజాజ్యోతి), 20 మార్చి–**

జిల్లా గత కొంతకాలంగా కోర్టు భవనాల యొక్క ఆస్తిపన్ను బకాయి ఉండడం వల్ల ఈ విషయాన్ని జిల్లా జడ్జి లక్ష్మీ శారద దృష్టికి మున్సిపల్ అధికారులు తీసుకెళ్లగానే తక్షణమే స్పందించి 1, కోటి 70 లక్షల,42 వేల,046 రూపాయలు మున్సిపల్ అధికారులకు గురువారం నాడు చెల్లించినారు. బకాయిలు చెల్లించుటకు సహకరి oచిన కోర్టు సిబ్బందికి మరియు మున్సిపల్ సిబ్బంది వార్డు ఆఫీసర్ ప్రహ్లాద్, ఆర్ఐ భవాని కి మరియు మున్సిపల్ సిబ్బంది కృతజ్ఞతలు తెలిపిన మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ న్యాయస్థానం ఆస్తి పన్నుబ కాయి2004 నుండి బకాయిలు ఉండడంతో జిల్లా జడ్జి లక్ష్మీ శారద దృష్టికి తీసుకెళ్లామని వెంటనే స్పందించి బకాయి మొత్తం కోర్టు చెల్లించిందని తెలిపారు. చెల్లింపులను దృష్టిలో పెట్టుకొని పట్టణ ప్రజలు తమ విధిగా ఆస్తిపన్ను నిర్ణయిత సమయంలో చెల్లించాలని ఆయన కోరారు కోర్టు భవన బకాయి ఆస్తిపన్ను చెల్లించుటకు సహకరించిన కోర్టు సిబ్బందికి మరియు జిల్లా జడ్జ్ లక్ష్మి శారద స్పందించి ఇంత పెద్ద మొత్తంలో మున్సిపల్ కార్యాలయానికి పన్ను చెల్లించినందుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# 88 కోట్లతో మెదక్ పట్టణంలో అభివృద్ధి పనుల పరుగులు

- ప్రభుత్వ అధికారులు కమీషన్ లు అడిగితే నిలదీయండి
- నేటి వరకు కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు 5 కోట్ల 33 లక్షల రూపాయల చెక్కుల అందజేత
- త్వరలో 25 ఏకరాల్లో యంగ్ ఇండియా స్కూల్ భవన నిర్మాణంకు శ్రీకారం
- విద్యా, వైద్యానికి మొదటి ప్రాధాన్యతగా సెంట్రల్ మెడికల్ స్టోర్ ఏర్పాటు
- మైనంపల్లి స్వచ్ఛంద సంస్థ నిరంతరం ప్రజాశ్రేయస్సుకు కట్టుబడి ఉంటుంది
- మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్



**మెదక్ (ప్రజాజ్యోతి)**

మెదక్ పట్టణంలో పలు అభివృద్ధి పనులు 88 కోట్ల రూపాయలతో పరుగులు పెడుతుందని మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ అన్నారు. గురువారం మెదక్ పట్టణంలోని స్టేడియం దగ్గరలోని విద్యుత్ భవనం లో ఏర్పాటు చేసిన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన విచ్చేశారు. ఈ సందర్భంగా మెదక్ ఎంఆర్ఓ పుష్పగుచ్ఛం అందజేసి ఆయన స్వాగతం తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ మాట్లాడు తూ పేదింటి ఆడపిల్లలకు దాదాపు 66 మంది కళ్యాణ లక్ష్మి, షాదీము బారక్ లబ్ధిదారులకు 66 లక్షల రూపాయల 7 వేల రూపాయల చెక్కుల ను అందజేశారు. నేటి వరకు మొత్తంగా 5 కోట్ల 33 లక్షల రూపాయల చెక్కులను అందజేసి ఆదుకోవడం జరిగిందని పేర్కొన్నారు. అంతే కాకుం డా ముఖ్యంగా ప్రజలకు కావాల్సింది విద్యా, వైద్యం అని.... అందుకోసం విద్యా కోసం గత పదేండ్లు బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టని మెడికల్ కళాశాలతో పాటు నర్సింగ్ కళాశాలను తెచ్చుకోవడమే కాకుండా తరగతులను కూడా ప్రారంభించుకున్న విషయాన్ని ఆయన గుర్తుచేశారు. అంతే కాకుండా గతంలో ఏ చిన్న వ్యాధి సోకిన ఆ వ్యాధికి సంబంధించి మందులు లేవని చెప్పి రోగులను తీవ్ర ఇబ్బందులకు గురిచేసిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. ఇందుకు ఏ ఒక్క రోగి కూడా ఇబ్బంది పడకుండా మెదక్ లోనే సెంట్రల్ మెడికల్ స్టోర్ ను తీసుకువచ్చిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఇదిలా ఉండగా ప్రభుత్వం పరంగానే కాకుండా మైనంపల్లి స్వచ్ఛంద సంస్థ ఆర్గనైజేషన్ ద్వారా ఎన్నో రకాల సేవలందిస్తున్న విషయాన్ని ఆయన గుర్తుచేశారు. ఎం.ఎస్.ఎస్.ఓ. స్వచ్ఛంద సంస్థ నిరంతర ప్రక్రియ అని, పేద ప్రజల పక్షాన ఎల్లప్పుడు నిలుస్తుందని ఆయన గుర్తుచేశారు. అంతే కాకుండా ప్రభుత్వ శాఖల అధికారులు ఏదైనా పనికోసం కమీషన్ లు అడిగితే అక్కడే నిలదీయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గూడూరి ఆంజనేయులు గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ మధుసూదన్ రావు, మాజీ తాజా కౌన్సిలర్ లు దొంతి లక్ష్మి ముత్యం గౌడ్, ప్రవీణ్ గౌడ్, దాయర రాజలింగం, లక్ష్మినారాయణ, ఆవారి శేఖర్, వసంత్, గోదల సాయి, రాగి అశోక్, గాడి రమేశ్, దేవుల, ప్రవీణ్, పద్మ మనోజ్ కుమార్, ఉమర్, వెంకట నారాయణ, శివరామక్రిష్ణ, మెదక్ మండల నాయకులు శ్రీనివాస్ చౌదరి, రాజు లతో పాటు తదితరులు పాల్గొన్నారు. ఇలియాజ్ మెడికల్ స్టోర్ ప్రారంభం. మెదక్ పట్టణంలోని పాత బస్టాండ్ సమీపంలోని ఇలియాజ్ మెడికల్ స్టోర్ ను మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా దుకాణ యాజమాన్యం శాలువాతో ఘనంగా సత్కరించారు.

## ఆడపిల్ల పుడితే ఉచిత ప్రసవ సేవలు పేద ప్రజల కోసమే నిర్ణయం చిన్నారి ఆసుపత్రి యాజమాన్యం

**మెదక్ (ప్రజాజ్యోతి) :**





మెదక్ జిల్లా కేంద్రంలోని ఆజాంపురలో ఉన్న చిన్నారి మాత,శిశు ఆసుపత్రి ఏర్పాటు చేసి ఏడాది పూర్తి అయిన సందర్భంగా ఆసుపత్రిలో ఆడపిల్ల పుడితే ఉచిత ప్రసవ సేవలు చేయనున్నట్టు హాస్పిటల్ యాజమాన్యం తెలిపారు.గురువారం చిన్నారి ఆసుపత్రిలో మొదటి వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి మహిళా వైద్య నిపుణురాలు గైనకాలజిస్ట్ డాక్టర్ సమీనా మాట్లాడుతూ ఆడపిల్ల పుడితే చాలు కొంతమంది నిర్లక్ష్యం గా చెత్తకుప్పల్లో వేయడం మనం చూస్తున్నాం ఇలా జరగకూడదని ఆడపిల్లలను బతుకనిద్దాం, కాపాడుదాం అనే విషయాన్నీ దృష్టిలో ఉంచుకొని ఆడపిల్ల పుడితే నార్మల్ డెలివరీ,ఆపరేషన్ అయినా ఉచితంగా చేయాలనీ నిర్ణయించామని అన్నారు.ఈ అవకాశాన్ని మెదక్ జిల్లా ప్రజలు ఉపయోగించుకోవాలని సూచించారు. పిల్లల వైద్య నిపుణుడు రవితేజ మాట్లాడుతూ మా దగ్గర ఎక్కువ శాతం పేద ప్రజలు వస్తుంటారు కాబట్టి తక్కువ ధరకే నాణ్యమైన వైద్యం అందిచాలానే ఉద్దేశ్యం తో ఆడపిల్ల పుడితే ఉచిత వైద్యం అందించాలని నిర్ణయం తీసుకున్నామని అన్నారు. పుట్టిన ఆడ పిల్లలకు వైద్య సేవలు ఫీజులో రాయితీ ఉంటుందన్నారు. ఆసుపత్రి యాజమాన్యం నయీమ్, నాగరాజు, ఫర్హాన్ మాట్లాడుతూ పేద ప్రజలను దృష్టిలో ఉంచుకొని నార్మల్ డెలివరి, సి సెక్షన్, హిస్టరెక్టమి, ఫ్యామిలీ ప్లానింగ్ అతి తక్కువ ధరకు చేయనున్నట్లు, ఆడపిల్ల పుడితే ఉచిత వైద్యం అందించనున్నామన్నారు.దింతో పేద ప్రజలకు మేలు జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.చిన్నారి ఆసుపత్రి వార్షికోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి డాక్టర్లకు,సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి యాజమాన్యం గౌరీశంకర్, రషీద్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లింగ సమానత్వం పై సామాజిక విజ్ఞాన కళాశాల విద్యార్థుల నాటక ప్రదర్శన

**అందోలు, మార్చి20 (ప్రజాజ్యోతి):**

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం సామాజిక విజ్ఞాన కళాశాల నాలుగవ సంవత్సరం విద్యార్థులు మండలంలోని కన్సాన్ పల్లి గ్రామ ఉన్నత పాఠశాలలో గురువారం లింగ సమానత్వం పై నాటికను ప్రదర్శించారు. పని అనుభవ కార్యక్రమంలో భాగంగా లింగ సమానత్వం పై అవగాహన కల్పించడానికి, ఆడ మగ మధ్య బేధం లేదంటూ అందరూ సమానమే అంటూ, ఇరువురికి సమాన హక్కులు ఉంటాయని ఒకరు ఎక్కువ కాదు ఒకరు తక్కువ కాదనే భావాన్ని ప్రతిబింబించేలా సామాజిక విజ్ఞాన కళాశాల విద్యార్థులు మంచి నాటికను ప్రదర్శించి విద్యార్థులలో అవగాహనను పెంపొందింప చేసేందుకు కృషి చేశారు. ఈ సందర్భంగా పాఠశాల అధ్యాపక బృందం సామాజిక కళాశాల విద్యార్థుల ప్రయత్నాన్ని అభినందించారు.

# గ్రామీణ ప్రాంతంలో డిజిటల్ సేవలు అందించటమే లక్ష్యం

**- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**మెదక్ ( ప్రజాజ్యోతి) 20 మార్చి**

మెదక్ జిల్లాలో మోడల్ కామన్ సర్వీస్ సెంటర్స్ ఇన్ఫర్మేషన్ కమ్యూనికేషన్ టెక్నాలజీ కేంద్రాలను ఏర్పాటు చేసే దిశగా చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ రాహుల్ రాజ్. తెలిపారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయంలోకామన్ సర్వీస్ సెంటర్స్ ప్రాజెక్ట్ బ్రోచర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు ఆదేశాల జారీ చేశారు జిల్లాలో మారుమూల గ్రామాల్లో డిజిటల్ సేవలతో పాటు బ్యాంకింగ్ ఆధార్ సేవలను అనుసందనిస్తు 100 నిరుద్యోగులకు,రాజీవ్ యువ వికాసం పథకం,మరియు ఇతర ప్రభుత్వ సబ్సిడీ పదకాల కింద 60-80% సబ్సిడీతో ఉపాధి అవకాశం కల్పించడంతో పాటు మహిళల కు ప్రాధాన్యత ఇస్తూ మహిళ సంఘాల్లో ఆర్థికంగా చేయుటనిస్తూ ఉపాధి కల్పించే లక్ష్యంతో మహిళ శక్తి క్రింద యూనిట్లను మంజూరు చేయను




న్నట్లు తెలిపారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా మహిళలకు ఉపాధి అవకాశాలతో పాటుగా గ్రామీణ ప్రాంత ప్రజలకు డిజిటల్ సేవలను అందుబాటులోకి తేవడానికి ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ప్రాజెక్టు మేనేజర్ బేతోజు హరికృష్ణ కుమార్ ,జిల్లా మేనేజర్ అముదాల రాజు మరియు అదికారులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి దామోదర చిత్రపటానికి క్షీరాభిషేకం

**- చట్ట సభల్లో బిల్లు ప్రవేశపెట్టిన మంత్రి దామోదరకు ప్రత్యేక కృతజ్ఞతలు**

**అందోలు, మార్చి 20 (ప్రజాజ్యోతి):**

చట్టసభల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం పొందిన సందర్భంగా మండలంలోని కన్సాన్ పల్లిలో కాంగ్రెస్ కార్యకర్తలు స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి దామోదర చిత్రపటానికి గురువారం క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ బిల్లు కోసం పోరాటాలు జరిగాయని, కాంగ్రెస్ హయాంలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం పొందడం సంతోషంగా ఉందని అన్నారు. చట్టసభల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టిన మంత్రి దామోదరకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మంత్రి దామోదర మన గ్రామ అభివృద్ధికి అవసరమైన అభివృద్ధి పనులను శాంక్షన్ చేయిస్తూ మన గ్రామ అభివృద్ధికి ఎంతగానో సహకరిస్తున్నారని అన్నారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్లో ఉన్న రోడ్డు పనులు జరుగుతున్నాయన్నారు. గత నెలలో రెండు చోట్ల సిసి రోడ్లు వేయడం జరిగిందని గుర్తు చేశారు. గ్రామంలో ఉన్న నీటి ఎద్దడిని దృష్టిలో ఉంచుకొని మన గ్రామానికి రెండు బోర్లు మంజూరు చేయడం జరిగిందని త్వరలో అవసరమైన చోట బోర్లు వేయడం జరుగుతుందని



అన్నారు. భవిష్యత్తులో మినీ ట్యాంకులు నిర్మించి గ్రామంలో శాశ్వతంగా మంచినీటి సమస్య లేకుండా చేసేందుకు తగు ప్రయత్నాలు జరుగు తున్నాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన సంవత్సర కాలం లోనే అభివృద్ధి పనులు ముమ్మరంగా సాగుతున్నాయని ఇందులో ఎవరికీ ఏ సందేహం అవసరం లేదని అభివృద్ధి నిరంతర ప్రక్రియ అని మంత్రి దామోదర్ సహకారంతో మన గ్రామాన్ని అభివృద్ధి చేసు కోవడంలో అందరూ సహకరించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ ఏఎంసీ డైరెక్టర్ వెంకట్ రెడ్డి, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్, గ్రామ పార్టీ అధ్యక్షులు వీరన్న, మాజీ ఎంపిటిసి బాలయ్య, నాయకులు ఏసు, కృష్ణ, రమేష్ గౌడ్, మామయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం తోనే అభివృద్ధి సాధ్యం నారాయణఖేడ్ శాసనసభ్యులు సంజీవరెడ్డి.





**నారాయణఖేడ్:**

కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని నారాయణఖేడ్ శాసన సభ్యులు సంజీవరెడ్డి అన్నారు. గురువారం మున్సిపల్ పట్టణ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చింది అంటే తప్పదని ఎస్సీ వర్గీకరణ మరియు బీసీలకు రిజర్వేషన్ అసెంబ్లీలో బిల్లు ఆమోదం పొందిన సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇస్తే తప్పదని రాహుల్ గాంధీ వాగ్దానం మేరకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని చెప్పి ఈరోజు అసెంబ్లీలో ఆమోదం చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి పట్టుదల చాలా గొప్పదని అన్నారు. ఈ 42 శాతం రిజర్వేషన్ వలన బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని విద్య వైద్య రాజకీయాల సమానత్వం పెరుగుతుందని అన్నారు. భారతదేశంలో ఏ రాష్ట్రము చేయని సాహసం తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందని అన్నారు. యొక్క బిల్లు చరిత్రలో నిలిచే విధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ మరియు అసెంబ్లీలో పొందడం గొప్ప విషయమని అన్నారు. అనంతరం నియోజకవర్గాలకు సంబంధించిన కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. మనూరు మండల లోని దుదిగొండ గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణ భూమి పూజ చేశారు. నాగల్ గిద్ద మండలంలోని కరస్ గుత్తి గ్రామ బాలికల గురుకుల పాఠశాలలో నూతన పూరి ఫైర్ వాటర్ ప్లాంట్ నిర్మాణం ప్రారంభించారు. మరియు వివిధ గ్రామాలలో నూతన ఫార్మేషన్ రోడ్డును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దుదగొండ మాజీ సర్పంచ్ రాజు, కాంగ్రెస్ నాయకులు చంద్ర కాంత్, శివ కాంత్, రమేష్ చౌన్, పండ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సిద్ధా రెడ్డి, కాంగ్రెస్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# కొండపోచమ్మ గుడి పరిసర ప్రాంతం లో గుర్తు తెలియని మహిళ మృతదేహం.



**జగదేవపూర్: మార్చి 20 (ప్రజాజ్యోతి)**

జగదేవపూర్ మండల పరిధిలోని కొండపోచమ్మ గుడికి దగ్గరలో రోడ్డు పక్కన ఒక చిన్న గుడారంలో ఒక గుర్తు తెలియని ఆడ మహిళ సుమారు 60 సంవత్సరాలు కలిగి ఉండి గత రెండు నెలల క్రితం హైదరాబాద్ పరిసర ప్రాంతాల నుంచి వచ్చి ఇక్కడే రోజు భిక్షాటన చేస్తూ అదే గుడారంలో నివసిస్తూ ఉండేది. అదేవిధంగా ఈరోజు తేదీ 20.03.2025 మధ్యాహ్నం 3 గంటల సమయంలో గ్రామస్తులు ఆమెకు ఆహారం అందించడానికి తన వద్దకు వెళ్లగా ఆమె చనిపోయినట్లు గమనించారు, వెంటనే ఇట్టి విషయాన్ని పోలిసులకు తెలియజేయగా, పోలీసు వారు వెంటనే చేరుకొని ఆమె గురించి ఆరా తీయగా ఎటువంటి వివరాలు లభించలేదు, మృతు రాలి ఒంటిపై నేవీ బ్లూ కలర్ టీ షర్ట్ పర్పుల్ కలర్ లంగా కలదు సుమారు 60 సంవత్సరాల వయసు కలిగి ఉన్నది. తదుపరి చర్యల కోసం మృతదేహాన్ని ప్రభుత్వాసుపత్రి గజ్వేల్కి తరలించారు. పంచా యతీ కార్యదర్శి గన్నేపల్లి ప్రశాంత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు, మరియు ఈమె గురించి వివరాలు ఎవరి కైనా తెలిస్తే జగదేవ్పూర్ పోలీస్ వారిని సంప్రదించ వలసిందిగా జగదేవపూర్ ఎస్సై బి చంద్రమోహన్ గారు తెలియజేశారు.

# టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను కలిసిన మండల కాంగ్రెస్ నాయకులు

**- టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పిలుపు,,**



**శివ్వంపేట ప్రజాజ్యోతి మార్చ్ 20:**

శివ్వంపేట మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొడకంచి శ్రీనివాస్ గౌడ్,శివ్వంపేట మాజీ ఎంపిటీసీ సభ్యులు జంగం విజయ వెంకటేష్, గురువారం నాడు హైదరాబాద్ నగరంలోని ఎమ్మెల్యే క్వార్టర్స్లో మర్యాదపూర్ కలిసి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. కేసీఆర్ ప్రభుత్వం 10 సంవత్సరాలు పరి పాలించిన నిరుద్యోగులకు నిరాశ మాత్రమే మిగిల్చారని, ప్రస్తుతం రేవంత్ రెడ్డి ప్రజా పాలన హయాంలో వేలాదిమంది నిరు ద్యోగుల కు ఉద్యోగాలు కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని, ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ అన్నారు. కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం కోసం యువ నాయకులు కృషి ప్రత్యేకంగా అవసరమని టీపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ అన్నారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలుపరచిన పథకాలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత నాయకులు కార్యకర్తలు పై ఉందని ఆయన అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలమైన శక్తిగా మారిందని మహేష్ కుమార్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. త్వరలోనే మెదక్ జిల్లా పర్యటనకు వస్తానని అన్ని మండల వారీగా పార్టీ పరిస్థితిపై సమీక్షలు జరుపుతానని ఈ సందర్భంగా అన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం చేసిన కె.వి.ఆర్ ఫౌండేషన్

**–వెల్లడించిన బిజెపి నాయకుడు నరేందర్ రెడ్డి**



**తాండూర్ మార్చి 20 ప్రజా జ్యోతి :**

తాండూర్ మండలం బెల్కటూరు గ్రామానికి చెందిన మాల దస్తమ్మ అనే మహిళా అనారోగ్యంతో మృతి చెందింది. ఇట్టి విషయాన్ని గౌతపూర్ మాజీ ఎంపీటీసీ పటేల్ నరేందర్ రెడ్డి ద్వారా విషయం తెలుసుకున్న కె.వి.ఆర్ ఫౌండేషన్ మృతురాలి అంత్యక్రియల కోసం రూ 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని గ్రామానికి చెందిన కటిక కిషన్ చేతుల మీదుగా మృతురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుఃఖంలో ఉన్న కుటుంబాన్ని ఓదార్చిఅంత్యక్రియల కోసం చెవిలా పార్లమెంటు సభ్యుడు కొండ విశ్వేశ్వర్ రెడ్డి ఆయన ఫౌండేషన్ తరపున పేద కుటుంబాలకు ఆర్థిక సహాయం చేయడం జరిగిందన్నారు. ఇటీ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు మాల తుల్జమ్మ ,బ్యాగరి వెంకటప్ప,మాల అంజిలప్ప,మాల రమేష్, బొర్ర శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాస పథకానికి దరఖాస్తు చేసుకోవాలి

**– జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**



**వికారాబాద్ ప్రతినిధి, మార్చి 20(ప్రజా జ్యోతి):**

తెలంగాణలో ఎస్సి, ఎస్టి, బిసి. మైనార్టీ కులాలకు చెందిన నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తూ, తద్వారా ఆర్థిక పురోగతి పెంపొందించాలనే లక్ష్యంతో రాష్ట ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా "రాజీవ్ యువ వికాసం పథకం" ప్రకటించిందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకం క్రింద షెడ్యుల్డ్ కులాలు, షెడ్యుల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులు, మరియు అల్పా సంఖ్యక వర్గాల కులాల కు సంబంధించి నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి పథకాలు అందించడానికి ప్రణాళికను ఆమోదించిందని తెలిపారు. కావున అర్హత, ఆసక్తి కల వారు ఓబి ఎంఎంఎస్ ఆన్ లైన్ పోర్టల్ https://tgobmmsne.cgg.gov.in ద్వారా దరఖాస్తులు నమోదు చేసుకోవచ్చును. అర్హత ప్రమాణాలు, పథకాలు, ఇతర వివరాలు అందులోనే పొందు పరచడమైనది అన్నారు. ఈ నమోదు ప్రక్రియ తేదీ: 18.03.2025 నుండి తేది: 05.04.2025 వరకు అందుబాటులో వుంటుందని తెలిపారు. మరిన్ని వివరాల కొరకు ఎస్సీ , ఎస్టి, బి సి, మైనార్టీ కార్పోరేషన్ అధికారులను వికారాబాద్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సంప్రదించాలని పేర్కొన్నారు.

## బడ్జెట్‌లో సిద్దిపేటకు తీవ్ర అన్యాయం కాంగ్రెస్ ప్రభుత్వం మండిపడ్డ పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొండం సంపత్ రెడ్డి, బిఆర్ఎస్ నేతలు

**సిద్దిపేట ప్రజాజ్యోతి :**



సిద్దిపేట కాంగ్రెస్ నాయకులు సిద్దిపేటకు నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తే తాము రాజకీయాలు వదలుకోవడానికి సిద్ధంగా ఉన్నామని బిఆర్ ఎస్ సిద్దిపేట పట్టణ అధ్యక్షుడు కొండం సంపత్ రెడ్డి, నాయకులు మచ్చ వేణుగోపాల్ రెడ్డి అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో సైతం సిద్దిపేట నియోజక వర్గానికి అనేక నిధులు తీసుకువచ్చి మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు అభివృద్ధి చేస్తే కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో సిద్దిపేటకు బడ్జెట్లో మొండి చేయి చూపడం బాధాకరమన్నారు. జిల్లా కేంద్రం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో బిఆర్ఎస్ నాయకులతో కలిసి వారు మాట్లాడారు. గత ప్రభుత్వంలో ఏ నియోజకవర్గం పై కూడా కక్ష సాధింపుగా నిధులు నిలిపివేసిన దాఖలాలు లేవన్నారు. కాంగ్రెస్ నాయకులకు బిఆర్ఎస్ నాయకులపై ఏదైనా కక్ష తీర్చుకోవాలని ఉంటే తమపై తీర్చుకోవాలి కానీ నియోజక వర్గ ప్రజలపై కాదన్నారు. 90 శాతం పని పూర్తి చేసుకున్న మెడికల్ కాలేజీకి మిగిలిన 10% నిధులు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం కేటాయించకపోతే సిద్దిపేట కాంగ్రెస్ నాయకులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. గత ప్రభుత్వ హయాంలో సిద్దిపేటకు మంజూరు అయిన వెటర్నరీ కాలేజీని తరలించకపోవడంతో పాటు నర్సింగ్ కాలేజ్ కు, శిల్పారామ నిర్మాణానికి నిధులు కేటాయించకపోతే సిద్దిపేట కాంగ్రెస్ నాయకులు చేతకాని వారిలా చూస్తున్నారు తప్ప సిద్దిపేటకు నిధులు తీసుకొచ్చే ప్రయత్నం చేయడం లేదని ఆరోపించారు. తమకు రాజకీయాలు ముఖ్యం కాదని సిద్దిపేట అభివృద్ధి తమ లక్ష్యమని సిద్దిపేట అభివృద్ధికి నిధులు తీసుకువస్తే రాజకీయాలనుండి తప్పుకుంటామని సవాల్ విసిరారు. ఇకనైనా సిఎం రేవంత్ రెడ్డి సిద్దిపేట నియోజకవర్గం పై కక్ష సాధింపు చర్యలు మానుకొని అభివృద్ధికి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు అత్తర్ పటేల్, మొహిజ్, ఇర్షాద్ హుస్సేన్, సయ్యద్, అతిక్ అహ్మద్, శ్రీనివాస్ రెడ్డి, చాంద్ పాషా, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి పిల్లలను కంటికి రెప్పలా కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉంది

**– మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రధాన కార్యదర్శి అనిత రామచంద్రన్**




**వికారాబాద్ ప్రతినిధి, మార్చి 20( ప్రజా జ్యోతి):**

అంగన్వాడి పిల్లలను కంటికి రెప్పలా కాపాడాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని మహిళా శిశు సంక్షేమం, దివ్యాంగ, వయోవృద్ధుల శాఖ ప్రధాన కార్యదర్శి అనితా రామచంద్రన్ తెలిపారు. గురువారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ, పిల్లల అంగవైకల్యం, తదితర అంశాలపై సిడిపిఓలు, సూపర్ వైజర్లు, సఖీ, ఐసిపిఎస్ అధికారులు, సిబ్బందితో ప్రధాన కార్యదర్శి సమావేశం నిర్వహించి సమీక్ష చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... అంగన్వాడి పిల్లల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, నాణ్యమైన భోజనాన్ని అందించాలన్నారు. పిల్లలను వారి యొక్క తల్లిదండ్రులతో మాత్రమే పంపించాలని, కుటుంబ సభ్యులు కాని వారితో పిల్లలను పంపించకూడదని ఆమె సూచించారు. పిల్లల జీవితాలను మెరుగు పర్చేందుకు బృహత్తర కార్యక్రమాన్ని తీసుకొని శారీరక వైకల్యం, ఫిట్స్, ఉబ్బసం, ఆకస్మిక కదలికలు, స్పృహ తప్పడం, వినికిడి సమస్య, కారణం లేకుండా శిశువు ఏడ్వడం, మానసిక సమస్య తదితర సమస్యలను గుర్తించి అవసరమైన చికిత్సలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. సామ్, మామ్ పిల్లలు లేకుండా చూడాల్సిన బాధ్యత మనపై వుందని ఆమె తెలిపారు. జిల్లాలో బాల్యవివాహాలు జరగకుండా చర్యలు తీసుకుంటూ, బాల్య వివాహాలపై సమాజంలో అవగాహన కల్పించాలని ఆమె అధికారులు సూచించారు. స్వచ్ఛంద సంస్థలు నిర్వహిస్తున్న అనాధాశ్రమాలను అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు చేయాలని ఆమె తెలిపారు. పిల్లలు మంచి అలవాటులపై అవగాహన కల్పించాలని ఆమె పేర్కొన్నారు. అంగన్వాడీలో మెరుగైన సౌకర్యాల కోసం టాయిలెట్లు, త్రాగునీరు, విద్యుత్ కు సంబంధించిన ప్రతిపాదనలు సమర్పించినట్లయితే పరిష్కారిస్తామని ఆమె తెలిపారు. ముందుగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, సంబంధిత అధికారులతో కలిసి జిల్లాలో అంగన్వాడి కేంద్రాల్లోని వివిధ సమస్యలతో బాధపడే 140 మంది పిల్లల వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలుసుకున్నారు. గ్రామాల్లో గృహాలను సందర్శించి వారం రోజుల్లో అనారోగ్యంతో కూడిన పిల్లల వివరాలను సేకరించి శస్త్ర చికిత్సల కోసం కృషి చేయాలని వైద్యాధికారులకు సూచించారు. 6 సంవత్సరాల లోపు పిల్లల పెరుగుదల ఎదుగుదలకు అధికారులు కృషి చేయాలని ఆమె తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, వయో వృద్దులు, ట్రాన్స్ జెండర్ శాఖ డైరెక్టర్ శైలజ, ఆర్జేడి మోతి, రాష్ట్ర సిడీపీఓ అరుణ, డిపీవో జయసుద, మానసిక వైద్యులు డాక్టర్ శ్రవణ్ రెడ్డి, రుషికేశ్ లు పాల్గొన్నారు.

## అత్యంత జాగ్రత్తగా పదవ తరగతి పరీక్షలు నిర్వహించాలి

**– అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

**వికారాబాద్ ప్రతినిధి, మార్చి 20 (ప్రజా జ్యోతి)**

పదవ తరగతి పరీక్షలకు సంబంధించి పూర్తి ఏర్పాట్లు చేసామని, ఎటువంటి మాస్ కాపీయింగ్ కు అవకాశం లేకుండా అత్యంత జాగ్రత్తగా ఈ పరీక్షలను నిర్వహించాలని, ఎట్టి పరిస్థితుల్లో కూడా పరీక్షా కేంద్రంలోనికి సెల్ ఫోను అనుమతించకూడదని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. గురువారము కల్లెక్టేట్ కార్యాలయం కలెక్టర్ చాంబర్ నుండి జిల్లాలోని తాసిల్దారులు, ఎంపీడీవోలు, ఎంఈఓలు, 10వ తరగతి పరీక్షా కేంద్రాల చీఫ్ సూపర్డెంట్‌లు, ఇన్విజిలేటర్‌లు మరియు డిపార్ట్మెంటల్ ఆఫీసర్స్, ఫ్లైయింగ్ స్క్వార్డ్ ,పోలీస్ స్టేషన్ కస్టోడియన్‌లకు జూమ్ మీటింగ్ ద్వార పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్‌ను కట్టుదిట్టంగా అమలు చేయాలని, సమీపంలో గల జిరాక్స్ సెంటర్ లను మూసివేయాలని, పరీక్ష కేంద్రాల వద్ద అవసరమైన సిబ్బందిని ఏర్పాటు చేసి, విద్యార్థులను పూర్తిగా తనిఖీ చేశాకే లోపలికి అనుమతించాలని తెలిపారు. పరీక్షా కేంద్రాలకు ఇన్విజిలేటర్లు, ఇతర సిబ్బంది, విద్యార్థులు ఎవరూ కూడా మొబైల్ ఫోన్, ఇతర ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ ను తీసుకొని రావడానికి వీల్లేదని , పరీక్షలు జరిగినన్ని రోజులు ఎలాంటి సెలవులో వెళ్లరాదని, పదవ తరగతి పరీక్షలు సజావుగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ జూమ్ సమావేశంలో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, విద్యా శాఖాదికారి రేణుకాదేవి తదితరులు పాల్గొన్నారు.

## 30 ఏండ్ల పోరాటం ఫలించింది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞత తెలిపిన ఎమ్మార్పీఎస్

**-పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగకు పాలాభిషేకం**
**-దేశవ్యాప్తంగా ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలి**
**-ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు జిల్లా మాజీ అధ్యక్షుడు ఆనంద్ కుమార్**

**తాండూర్ మార్చి 20 ప్రజా జ్యోతి :**

తెలంగాణ ముద్దుబిడ్డ మందకృష్ణ మాదిగ తలపెట్టిన ఎస్సీ వర్గీకరణ కోసం చేసిన 30 ఏండ్ల పోరాట కల నెరవేరిందని ఎమ్మార్పీఎస్ జిల్లా మాజీ అధ్యక్షుడు పెద్దోళ్ళ ఆనంద్ కుమార్ మాదిగ హర్షం వ్యక్తం చేశారు. గురువారం నాడు తాండూర్ పట్టణంలోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఎం ఎస్ పి, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు పి నర్సింలు మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ అధినేత పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వికారాబాద్ జిల్లా ఎంఆర్పిఎస్ మాజీ అధ్యక్షుడు పెద్దోళ్ళ ఆనంద్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ అధినేతకు పాలాభిషేకం చేసి తదుపరి టపాకాయలు కాలుస్తూ సంబరాలు జరుపుకొని సంతోషం వ్యక్తం చేశారు. దేశ చరిత్రలోనే నిలిచిపోయే విధంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి




ఈనెల 18న ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి అన్ని రాజకీయ పార్టీల మద్దతు తీసుకున్న సందర్భంగా ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు అంటూ తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి నీ ఆదర్శంగా తీసుకొని దేశవ్యాప్తంగా ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా కార్యదర్శి డప్పు మహేందర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు వై రాములు మాదిగ, వై బాల్రాజ్ మాదిగ,తాండూర్ మండల అధ్యక్షులు జగదీష్ మాదిగ, రవికుమార్ మాదిగ, పరశురాములు మాదిగ, మాణిక్యం మాదిగ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజ్మత్, వి ముగులప్ప, బి మాణిక్యం, బిజె గోపాల్, కృష్ణ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

## దంపతుల దారుణ హత్యా కేసులో నిందితులకు జీవిత ఖైదు

**– వికారాబాద్ జిల్లా ఎస్పీ కె, నారాయణ రెడ్డి ఐపీఎస్.**

**ధారూర్ మర్చి 20(ప్రజా జ్యోతి)**

24.12.2012 సంవత్సరంలో ధారూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నాగసముందర్ గ్రామంలో దంపతులు దారుణ హత్య నమోదైన హత్యా నేరం లోని నిందితులకు జీవిత ఖైదు మరియు ఒక్కొకరికి చొప్పున 2000 రూపాయల జరిమానా,నేరస్థులు ఒకవేళ 2000 రూపాయల జరిమానా కట్టకపోతే 1 సం"రం కఠిన కారాగార శిక్ష విదిస్తూ గౌరవ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ – సెషన్స్ జడ్జి శ్రీ డాక్టర్ సున్నం శ్రీనివాస్ రెడ్డి.ఈ రోజు తీర్పు ఇవ్వడం జరిగిందని వికారాబాద్ జిల్లా ఎస్పీ కే.నారాయణ రెడ్డి తెలిపినారు. అట్టి కేసుకు సంబందించిన వివరాలు క్రింది విదంగా ఉన్నాయి. తేది 06.10.2012 రోజున ఫిర్యాదుదారుని(చౌట బాలప్ప) అన్నా చౌట వెంకటేశం తమ (నాగసముందర్) గ్రామానికే చెందిన తమ పాలివారు అయిన చౌట మల్లేశం తమ అమ్మతో అక్రమ సంబంధం ఉంది అని చౌట మల్లేశం ను చంపి జైలుకు పోయినాడు. అప్పటి నుండి మృతుడి (చౌట మల్లేశం) బందువులు ఫిర్యాదుదారుని కుటుంబం పైన కక్ష్య కట్టి ఉన్నారు.తేది 24.12.2012 రోజున ఫిర్యాదుదారుడు (చౌట బాలప్ప) సాయంత్రం తన ఇంటికి వెళ్ళి తమ ఇంటి గోళ్ళెం తీసి ఇంట్లో చూడగా తమ అమ్మానాన్న(మృతుడు చిన్న నర్సింహులు,మృతురాలు అంజమ్మ) లు రక్తపు మడుగులో ఉన్నారు మరియు తన అక్క బాలామణి స్పృహ కోల్పోయి ఉంది. తన అక్కను లేపి ఏమయింది అని అడగాగ పాతకక్షలు మనసులో పెట్టుకొని తమ అమ్మ,నాన్న (భార్యాభర్తలు మృతుడు చిన్న నర్సింహులు,మృతురాలు అంజమ్మ) లు ఇంట్లో ఉండగా పథకం ప్రకారం బందెప్ప,మరో ఆరుగురితో కలిసి గొడ్డళ్లు, వేటకొడవళ్ల ఇతర ఆయుధాలతో ఇంట్లోకి అక్రమంగా ప్రవేశించి వారిపైన దాడి చంపినారు.తను (ఫిర్యాదుదారుని అక్క బాలామణి) అడ్డు వెళ్ళగా ఆమెను కూడా ఆయుధాలతో కొట్టిగా ఆమె స్పృహ తప్పి పడిపోయింది అని తెలిపింది అని ఫిర్యాదుదారుని నుండి ఫిర్యాదు అందగా అప్పటి ధారూర్ ఎస్‌హెచ్ఓ మొదటి ఐఓ ఎం.రమేశ్ నిందితులపైనా సెక్షన్ లు 147,148,302,307 r/w149IPC క్రిందహత్య, హత్యాయత్నం,మరుణ ఆయుధాలతో అల్లర్లు, హింసా క్రింద కేసు నమోదు చేయడం జరిగింది. అనంతరం రెండవ ఐఓగా అప్పటి ధారూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ లచ్చి రామ్ ఉన్నారు. అనంతరం మూడవ ఐఓ విజయ్ లాల ఇట్టి కేసులో ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి గౌరవ కోర్ట్ నందు చార్జ్ షీట్ సమర్పించగా,



అట్టి కేసు వివరాలను పరిశీలించి వాదోపవాదనలు విన్న గౌరవ డిస్ట్రిక్ట్ – సెషన్స్ జడ్జి డాక్టర్ సున్నం శ్రీనివాస్ రెడ్డి,ఈ రోజు నిందితులు (A2)చౌట లక్ష్మి,(A3)కుర్వ గోపాల్, (A5) కుర్వ అంజయ్య,(A6)చౌట పెంటమ్మ (A7) కుర్వ లక్ష్మి లకు జీవిత ఖైదు మరియు ఒక్కొకరికి 2000 రూపాయల జరిమానా, నేరస్థులు ఒకవేళ 2000 రూపాయల జరిమానా కట్టకపోతే ఒక సంవత్సరం కఠిన కారాగార శిక్ష విధిస్తూ తీర్పు ఇవ్వడం జరిగింది అని జిల్లా ఎస్పీ తెలిపినారు. పిర్యాదుదారుని అక్కబాలామణి పైన హత్యాయత్నం కు 307 IPC సెక్షన్ క్రింద నిందితులకు 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష మరియు 1000 రూపాయల జరిమానా విధించడం జరిగింది. ఇట్టి కేసులో 302 IPC సెక్షన్ పైన నిందితులకు జీవిత ఖైధు,కఠిన కారాగార శిక్ష మరియు 1000 రూపాయల జరిమానా విధించడం జరిగింది.1000 రూపాయల జరిమానా కట్టకపోతే ఒక్కొకరికి 1 సంవత్సరం జైలు శిక్ష విధించడం జరిగింది.ఇట్టి కేసులో నిందితులకు శిక్ష పడే విధంగా పీపీలు జి.నారాయణ గౌడ్,వి.రవి కుమార్ మరియు పి.సుధాకర్ రెడ్డి,అప్పటి ధారూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్‌లు ఐఓలు లచ్చి రామ్,విజయ్ లాల లు,అప్పటి ధారూర్ ఎస్‌హెచ్ఓ ఎం.రమేశ్, ప్రస్తుత ధారూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సిహెచ్.రఘురాములు, ప్రస్తుత ధారూర్ ఎస్‌హెచ్ఓ అనిత, సిడిఓలు షబ్బీర్ పాషా, శంకర్, లైజనింగ్ ఆఫీసర్ బి.వీరన్న, మహిపాల్ రెడ్డి లు పనిచేయడం జరిగింది.ఇట్టి అధికారులకు జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి ఐపీఎస్ అభినందించడం జరిగింది.

## పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి

**పరిగి, మార్చి 20 (ప్రజాజ్యోతి):**

జీవితానికి తొలి అడుగు దిశగా పరీక్షలు రాస్తున్న పదవ తరగతి విద్యార్థులు,ప్రశాంతమైన వాతావరణంలో విద్యార్థులు పరీక్షలు రాసి తల్లిదండ్రులకు, తమ విద్య సంస్థలకు మంచి పేరు తేవాలని, చక్కని జయాన్ని అందుకుని – అమ్మ, నాన్నల అలాగే మీ ఉపాధ్యాయుల ఆకాంక్షలను నెరవేర్చి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరాలని ఆశిస్తున్నానని పరిగి మాజీ శాసన సభ్యులు మహేష్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.



## ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన యూత్ కాంగ్రెస్

**-యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అనిల్ కుమార్**




**తాండూర్ మార్చి 20 ప్రజా జ్యోతి :**

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడమే కాకుండా అసెంబ్లీలో చట్టబద్ధత కల్పించిన ఏకైక నాయకుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని తాండూర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అనిల్ కుమార్ పేర్కొన్నారు. గురువారం రోజు యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అనిల్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఏకకాలంలో ఎస్సీ వర్గీకరణ బిల్లుతో పాటు చిన్ను ఏండ్లుగా బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని అధిగమించడం కోసం 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చరిత్ర ఆత్మకమైన నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. విద్యా, ఉద్యోగ వ్యవస్థలతో పాటు రాజకీయంగా కూడా 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ చట్టబద్ధత చేయడం మరిచిపోని ఘటమన్నారు. 51 శాతం ఉన్న బీసీలకు 27శాతం మాత్రమే రిజర్వేషన్ ఉండేదని ప్రస్తుతం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 42 శాతం మేరకు బీసీలకు దక్కాలని దృఢ సంకల్పంతో మరెవరికి సాధ్యం కానీ రీతిలో 42 శాతం రిజర్వేషన్ కల్పించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి స్థానిక ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి కి తాండూర్ నియోజకవర్గంలోని బీసీ సామాజిక వర్గానికి చెందిన ప్రజలందరి తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌతాపూర్ గ్రామానికి చెందిన రాజు పటేల్, చెగోల్ రాము, వెంకటేష్,పెద్దేముల్ మండల్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ మహేష్, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, కిరణ్ కుమార్, సోషల్ మీడియా ఇన్చార్జ్ సంజీవ్, విద్యాకర్, యూత్ కాంగ్రెస్ నాయకుడు సునీల్, గోపాల్, మైనారిటీ నాయకుడు రియాజ్, రాము,శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## నీళ్లు లేక పంటలు ఎండిపోతున్నాయి

**యాలాల్ మార్చి 20 ప్రజా జ్యోతి**

జుంటుపల్లి ప్రాజెక్టు నుండి నీళ్లు రాక పంటలు ఎండిపోతున్నాయని రైతులు వాపోతున్నారు. యాలాల మండలం అక్కంపల్లి గ్రామ పరివాహక రైతులు జుంటుపల్లి కాలువపై ఆధారపడి వ్యవసాయం చేస్తున్నారు. జుంటుపల్లి ప్రాజెక్ట్ నుండి నీటిని సరియయిన సమయంలో వదలకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయని రైతులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ రైతు వెంకటయ్య మాట్లాడుతూ తన పొలం నీరు లేక ఎండిపోవడానికి సిద్ధంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటివరకు సుమారు పంట కోసం లక్ష ఖర్చుయిందని పంట చేతి కందితేనే తెచ్చిన అప్పులు తీర్చే పరిస్థితి ఉంటుందని తెలిపారు. నీళ్లు లేక పంట ఎండిపోతే లక్ష రూపాయల వరకు తెచ్చిన అప్పులు తన మీద పడతాయన్నారు. చేసిన అప్పులు ఎలా తీర్చాలో తెలియక తీవ్రంగా సతమతమవుతున్నామన్నారు. ఇకనైనా జుంటుపల్లి ప్రాజెక్టు నుండి తమ పొలాలకు వచ్చే కాలువలోకి నీటిని వదిలి తమను ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. కాలువలను తామే దగ్గరుండి బాగు చేసుకున్న నీటిని వదలకపోవడంతో తమ కష్టమంతా వృథా అయిందన్నారు. మాజీ ఉపసర్పంచ్ అశోక్ మాట్లాడుతూ జింటుపల్లి ప్రాజెక్టు నుండి గత సంవత్సరం కూడా నీటిని మొదట అధికంగా విడుదల చేసి తరువాత కాలంలో నీటిని విడుదల చేయకపోవడంతో చాలా పంటలు ఎండిపోయాయన్నారు. ఇప్పుడు కూడా పంటలు ఎండిపోయే స్థితికి కారణమైన వారిని ప్రభుత్వం శిక్షించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. నీటిని ఇప్పటికైనా వదిలి తమ పంటలను కాపాడని కోరుకుంటున్నామన్నారు.

## 45 లక్షల నిధులతో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సాకారంతో జీవన్గి గ్రామం అభివృద్ధి

**– మార్కెట్ కమిటీ చైర్మన్ జి మాధవరెడ్డి**

**బషీరాబాద్ మార్చి 20 ప్రజా జ్యోతి**



బషీరాబాద్ మండలం జీవన్గి గ్రామంలో సుమారు 45 లక్షల నిధులతో సిసి రోడ్డు పనులు జరుగుతున్నాయని మార్కెట్ కమిటీ చైర్మన్ జి మాధవరెడ్డి అన్నారు. ఈ సందర్భంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జి మాధవ రెడ్డి మాట్లాడుతూ తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాన్ని మనోహర్ రెడ్డి సహకారంతో జీవన్గి గ్రామంలో బీసీ ఎస్సీ ఓసి కాలనీ 13 నెలల్లో 45 లక్షల నిధులతో సిసి రోడ్డు పనులు ప్రారంభం అయ్యాయని పేర్కొన్నారు. ఇప్పటివరకు 25 లక్షల సీసీ రోడ్స్ పనులు పూర్తయ్యాయి, మిగతా 20 లక్షల పనులు ప్రారంభి ంచడం జరిగింది అని పేర్కొన్నారు ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు 30 లక్షలు ప్రపోదల్ చేయడం జరిగింది ఇట్టి నిధులు వెంటనే వస్తే ఎస్సీ ఎస్టీ కాలనీలో మరింత అభివృద్ధి చేయడానికి అవకాశం ఉందని అన్నారు, 13 నెలల్లో 45 లక్షల నిధులు అభివృద్ధికి మంజూరు చేసినందుకు ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు. ఎమ్మెల్యే ద్వారా మరిన్ని నిధులు తీసుకొచ్చి గ్రామ పెద్దల సహకారం తో గ్రామాన్ని అభివృద్ధి పథకంలో ముందు ఉంచుతామని పేర్కొన్నారు.

## పదవ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 BNSS అమలు: సిఐ వెంకట్

**మోమిన్ పేట్ మార్చి 20 (ప్రజా జ్యోతి)**




నేటి నుంచి ఏప్రిల్ 4 వరకు జరగనున్న పదవ తరగతి పరీక్షల నేపథ్యంలో అయా పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 BNSS యాక్ట్ -2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో వుంటుందని మోమిన్ పేట సిఐ వెంకట్ తెలిపారు. ఎలాంటి అవాంఛ నీయ సంఘటనలు జరగకుండా పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల దూరం వరకు ఐదుగురికి మించి గుంపులుగా వుండరాదని, ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఉరేగింపులు, దర్నలు, ప్రచారాలు నిర్వహించరాదని అన్నారు. పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలు మూసివేయాలని సూచించారు. పరీక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా బందోబస్తు ఏర్పాట్లను చేస్తూ, ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు సిఐ తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రజలు, నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగు తుందన్నారు.

## వైఆర్ జి కేర్ స్వచ్ఛంద సంస్థ

**–హెల్త్ క్యాంపు ఉచిత రక్త పరీక్షలు**

**బషీరాబాద్ మార్చి 20 ప్రజా జ్యోతి న్యూస్**

బషీరాబాద్ మండలం కొర్విచెడ్ (గని) గ్రామంలో గురువారం రోజు తెలంగాణ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆదేశాల ప్రకారం వై ఆర్ జి కేర్ స్వచ్ఛంద సంస్థ లింక్ వర్కర్ స్కీం ప్రాజెక్ట్ రంగారెడ్డి జిల్లా, తాండూర్ ప్రభుత్వ హాస్పిటల్ ఐ సి టి సి కౌన్సిలర్ పర్వతాలు, లింక్ వర్కర్స్ స్కీం సూపర్వైజర్ రాములు ,లింక్ వర్కర్ శేఖర్ వీరి ఆధ్వర్యంలో రక్త పరీక్ష నమూనాలు నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంలో ఐ సి టి సి కౌన్సిలర్ పర్వతాలు, లింక్ వర్కర్స్ స్కీం సూపర్వైజర్ రాములు శేఖర్ మాట్లాడుతూ హెచ్ఐవి ఎయిడ్స్ అంటువ్యాధి కాదని అన్నారు. 18 సంవత్సరాల నుండి 50 సంవత్సరా లోపు అందరూ ఉచిత రక్త పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. గురువారం రోజు 45 మందికి రక్త పరీక్షలు నిర్వహించి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంజీవ్, శివ, అంబన్న ,ఆశ వర్కర్లు, యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగం వచ్చిన మొదటి రోజే ఇంజనీరింగ్ యువకుడు మృతి.

**ధారూర్ మార్చ్ 20(ప్రజా జ్యోతి)**



హైదరాబాద్ నగరంలో మరోసారి హిట్ అండ్ రన్ ఘటన చోటు చేసుకుంది. నర్సింగ్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఈ ఘోర ప్రమాదంలో వికారాబాద్ జిల్లా ధారూర్ మండలం కేరెల్లి గ్రామానికి చెందిన యువ ఇంజనీర్ నవీన్ చారీ ప్రాణాలు కోల్పోయాడు. ఎంతో ఆసక్తితో,ఆశలతో తన మొదటి ఉద్యోగం ప్రారంభించిన నవీన్ చారీ (26) పని ముగించుకుని ఇంటికి తిరిగి వస్తుండగా ఈ విషాదం జరిగింది.కోకాపేట్ టీ-గ్రీల్ వద్ద నవీన్ చారీ తన ద్విచక్ర వాహనంపై ఇంటికి వెళ్తుండగా గుర్తు తెలియని వాహనం అతడిని వేగంగా ఢీ కొట్టింది. ప్రమాద తీవ్రతకు నవీన్ చారీ తీవ్ర గాయాల పాలయ్యాడు. రహదారి పై అపస్మారక స్థితిలో పడిపోయిన అతడిని గమనించిన స్థానికులు వెంటనే స్పందించి, హుటాహుటిన నిమ్స్ ఆసుపత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. డాక్టర్లు నవీన్ చారీని అత్యవసర చికిత్సకు తీసుకెళ్లినా, అతడి గాయాల తీవ్రత కారణంగా ప్రాణాలు కాపాడలేకపోయారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూనే నవీన్ మృతి చెందాడు. ఈ వార్త తెలుసుకున్న తండ్రి రాములు చారి తల్లి కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరు గా విలపించారు నార్సింగి పోలీసులు ఈ ఘటన పై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ప్రమా దానికి కారణమైన వాహనాన్ని గుర్తించేం దుకు పోలీసులు సమీ పంలోని సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలిస్తున్నారు. బాధ్యులను గుర్తించి కఠిన చర్యలు తీసుకునేలా చర్యలు చేపడుతున్నారు. కుటుంబం కన్నీటి పర్యంతం. నవీన్ చారి తల్లిదండ్రులకు ఈ సంఘటన వర్ణనాతీత వేదనగా మారింది. ఎంతో కష్టపడి చదివించి, ఉద్యోగం చేయడానికి పంపిన కుమారుడు మొదటి రోజే శవమై ఇంటికి తిరిగి రావడం తల్లిదండ్రుల హృదయాలను ఛిద్రం చేసింది.

# పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు ఆల్ ది బెస్ట్

**– కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు ఎం రోహిత్ మహారాజ్**

**బషీరాబాద్ మార్చి 20ప్రజా జ్యోతి**




బషీరాబాద్ మండలం వివిధ గ్రామాల నుండి 10వ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థిని విద్యార్థులు, ఒత్తిడి ఆందోళనకు గురికాకుండా ప్రశాంతంగా, ధైర్యంగా పరీక్షలు రాయాలని ప్రతి ఒక్కరూ మంచి ఫలితాలు సాధించాలని కోరుకుంటూ ఆల్ ది బెస్ట్ అని అన్నారు, ఒక ప్రకటనలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు ఎం రోహిత్ మహారాజ్ మాట్లాడుతూ పరీక్షల సమయంలో విద్యార్థులపై తల్లిదండ్రులు పిల్లలపై ఒత్తిడి పెంచవద్దని ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాశేలా చూడాలని అన్నారు బషీరాబాద్ మండలంలో వివిధ గ్రామాల నుండి విద్యార్థిని విద్యార్థులు బాగా చదివి సరియైన సమానికి పరీక్ష కేంద్రాలకు ముందుగానే వెళ్లి ఎలాంటి ఒత్తిళ్లకు గురి కాకుండా ఆత్మ విశ్వాసంతో, ప్రశాంతంగా పరీక్షలు బాగా రాసి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు. మీ భవిష్యత్తులో బంగారు బాటలు వేసుకోవాలని కోరుకుంటున్నాను అదేవిధంగా మీకు బోధించిన మీ పాఠశాల ఉపాధ్యాయుల, తల్లిదండ్రుల మీ గ్రామం మండల పేరు నిలబెట్టాలని పేర్కొన్నారు.

# మండల అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతున్నాం

**– కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత పులిమామిడి స్రవంతి నవీన్ గుప్తా**

**శివ్వంపేట ప్రజాజ్యోతి మార్చ్ 20:**



శివ్వంపేట మండల కేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్ పులి మామిడి స్రవంతి నవీన్ గుప్తా గురువారం నాడు శివ్వంపేట మండల కేంద్రంలోని తన నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మండల అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని అన్నారు, తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గ్రామాల అభివృద్ధికి పెద్ద పీటం వేస్తున్నారని వారు అన్నారు, శివ్వంపేట మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి తగు ప్రణాళికలు రూపొందిస్తున్నామని. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే డిసిసి అధ్యక్షులు రెడ్డి పల్లి ఆంజనేయులు గౌడ్,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి, నర్సాపూర్ నియోజకవర్గ పార్టీ ఇంచార్జ ఆవుల రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చింతల కరుణాకర్ రెడ్డి పిఎసిఎస్ చైర్మన్ వెంకటరామి రెడ్డి ముఖ్య నాయకులు పి సుధీర్ రెడ్డి పి మాధవరెడ్డి సహకారంతో శివ్వంపేటలో అభివృద్ధి పనులు సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు, మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో ప్రారంభించమని, మరో రెండు రోజులలో మరిన్ని గ్రామాల్లో సిసి రోడ్డు పనులు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభిస్తామని వారు అన్నారు, కార్యకర్తలను కలుస్తూ కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తామన్నారు. శివ్వంపేట మండలంలోని అన్ని గ్రామాల్లో పర్యటిస్తూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలుపస్తున్న పథకాలను ప్రజలకు వివరిస్తామని వారు అన్నారు,

## హైకోర్టు ఇచ్చిన తీర్పు చెంపపెట్టు లాంటిది మెదక్ జిల్లా పరిషత్తు మాజీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్

**శివ్వంపేట ప్రజాజ్యోతి మార్చ్ 20:**

రాష్ట్ర మాజీ మంత్రి హరీష్ రావును అణిచివేయాలని చూసిన రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి హైకోర్టు ఇచ్చిన తీర్పు చెంపపెట్టు లాంటిదని మెదక్ జిల్లా పరిషత్తు మాజీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్ మీడియాతో మాట్లాడుతూ అన్నారు. ప్రజల కోసం పోరాడే నాయకుడిని అణిచి వేయాలని కపటబుద్ధి ఇక కట్టి పెట్టాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. హరీష్ రావు చిట్టచివరి బొటన వేలు కూడా పీకలేరని ఇప్పటికైనా తెలుసుకుంటే బాగుంటుందని మన్సూర్ ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి కి కంటిలో నలసుల మారి ప్రతిరోజు ప్రభుత్వాన్ని అడిగి కడుగుతున్న హరీష్ రావు పై ఈ ప్రభుత్వానికి గాని సీఎం, గాని అక్రమంగా పెట్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసు అనేది బోగస్ అని హైకోర్టు తీర్పుతో తేట తెల్లమయిందని ఆయన సూచన ప్రాయంగా అభిప్రాయపడ్డారు. ఉద్యమకారుడు ప్రజా నాయకులు హరీష్ రావును ఎంత అణచి వేయాలని చూసినా ఆయన అంత పైకి ఎదుగుతారని మన్సూర్ అన్నారు. ప్రజల కోసం పోరాటం చేయడంలో రాజీ పడరని అన్నారు. మీ పిట్టకథలకు బెదిరింపులకు హరీష్ రావు భయపడరని, ఈ విషయాన్ని ఇప్పటికైనా తెలుసుకోవాలని మన్సూర్ స్పష్టం చేశారు,



# బైరి ప్రశాంత్ గౌడ్ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలభిషేకం

శివ్వంపేట ప్రజాజ్యోతి మార్చ్ 20:

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి బీసీలకు చట్టసభలలో 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం పట్ల హైదరాబాద్ నగర శివారులోని కొంపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్ ఆధ్వర్యంలో గురువారం నాడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. అనతి కాలం ప్రజా పాలన వ్యవధిలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడం గొప్ప విషయం అని, కొంపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ అన్నారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మాజీ సర్పంచ్ దేవేందర్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా లేబర్ సెల్ అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి , మాజీ ఉపసర్పంచ్ ఏ గోపాల్ రెడ్డి, ఆది రెడ్డి మోహన్ రెడ్డి, జయభేరి గోపాల్ రెడ్డి ,షేక్ ఇబ్రహీం, ఏ కృష్ణ,అశోక్ రెడ్డి , మల్లేష్ ముదిరాజ్,



అంజి ముదిరాజ్, రాము గౌడ్, శ్రీనివాస్ ముదిరాజ్, ఖదీర్, నవీన్ ముదిరాజ్, వెంకటరెడ్డి, నరేందర్ గౌడ్, లక్ష్మీపతి రాజు, రాములు, బీసీ సంఘం నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మంద కృష్ణ మాదిగ పోరాట ఫలితమే ఎస్సీ వర్గీకరణ ఆమోదం.

**- మద్దూర్ ఎమ్మార్పీఎస్ నాయకులు**

**- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన మద్దూర్ మండల మాదిగలు**

నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి మార్చి 20:

మందకృష్ణ మాదిగ సుదీర్ఘ కాలం మడమ తిప్పకుండా రాజీలేని పోరాటం చేయడం వలన నేడు తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం పొందిందని మద్దూర్ ఎమ్మార్పీ ఎస్ మాదిగ నాయకులు అన్నారు. మద్దూరు మండల కేంద్రంలో డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు ఎస్సీ వర్గీకరణ ఆమోదం పొందడాన్ని స్వాగతిస్తూ ఎమ్మార్పీఎస్,ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మరియు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసి కేక్‌కట్ చేసి సంబరాలు నిర్వహించారు. అలాగే మాదిగ అమరులకు నివాళులర్పించి బాణసంచా కాల్చి మిఠాయి లు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ నాయకులు మాట్లాడుతూ" మంద కృష్ణ మాదిగ లేకుంటే ఎస్సీ వర్గీకరణ పోరాటం లేదని అన్నారు. తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ ఆమోదం పొందడం ద్వారా



70 ఏళ్ల మాదిగల కల నెరవేరిందని అన్నారు. డా.అంబేద్కర్ దళితులకు రిజర్వేషన్లు అందిస్తే మంద కృష్ణ మాదిగ ఆ రిజర్వేషన్లను దళితుల్లోని అన్ని కులాలకు అందిస్తున్నారని అన్నారు మాదిగ అమరుల త్యాగాలు ఉద్యమం లక్ష్యం వైపు సాగేలా నడిపించాయని, అమరులకు జోహార్లు తెలిపారు. ఎస్సీ వర్గీకరణ కోసం సహకరించిన అన్ని పార్టీలకు, సంఘాలకు కృతజ్ఞతలు తెలిపారు. ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలు లోకి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు దళిత సంఘ నాయకులు మాదిగలు పాల్గొన్నారు.

# పెన్షన్ పెంపు కోసం బడ్జెట్లో నిధులేందుకు కేటాయించలేదు

**- 2025-26 రాష్ట్ర బడ్జెట్లో వికలాంగులకు మొండి చెయ్యి**

**- బడ్జెట్ సవరించి 5శాతం నిధులు కేటాయించాలి**

**- ఎన్ పీ ఆర్డీ ఆధ్వర్యంలో ఎమ్మార్వో ఆఫీస్ రోడ్డు దగ్గర బడ్జెట్ పత్రాల దగ్ధం**

నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి మార్చి20:

రాష్ట్ర ప్రభుత్వం 2025-26 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్ లో వికలాంగుల సంక్షేమనికి నిధులు కేటాయించడంలో నిర్లక్ష్యనికి నిరసనగా వికలాంగుల హక్కుల జాతీయ వేదిక నారాయణపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం రోజుమద్దూర్ ఎమ్మార్వో ఆఫీస్ దగ్గర బడ్జెట్ పత్రాలను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నారాయణ పేట జిల్లా సంఘం అధ్యక్షులు రాధమ్మ, ప్రధాన కార్యదర్శులు కే కాశప్ప, మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 2024-25 ఆర్థిక సంవత్సరంలో చేసిన అన్యాయాన్నే 2025-26 బడ్జెట్లో చేసిందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2,26,982 కోట్ల రెవెన్యూ వ్యయం బడ్జెట్లో 2016 ఆర్ పి డి చట్టం ప్రకారం బడ్జెట్లో 5శాతం అంటే 11,349.1 కోట్ల నిధులు కేటాయించాలని అన్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్లో వికలాంగుల అభివృద్ధి, సంక్షేమనికి పైసా కూడా కేటాయించలేదని అన్నారు. స్త్రీ, శిశు సంక్షేమ శాఖలో అంతర్భాగంగా వికలాంగుల సంక్షేమ శాఖ చూపి నిధులు కేటాయించడం లేదు అన్నారు. ఇతర రంఘాలకు నిధులు కేటాయించిన రాష్ట్ర ప్రభుత్వం 12 శాతం జనాభా ఉన్న వికలాంగుల సంక్షేమనికి నిధులేందుకు కేటాయించలేదని ప్రశ్నించారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఆసరా పెన్షన్స్ పెంచుతామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ బడ్జెట్లో పెన్షన్ పెంపు కోసం ఎందుకు నిధులు కేటాయించలేదని ప్రశ్నించారు. పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖకు 31,605 కోట్లు కేటాయించారాని, ఇందులోనే ఆసరా పెన్షన్స్ బడ్జెట్ ఉండడం అంటే రాబోయే రోజుల్లో



ఆసరా పెన్షన్స్ లబ్ధిదారులకు కష్టాలు తప్పవని అన్నారు. ఆర్థిక మంత్రి బడ్జెట్ ప్రసంగంలో 151 అంశాలను ప్రస్తావించారాని అందులో వికలా ంగులకు సంబందించిన ఒక్క అంశం కూడా లేదన్నారు. వికలాంగులకు స్వయం ఉపాధి రుణాలు, వివాహ ప్రోత్సాహకం, సహాయ పరికరాల కోసం నిధులు కేటాయించకుండా వికలాంగులకు ఏవిదంగా న్యాయం జరుగుతుందని ప్రశ్నించారు. నిధుల కొరత వలన వికలాంగుల కార్పొరేషన్ నిర్వీర్యం అయ్యే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ను సవరించి ప్రత్యేకంగా వికలాంగుల సంక్షేమనికి బడ్జెట్ కేటాయించాలని, ఆసరా పెన్షన్స్ పెంపుకు నిధులు కేటాయిం చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక నారాయణ పేట జిల్లా అధ్యక్షులు రాధమ్మ, ఎన్ పి ఆర్ డి సంఘము కొత్తపల్లి మండలం అధ్యక్షులు వెంకటయ్య, టి.రాములు, చెన్నప్ప, హన్మంతు, లక్ష్మమ్మ, మంగమ్మ, శకుంతల, చిట్టెమ్మ, నారెమ్మ, రవీంద్రమ్మ, నర్సిములు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి కృషి చక్రం పల్లి సిసి రోడ్డు ప్రారంభం

**- మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి**



మోమిన్ పెట్ మార్చి 20 ప్రజా జ్యోతి )

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ హయాంలో గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వంకృషి చేస్తుందని మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి అన్నారు గురువారం మోమిన్ పెట్ మండల పరిధిలోని చక్రంపల్లి ఎనికేపల్లి గ్రామంలో సీసీ రోడ్డు పనులు మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు ప్రతి గ్రామాన్ని అభివృద్ధిలోకి తీసుకురావడానికి శాసనసభాపతి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ చొరవతో రామాల అభివృద్ధి కృషి చేస్తున్నారని అన్నారు వికారాబాద్ జిల్లా అభివృద్ధికి స్పీకర్ కృషి చేస్తారని అన్నారు ఈ కార్యక్రమంలో చక్రం తల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బి బాల్ రెడ్డి ముఖ్య నాయకులు యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ అమలు ఎస్ఐ పి శంకర్

బషీరాబాద్ మార్చి 20 ప్రజా జ్యోతి



తేదీ21/03/2025 నుండి 03/04/2025 వరకు పదవ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ అమలు ఉంటుందని ఎస్సై పి శంకర్ ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భం లో వారు మాట్లాడుతూ బషీరాబాద్ లోని జడ్.పి.హెచ్. ఎస్ బాయ్స్, టీజీ మోడల్ స్కూల్, నందు 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు జరుగుతున్నందున, పరీక్షా కేంద్రాల ఆవరణంలో సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ ( సెక్షన్ 144 సి ఆర్ పి సి ) విధించ బడును. కావున పై పరీక్ష కేంద్రాల ఆవరణంలో ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు ఏ ప్రదేశంలో మరియు సమయంలో గుమిగూడడం లేదా చేరడం నిషేధించ బడింది. మరియు ఎటువంటి జిరాక్స్ మెషీన్లు,మీ సేవా కేంద్రంలు ఉదయం 06:00 గంటల నుండి మధ్యాహ్నం 02:00 గంటల వరకు పని చేయకూడదు మరియు ఎవరూ కూడా ఎలాంటి ఆయుధాలు లేదా మారణాయుధాలు వంటివాటిని తీసుకెళ్లడం లేదా ఉపయోగించడం వంటివి చేయకూడదు. పై నియమాలను ఉల్లం ఘించినచో అట్టి వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకొనబడును ఎస్సై పి శంకర్ అన్నారు.

# తెలంగాణ రాష్ట్ర వీరశైవ జంగమ అర్చక పురోహిత సంక్షేమ సంఘం

మోమిన్ పేట్ మార్చి 20(ప్రజా జ్యోతి)



మోమిన్పేట్ శ్రీ సంగమేశ్వర స్వామి దేవస్థానంలో చేయటం జరిగింది కార్యక్రమం లో వికారాబాద్ జంగమ సమాజం అధ్యక్షులు విశ్వం స్వామి మోమిన్‌పేట్ మండల్ ఎస్సై అరవింద్ గారు పట్టణ మఠం బస్వరాజ్ స్వామి గారు అర్చక సెల్ కన్వీనర్ కన్వీనర్ వీరేశం స్వామి గారు ప్రచార కార్యదర్శి ఆలంపల్లి అశోక్ పంతులు రమేష్ లింగం స్వామి రాజ్ కుమార్ స్వామి కాశీనాథంస్వామి అఖిలేష్ స్వామి అర్చకపురోహితులు తదితరులు పాల్గొన్నారు

## గొడవపై విచారణ జరిపిన ఎస్ఐ బి,అనిత.







ధారూర్ మర్చి 20(ప్రజా జ్యోతి)

ఓ డబ్బా ఏర్పాటు విషయంలో ఇరువర్గాల మధ్యలో గొడవ జరగగా ఓ వర్గానికి చెందిన వారి పై అప్పటి ఎస్ఐ వేణుగోపాల్ గౌడ్ కేసు నమోదు చేశారు. మండల పరిధిలోని నాగసముందర్ గ్రామంలో ఉప్పరి హనుమంతు ఏర్పాటు చేసిన ఓ డబ్బా విషయంలో గొడవ జరగగా గొడవపై ధారూర్ ఎస్ఐ బి.అనిత గురువారం నాడు విచారణ జరిపారు. ఫిర్యాదుదారుడు ఉప్పరి హనుమంతును సాక్షులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. గొడవ ఎలా జరిగింది గొడవ జరిగినప్పుడు ఎవరు ఎవరు ఉన్నారు. అనే విషయాలను ఫిర్యాదుదారున్ని అడిగి తెలుసుకున్నారు. డబ్బా ఏర్పాటు చేసిన స్థలానికి సంబంధించిన ఏమైనా సర్టిఫికెట్లు ఉన్నాయా అని ఫిర్యాదుదారున్ని అడిగి తెలుసుకున్నారు.

## ఘనంగా పుట్టినరోజు వేడుకలు



మల్దకల్ మార్చి 20(ప్రజా జ్యోతి ప్రతినిధి):

మల్దకల్ మండల కేంద్రానికి చెందిన రిటైర్డ్ యూనియన్ బ్యాంక్ ఉద్యోగి,మండలఆర్యవైశ్య సంఘం స్థాపకుడు మనసాని నాగరాజు రెండవ కుమారుడు నందకుమార్ దంపతుల పుత్రిక మొదటి పుట్టినరోజు సందర్భంగా గురువారం స్థానిక ఎస్ఎల్వీ ఫంక్షన్ హాల్ లో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పలువురు రాజకీయ ప్రముఖులు పటేల్ జనార్దన్ రెడ్డి శేషంపల్లి నరసింహులు, కొంకతి నరేందర్, దామ నాగరాజు, నాయకి మధు, వెంకటన్న, పరశురాముడు, దామనరేష్, దామలక్ష్మీ నారాయణ, దామ భీమరాయుడు, కృష్ణయ్య గౌడ్, శ్రీనివాస్, గాయకుడు బిజ్వారం తిరుమలేష్, ముకుందా రావు, గ్రామస్తులు స్నేహితులు జర్నలిస్టు సోదరులు పాల్గొని చిన్నారికి ఆశీస్సులు అందజేశారు.

## మానసిక వైఫల్యం చెందిన వారితో ప్రేమతో మెలగాలి ఏసీపి శ్రీరామ్ ఆర్య

నాగర్ కర్నూలు,మార్చి 20 ప్రజా జ్యోతి

మానసిక వైఫల్యం చెందిన వారి పట్ల ప్రేమతో మెలగాలని డిప్యూటీ చీఫ్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ ఏసీపీ శ్రీరామ్ ఆర్య అన్నారు. గురువారం తిమ్మాజీపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఒక కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానసిక వైఫల్యం చెందిన వ్యక్తుల పట్ల సమాజం సహృద్భావంతో మెలిగి వారికి అన్ని రకాలుగా సహాయపడాలన్నారు. మన భారతదేశంలో వికలాంగుల హక్కు చట్టం 2016ను భారత పార్లమెంట్ ఆమోదించిందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ చట్టంలోని అన్ని హక్కులను అమలు చేయడం వారి బాధ్యత అని అన్నారు. వ్యక్తిగత ఒహోదా గౌరవం స్వేచ్ఛ సొంత నిర్ణయాలు కల్పించడానికి ఎలాంటి వివక్ష చూపరాదని, వ్యక్తులలో ఉండే తేడాలను వైకల్యాన్ని మనుషుల మధ్య ఉన్న తేడా మానవతాపరంగా ఉండే వైవిధ్యంలో భాగంగా చూసి అంగీకరించి వారిని గౌరవించాలన్నారు.



వైకల్యం గల వ్యక్తులను హింసించినా,క్రూరంగా ప్రవర్తించిన, అసహ్యం గా మాట్లాడినా జైలుకు జైలు శిక్ష ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి డ్రగ్ వాడకాన్ని పూర్తిగా నివారించాల

### -ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి

నాగర్ కర్నూల్,(టౌన్) మార్చ్ 20 ప్రజాజ్యోతి

విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి డ్రగ్స్ వాడకాన్ని పూర్తిగా నివారించాలని ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్ రెడ్డి అన్నారు.గురువారం జిల్లా కేంద్రంలోని నెల్లికొండ ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో కమ్యూనిటీ డెవలప్మెంట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శుద్ధ జల ప్లాంట్ ను కొత్తగా ఏర్పాటు చేసిన బొటానికల్ గార్డెను ప్రారంభించి పూల మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టపడి చదివి తల్లిదండ్రులకు అధ్యాపకులకు మంచి పేరుతెచ్చి తమ గ్రామాల గౌరవాన్ని పెంచాలని సూచించారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని డ్రగ్స్ వాడకాన్ని పూర్తిగా నివారించాలన్నారు. అమ్మాయిలు సోషల్ మీడియా వాడకంలో జాగ్రత్తలు పాటించాలని సాధ్యమైనంత వరకు మొబైల్ ఫోన్ వినియోగాన్ని తగ్గించి చదువుపై దృష్టి పెట్టాలని, కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని విద్యార్థులకు అవసరమైన అన్ని వసతులు అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా



ఉందని, భవిష్యత్తులో కళాశాలలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు తన వంతుగా అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎం అంజయ్య, ఫౌండేషన్ ప్రతినిధులు శ్రీనివాసరావు, ముజీబ్, శేఖర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ సాగులో మేలైన పద్ధతులను పాటించాలి శాస్త్రవేత్త డాక్టర్ బి.ఎన్.రావు

నాగర్ కర్నూల్, మారుతి 20 ప్రజా జ్యోతి

ఆయిల్ ఫామ్ సాగులో మేలైన పద్ధతులను పాటించాలని అయిల్ ఫామ్ శాస్త్రవేత్త డాక్టర్ బి.ఎన్.రావు అన్నారు.గురువారం తాడూరు, కల్వకుర్తి మండలాలలోని అయిల్ ఫామ్ రైతుల తోటలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిక దిగబడికి యాజమాన్య పద్ధతులను రైతులకు వివరిస్తూ ప్రధానంగా వేసవిలో లేత ఆయిల్ ఫామ్ తోటల్లో నీటి యాజమాన్యం, ఎరువుల పద్ధతులపై రైతులకు వివరించారు.బిందు సేద్యం ద్వారా నీరు మరియు ఎరువులను అందించాలని సమృద్ధిగా నీటి వసతి ఉన్న రైతులు అధిక ఆదాయం ఇచ్చేటటువంటి అయిల్ ఫామ్ తోటలు సాగు చేయాలన్నారు. మొదటి మూడు సంవత్సరాల వరకు అంతర పంటలుగా కూరగాయలు, పండ్ల తోటలు, బొప్పాయి ,అరటి పప్పు, ధాన్యాలు,వేరుశనగ వంటి పంటలు సాగు చేయవచ్చని,పైలట్ ప్రాజెక్టు కింద సాగు చేస్తున్న పంటలను పరిశీలించి దిగుబడి పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.ప్రతి దశలో తీసుకోవాల్సిన తెగుళ్లు పురుగుల యాజమాన్యం ఎరువుల మోతాదు ఆడ మగపూల గుత్తులను తొలగించే విధానం అదేవిధంగా పక్వానికి వచ్చినటువంటి గెలలను గుర్తించే విధానం రైతులకు క్షేత్రస్థాయిలో



వివరించారు. ప్రధాన పోషకాలు సూక్ష్మ పోషకాల ఎరువులు మరియు సేంద్రియ ఎరువులను సిఫారసు చేసిన మోతాదులో వాడుకోవాలని క్షేత్రస్థాయిలో రైతుల యొక్క సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన శాఖ కన్నా జగన్, ఫ్రీ యూనిక్ కంపెనీ డీజీఎం మల్లేశ్వరరావు, ఉద్యాన అధికారి మహేశ్వరి, స్రవంతి, లక్ష్మణ్, ఫ్రీ యూనిట్ కంపెనీ టెక్నికల్ మేనేజర్ ఫణి కుమార్, ఏరియా మేనేజర్ రాకేష్,క్లస్టర్ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కరానికై పని చేయండి ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

చేవెళ్ల మార్చి 20(ప్రజా జ్యోతి):



ప్రజా సమస్యల పరిష్కరానికై పని చేయలని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు. క్యూన్యూస్, శనార్తి తెలంగాణ జర్నలిస్తులతో బోడుప్పల్ క్యూ న్యూస్ కార్యాలయంలో గురువారం తీన్మార్ మల్లన్న భేటీ అయ్యారు.ఈ సందర్బంగా మల్లన్న జర్నలిస్ట్ ల మంచి చెడులు అడిగి తెలుసుకున్నారు. క్యూ న్యూస్, శనార్తి తెలంగాణ జర్నలిస్ట్ లకు అండగా ఉంటానని భరోసా కల్పించారు. జర్నలిస్టులు అందరూ ప్రజా సమస్యల పరిష్కరానికై పని చేయాలని,ఎటువంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో..క్యూ న్యూస్ మార్నింగ్ న్యూస్ రిడర్ సుదర్శన్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇంచార్జి జాక వెంకటేష్, క్యూ న్యూస్ ( శనార్తి తెలంగాణ ) రిపోర్టర్ లు చేవెళ్ల సత్యం, పరిగి సాయిరాం జవహర్ నగర్ భాషిపాక మహేందర్, మేడ్చల్ వెంకట్, కుత్బుల్లాపూర్ శివ కుమార్, ఇబ్రహీంపట్నం రాఘవేందర్, కిసర కిషోర్ ముదిరాజ్, శంకర్పల్లి ప్రవీణ్, తాండూరు హరి తదితరులు పాల్గొన్నారు.

# అర్హులున్న యువతకు ఉపాధి అవకాశం కల్పించాలి దానం బాలరాజు, షేక్ ముబారక్

నాగర్ కర్నూల్ మార్చి 20 (ప్రజా జ్యోతి ప్రతినిధి)




ఉమ్మడి పాలమూరు జిల్లాకు సరఫరా చేసే మద్యం డిపోలో కూలి హమాలీలుగా పనిచేయడానికి నిరుద్యోగ అర్హులున్న ,యువతకు ఉపాధి అవకాశం కల్పించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి దానం బాలరాజు మైనారిటీ నాయకులు షేక్ ముబారక్ అన్నారు. తిమాజిపేట్ మండల కేంద్రంలో గురువారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మద్యం డిపోలో ఉపాధి కల్పించుటకు ప్రతి గ్రామం నుంచి ఒకరిని బడుగు బలహీన వర్గాల నిరుపేదల వారికి తీసుకొని వారికి ఉపాధి కల్పించాలని త్వరలో పలు గ్రామాలలో దారిద్ర రేఖకు దిగువున ఉన్న వెనకబడుతున్న వారి జాబితాను తయారు చేస్తూ, ఉపాధి కల్పించాలని మా యొక్క ఆలోచన విధానాన్ని మేమందరం కలిసి, నాగర్ కర్నూల్ జిల్లా ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి దగ్గరికి, అదే విధంగా ఎంపి మల్లు రవి దగ్గరికి మా ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్ రెడ్డి దగ్గరికి అందరం కలిసి వెళ్లి ఐ ఎం ఎల్ డిపోకు సంబంధించిన అవసరతను బట్టి హమాలీలను పెట్టుకొనుటకు మాట్లాడతామని వారి యొక్క ఆలోచన మేరకు ఎవరికి ఇబ్బంది కాకుండా బడుగు బలహీన వర్గాలకు ఉపాధి కల్పించే విధంగా పోరాటం చేస్తామని ఆయా గ్రామాల్లో ఉన్న గ్రామ పెద్దలను కలిసి వారితో మాట్లాడి వారి ఆలోచన మేరకు వెనుకబడే వారిని లిస్ట్ తయారు చేయడం జరుగుతుంది తద్వారా మాకు సహకరించగలరని మనవి ఈ ప్రెస్ మీట్ లో పాల్గొన్న వారు రవీందర్ రెడ్డి, ఖాజా మైనుద్దీన్, సందీప్ ,కృష్ణ ,యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# బోరు వేసుకునే విషయంలో అన్నదమ్ములు గొడవ ఇద్దరిని రిమాండ్ తరలించిన పోలీసులు.

శివ్వంపేట ప్రజాజ్యోతి మార్చ్ 20:



శివ్వంపేట మండల కేంద్రంలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన బాలయ్య అతని తమ్ముడు బిక్షపతికి బోరు వేసుకునే విషయంలో ముందు రోజు రాత్రి గొడవ జరిగింది. బాలయ్య బోరు వేసుకోకుండా దారి యందు నీళ్లు పెట్టినాడని దానిపై ఇరువురికి గొడవ జరిగి ఎవరి ఇంటికి వారు వెళ్ళినారు కానీ బిక్షపతి తన ఇద్దరు కొడుకులైన ప్రసాద్, రాజులను అర్ధరాత్రి రెండు గంటల సమయంలో పిలిపించు కొని ముగ్గురు కలిసి బాలయ్య ఇంట్లోకి అక్రమంగా చొరబడి ఇటుక పెల్లలు, ఇనుపరాడులతో విచక్షణారహితంగా బాలయ్య, తన భార్య తన ఇద్దరు కొడుకులు కోడలు తల పై, కాళ్లు చేతుల పై కొట్టి చంపడానికి ప్రయత్నించినారని శివ్వంపేట పోలీస్ స్టేషన్ లోని ఎస్సై మధుకర్ రెడ్డికి దరఖాస్తు ఇవ్వగా దాని పై హత్యాయత్నం కేసు నమోదు చేసి నిందితులైన బిక్షపతి, అతని కుమారులు ప్రసాద్ రాజులను అరెస్టు చేసి మెదక్ కోర్టులో హాజరు పరిచి రిమాండ్‌కు పంపించడం జరిగింది. ఎస్సై మధుకర్ రెడ్డి తెలిపారు.

# విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలి కిచెన్నగారి వెంకట్ రెడ్డి

**– విద్యుత్ సమస్యను పరిష్కరించాలని ఏఈ కి వినతి పత్రం అందజేత**

చేవెళ్ల మార్చి 20(ప్రజా జ్యోతి):



గ్రామాలలో విద్యుత్ అంతరయం లేకుండా విద్యుత్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని కిచెన్నగారి వెంకట్ రెడ్డి అన్నారు. గురువారం చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలో విద్యుత్ కార్యాలయంలో విద్యుత్ సమస్యల పరిష్కారం కొరకు ఏఈ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే 24 గంటల కరెంటు ఇస్తామని రైతులను మోసం చేశారని మండిపడ్డారు. చేవెళ్ల మండల పరిధిలోని గుండాల రేగడి ఘనాపూర్ ఫీడర్ ల పరిధిలో గల గ్రామాలలో క్యారెట్ పూలు కూరగాయలు సాగుకు అత్యధికంగా ఉంటుందని ముఖ్యంగా ఈ సీజన్లో రైతులు ఎక్కువగా క్యారెట్ సాగు చేస్తారని క్యారెట్ దిగుబడిలో భాగంగా రైతులు సాయంత్రం 5 గంటల నుండి 7 గంటల వరకు క్యారెట్ కడగడానికి విద్యుత్ సరఫరా చాలా అవసరమని ముఖ్యంగా గుండాల ఫీడర్ పరిధిలో సాయంత్రం పూట విద్యుత్ సరఫరాలో అంతరాయం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. సాయంత్రం వేళలో కరెంట్ కట్టింగ్ వల్ల మధ్యాహ్నం వెళ్లే లో రైతులు క్యారెట్ కడుగుతూ ఎండ దెబ్బకు గురై ఆస్పత్రి పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చేవెళ్ల గ్రామ రైతు మల్గారి జనార్దన్ రెడ్డి ఇటీవల వడదెబ్బతో అనారోగ్యం పాలై ఆసుపత్రి లో చేరాడని గుర్తు చేశారు. కావున రైతుల సౌకర్యార్థం సాయంత్రం ఏడు గంటలకు కరెంటు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని రైతుల తరపున విన్నవించుకున్నారు.

# పది' పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు పరీక్షా కేంద్రాలను పరిశీలించిన ఎంపీడీవో, ఎంఈఓ

యాచారం, మార్చి 20 (ప్రజాజ్యోతి):



నేటి నుంచి జరగనున్న పదవ తరగతి పరీక్షల నేపథ్యంలో కలెక్టర్, డీఈవో ఆదేశాల మేరకు పదవ తరగతి పరీక్షా కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన బందోబస్తు చర్యలు ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో నరేందర్ రెడ్డి, ఎంఈఓ పాండురంగారెడ్డి తెలిపారు. గురువారం పది పరీక్షల సందర్భంగా ఎంపీడీవో, ఎంఈఓ నందివనపర్తి, యాచారంలోని పరీక్షా కేంద్రాలలో ఏర్పాట్లను పరిశీలించారు. 5 పరీక్ష కేంద్రాల్లో 897 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు తెలిపారు. హాల్ టికెట్లు, పరీక్షా ప్యాడ్లు, అవసరమైన వాటిని మాత్రమే మినహాయించి ఏ ఇతర వస్తువులతో పరీక్షా కేంద్రాల్లోకి విద్యార్థుల్ని అనుమతించకూడదని సూచించారు. సెల్ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు పరీక్షా కేంద్రాల్లోకి నిషేధమన్నారు. విద్యార్థులు పరీక్షా కేంద్రానికి గంట ముందే చేరుకోవాలని తద్వారా విద్యార్థులు ఒత్తిడికి గురికారని అన్నారు. వ్యవధి కన్నా ముందే పరీక్ష హాల్లోకి అనుమతం చాలన్నారు. విద్యార్థులకు తాగునీటి వసతి, విద్యుత్ సౌకర్యం, ఫ్యాన్లు, టాయిలెట్స్ ఇతర మెరుగైన వసతులు అందుబాటులో ఉండనున్నట్లు పేర్కొన్నారు.

# మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ పార్టీ

**– చేవెళ్ల పిఏసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి**



చేవెళ్ల మార్చి 20(ప్రజా జ్యోతి):

మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు అని చేవెళ్ల పిఏసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు ఆగి రెడ్డి అన్నారు. చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని మల్కాపూర్ వార్డులో సయ్యద్ ఫరూక్ ఆధ్వర్యంలో గురువారం ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు.ఇఫ్తార్ విందు కార్యక్రమానికి రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సభ్యుడు చింపుల సత్యనారాయణ, చేవెళ్ల పిఏసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు ఆగి రెడ్డి, ముడిమ్యాల పిఏసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి, మాజీ సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు మధుసూదన్ గుప్తా మాజీ ఎంపీటీసీ రవీందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ముస్లింలకు రంజాన్ మాసం పవిత్రమైన మాసం అన్నారు. ఇఫ్తార్ పార్టీ మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయని అన్నారు. ఇఫ్తార్ విందుతో సోదరభావం పెంపొందు తుందన్నారు. చిన్నపిల్లల నుంచి మొదలుకొని వృద్ధుల వరకు రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు చేయడం గొప్ప విషయ మన్నారు. అల్లా ఆశీస్సులతో ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల గ్రామ మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, మిర్జాగూడ మాజీ సర్పంచ్ భీమయ్య, మండల యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు మద్దెల శ్రీనివాస్, నరేందర్ గౌడ్, బాజిరెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగానికి మొండిచేయి చూపిన ప్రభుత్వం

**– ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు కంబాలపల్లి విప్లవ్ కుమార్**

యాచారం, మార్చి 20 (ప్రజాజ్యోతి):



బడ్జెట్లో విద్యారంగానికి రాష్ట్ర ప్రభుత్వం మొండి చేయి చూపిందని ఎస్ ఎఫ్ఐ మండల అధ్యక్షు లు కంబాలపల్లి విప్లవ్ కుమార్ అన్నారు. గురు వారం ఆయన యాచారం లో మాట్లా డారు. విద్యారంగానికి కేవలం 7.57 శాతం మాత్రమే కేటాయిం చిందన్నారు. కొటారి కమిషన్ ప్రకారం విద్యా రంగానికి30 శాతం నిధులు కేటాయి ంచాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయిస్తామని చెప్పి రాష్ట్ర బడ్జెట్లో 7.57 శాతం మాత్రమే కేటాయించిందని ఇది ఏ మాత్రం విద్యారంగానికి సరిపోదన్నారు. బడ్జెట్లో పెండింగ్ స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ ఊసే లేదని ప్రభుత్వాన్ని హెచ్చరిం చారు. సంక్షేమ హాస్టల్‌కు సంబం ధించి వాటిని మరమ్మ త్తులకు బడ్జెట్లో కేటాయింపులు లేవని అన్నా రు. ఇప్పటికైనా ప్రభుత్వం దిగివచ్చి విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించి విద్యారంగాన్ని అభివృద్ధి చేయాలని కోరారు . లేనియెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులందరినీ చైతన్యం చేసి, పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు ఉదృతం చేస్తామని ప్రభుత్వా న్ని హెచ్చరించారు.

# ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం







నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజా జ్యోతి మార్చి20:నేరాలను నియంత్రించడంలో నిందితులను గుర్తించడంలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్, కొడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ శ్రీ ఎనుముల తిరుపతిరెడ్డి అన్నారు.కోస్గి పట్టణ కేంద్రంలో వైర్లెస్ సీసీ కెమెరాలను శ్రీ సాయి కన్స్ట్రక్షన్స్ ఎండి.ప్రదీప్ రెడ్డి సహకారంతో 10 లక్షల రూపాయలతో 18 అధునాతన వైర్లెస్ సీసీ కెమెరాలను కోస్గి టౌన్ ప్రధాన చౌరస్తాల్లో ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ కొడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ నాయకులు శ్రీ ఎనుముల తిరుపతిరెడ్డి లు కలిసి కోస్గి పోలీస్ స్టేషన్లో వైర్లెస్ సీసీ కెమెరాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. నేరాలను నియంత్రించడంలో నిందితులను గుర్తించడంలో సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ తెలిపారు.జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ప్రజలను ఎస్పీ కోరారు. సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం వల్ల కొత్త వ్యక్తులు ఎవరైనా వచ్చిన తెలుస్తుందని, ఎక్కడ ఎలాంటి అలజడి జరిగిన వెంటనే పోలీసులు చేరుకుని నివారించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు.సిసి కెమెరాలకు జిపిఎస్ కనెక్ట్ చేయడం వల్ల కోస్గి నుండి జిల్లా కమాండ్ కంట్రోల్ కు మరియు హైదరాబాద్ కమాండ్ కంట్రోల్ కి అనుసంధానం చేసి వీక్షించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. నేరాలు నియంత్రించవచ్చని తద్వారానే నేర రహిత సమాజ నిర్మాణం సాధ్యమని, సీసీ కెమెరాల వల్ల నేరాల నియంత్రణ, శాంతి భద్రతలు కాపాడేందుకు సీసీ కెమెరాలు ఎంతగానో దోహదపడుతాయన్నారు. పట్టణ, మండల, అన్ని గ్రామాల ప్రజలు, వ్యాపార సంస్థలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలను అదుపు చేయవచ్చని, దొంగతనాలు నివారించేందుకు అవకాశం మరియు అసాంఘిక కార్యక్రమాలు నిర్మూలించే అవకాశం ఉంటుందని తెలిపారు. అలాగే రోడ్డు ప్రమాదాలు, దొంగతనాలు తదితర ఘటనలు జరిగిన సమయంలో సీసీ కెమెరాల ద్వారా వారిని గుర్తించి పట్టుకోవడానికి అవకాశం ఉంటుందని తెలిపారు.ఈ సందర్భంగా లికొడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి నాయకులు ఎనుముల తిరుపతిరెడ్డి మాట్లాడుతూ...ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం అని, సీసీ కెమెరాలు 24 గంటల నిరంతరం పనిచేస్తాయని తెలిపారు.జిల్లాలో నేరాల అదుపు చేయడానికి పోలీసులతోపాటు ప్రజలను, స్వచ్ఛంద సంస్థలను,వ్యాపారస్తులను భాగస్వామ్యం చేయడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ప్రస్తుతం అధునాతన టెక్నాలజీ అందుబాటులో ఉన్నందున ప్రతి ఒక్కరు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అందుకు వ్యాపారస్తులు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని పోలీసుల సహకారంతో కోస్గి మద్దూర్ లో కాకుండా కొడంగల్ నియోజకవర్గం మొత్తం సీసీ కెమెరాలు ఏర్పాటుకు ప్రతి ఒక్కరి సహకారం అవసరముంటుందని తెలిపారు. జిల్లాలో నేరాలు నిర్మూలించడానికి, ఎలాంటి అల్లర్లు జరగిన సీసీ కెమెరాల ద్వారా గుర్తించి నిందితులను అరెస్టు చేయడం జరుగుతుందని కోస్గి నుండి కాకుండా హైదరాబాద్ కమాండ్ కంట్రోల్ నుండి వీక్షించడం జరుగుతుంది అని తెలిపారు. కావున ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా కోస్గి పట్టణంలో అధునాతన వైర్లెస్ సీసీ కెమెరాలు ఏర్పాటుకు ముందుకు వచ్చిన శ్రీ సాయి కన్స్ట్రక్షన్ ఎండి ప్రదీప్ రెడ్డి ని అభినందించి వారి అనుచరుడు విశ్వనాథ్ రెడ్డిని ఎస్పీ ,తిరుపతి రెడ్డి ఘనంగా సన్మానించడం జరిగింది. వీరిని ఆదర్శంగా తీసుకొని జిల్లాలో ప్రతి ఒక్కరూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాడ చైర్మన్ వెంకట రెడ్డి , డీఎస్పీ ఎన్ లింగయ్య, కోస్గి సిఐ ఏ సైదులు, గ్రంథాలయ చైర్మన్ వర్ల విజయ్ కుమార్, కోస్గి మండల కాంగ్రెస్ అధ్యక్షులు రఘు వర్ధన్ రెడ్డి, శ్రీ సాయి కన్స్ట్రక్షన్ మేనేజ్మెంట్ విశ్వనాథ్ రెడ్డి, మద్దూర్ ఎస్సై విజయ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు,ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో హరీష్ రావుకు ఊరట

**హైదరాబాద్ :** ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీష్‌రావుకు హైకోర్టులో ఊరట లభించింది. ఆయనపై పంజాగుట్ట పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ను కొట్టేసింది. పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో హరీష్‌రావుపై 2024 డిసెంబర్‌లో ఈ కేసు నమోదు అయింది. రాజకీయ కుట్రపూరితంగానే తనపై కేసు పెట్టారని హరీష్‌రావు హైకోర్టును ఆశ్రయించారు. మొదట్లో ఎలాంటి చర్యలు తీసుకోవద్దని చెబుతూ వచ్చిన హైకోర్టు ఇవాళ(20 మార్చి 2025) కీలక తీర్పు వెల్లడించింది. ఎలాంటి ఆధారాలు లేకుండా, కనీసం విచారణ చేయకుండానే పోలీసులు ఈఎఫ్ఐ ఫైల్ చేశారని కోర్టు తప్పుపట్టింది. సుదీర్ఘ వాదనల అనంతరం తుదితీర్పును వెలువరించింది.హరీష్ రావుపై నమోదైన కేసులో ఎలాంటి ఆధారాలు లేని అందుకే కొట్టేస్తున్నట్టు హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. దీనిపై బీఆర్ఎస్ నేతలు హర్షం వ్యక్తంచేస్తున్నారు. ప్రశ్నించే ప్రతిపక్షాలపై తప్పుడు కేసులు పెట్టడం సర్వసాధారమైపోయిందన్నారు. ఇలాంటి ప్రభుత్వానికి హైకోర్టు గుణపాఠం నేర్పిందని అభిప్రాయపడ్డారు. చక్రధర్‌గౌడ్ అనే వ్యక్తి ఈ ఫిర్యాదు చేశారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు తన ఫోన్‌ను ట్యాప్ చేసి వేధించారని పంజాగుట్ట పోలీసులకు కంప్లైంట్ చేశారు. దీని ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. ఇది పూర్తిగా రాజకీయ కక్షపూరిత కేసని కొట్టేయాలని హరీష్‌రావు హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై ఇరు వర్గాల వాదనలు ఫిబ్రవరి 27 నాటికే పూర్తి అయ్యాయి. తీర్పును మాత్రం హైకోర్టు గురువారం వెలువరించింది. హరీష్‌రావు తరపున దామ శేషాద్రినాయుడు, ఆర్ చంద్రశేఖర్‌రెడ్డి హైకోర్టులో వాదనలు వినిపించారు. ప్రభుత్వం భయభ్రాంతలుకు గురి చేసేలా కేసులు పెడుతోందని ఈ కేసులో ఎలాంటి ఆధారాలు లేవని కోర్టుకు తెలిపారు. ఈ కేసు వేసిన వ్యక్తి చక్రధర్‌గౌడ్‌పై అనేక కేసులు పెండింగ్‌లో ఉన్నాయని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. అలాంటి కేసులు ఉన్న వ్యక్తికి మద్దతుగా ప్రభుత్వం వాదనలు చేస్తోందన్నారు. ప్రత్యర్థులను రాజకీయంగా ఇబ్బంది పెట్టేందుకే ఇలాంటి చర్యలు తీసుకుంటున్నారని వాదించారు. ఇరు వర్గాల వాదనలు విన్న హైకోర్టు కేసును బలపరిచే ఎలాంటి సాక్ష్యాలు లేవని తేల్చింది. అందుకే ఈ కేసు కొట్టేస్తున్నట్టు తీర్పు ఇచ్చింది. ఇప్పటికే ఇలాంటి ఫోన్ ట్యాపింగ్ కేసులో కొందరు అధికారులు ఇరుక్కున్నారు. ఆ కేసు సాగుతున్న టైంలోనే హరీష్‌రావుపై కేసు నమోదు కావడం అప్పట్లోనే సంచలనంగా మారింది. ఆయన్ని కూడా అరెస్టు చేస్తారనే ప్రచారం జరిగింది.

## స్నేహం ముసుగులో ఫ్రెండ్స్‌తో అత్యాచారం

**నల్గొండ :** స్నేహం ముసుగులో మోసాలు చేస్తారని విన్నాం కానీ, మరీ ఇంత నీచానికి దిగజారిపోతారని ఇప్పుడే తెలుస్తోంది. అసలు ఏ మాత్రం భయం లేకుండా, తప్పు చేస్తామనే ఇంకితం లేకుండా ఓ ఆడపిల్ల జీవితం నాశనం చేసింది మరో యువతి. స్నేహం పేరుగా మంచిగా నటించి, ఓ రోజు ఫ్రెండ్‌ను ఇంటికి పిలిచింది. పార్టీ చేసుకుందామంటూ ఆమెతో బలవంతంగా మద్యం తాగించి, మత్తు ఎక్కిన తర్వాత తన ప్రియుడితో ఆమెపై అత్యాచరం చేయించింది. ఆ దారుణాన్ని వీడియో కూడా తీసింది. ఈ ఘటన సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లో చోటు చేసుకుంది. హుజూర్ నగర్ పట్టణానికి చెందిన ఓ యువతిపై ఆమె స్నేహితురాలు దారుణానికి ఒడిగట్టింది.పార్టీ చేసుకుందామని ఇంటికి పిలిచి, బలవంతంగా మద్యం తాగించి తన ప్రియుడు ప్రమోద్‌తో ఆమె అత్యాచారం చేయించింది. ఆ దృశ్యాలను వీడియో తీసి తర్వాత బ్లాక్‌మెయిలింగ్‌కు పాల్పడింది. బాధితురాలని హుజూరాబాద్ రిజిస్ట్రేషన్ కార్యాలయ సమీపానికి తీసుకెళ్లింది. మళ్లీ మద్యం తాగించి ఈ సారి ప్రమోద్‌తో పాటు అతని స్నేహితుడు హరీశ్ కూడా అత్యాచారానికి పాల్పడ్డాడు. మత్తులో ఉన్న సదరు యువతిపై ఒకరి తర్వాత ఒకరు అత్యాచారానికి పాల్పడ్డారు.

## కరీంనగర్ కమిషనరేట్ వ్యాప్తంగా
## పదవ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ఎస్ అమలు

**కరీంనగర్ :** కరీంనగర్ పోలీసు కమిషనరేట్ పరిధిలో జరిగే పదవ తరగతి పరీక్షల నేపథ్యంలో ఆయా పరీక్షా కేంద్రాల వద్ద నేటి నుండి ఏప్రిల్ నెల 4వ తేదీ వరకు సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్, యాక్ట్ -2023 భారతీయ నాగరిక్ సురక్షా సంహిత, అమలులో వుంటుందని కరీంనగర్ పోలీసు కమిషనర్ గౌస్ ఆలం ఒక ప్రకటనలో తెలిపారు. దీనికి సంబందించిన ఉత్తుర్వులు గురువారంనాడు వెలువడ్డాయి. ఈ ఉత్తుర్వుల ప్రకారం పదవ తరగతి పరీక్షల సందర్భంగా పరీక్ష కేంద్రాలకు ఐదు వందల మీటర్ల దూరం వరకు ఇద్దరికి మించి గుంపులుగా వుండరాదని సూచించారు. అదేవిధంగా ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఉరేగింపులు, ధర్నాలు, ప్రచారాలు నిర్వహించరాదని పేర్కొన్నారు.